

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 14-9-2025 పేజీలు : 22


# నేడు విశాఖలో నడ్డా బహిరంగ సభ..!


- "సారధ్యం" పేరుతో సభ కు రైల్వే గ్రౌండ్లో అన్ని ఏర్పాట్లు పూర్తి
- నగరం మొత్తం కాషాయి జెండాలతో రెపరెపలు
- జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా రాక తో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం
- రాష్ట్ర,కేంద్ర మంత్రులు రాక



విశాఖ ఎయిర్ పోర్టులో నడ్డా కు ఘనంగా స్వాగతం పలికిన ఎంపీ సీఎం రమేష్ అధ్యక్షుడు మాధవ్



2వ పేజీలో



2వ పేజీలో

## శరవేగంగా దూసుకుపోతున్న భోగాపురం విమానాశ్రయం

- ఆకస్మిక తనిఖీలు చేపట్టిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఉత్తరాంధ్రకు ఆయువుపట్టు భోగాపురం విమానాశ్రయం..
- జి.ఎం.ఆర్ అధికారులతో విమానాశ్రయం పరిశీలిన,అనంతరం సమీక్ష
- జూన్ 2026 నాటి ప్రారంభం కి సర్వం సిద్ధం

## దసరా మామూళ్ల రౌడీ మామూళ్ల..?

- సంఘాల పేరుతో గుంపుగా వసూళ్లు..!



- ఇదే ముసుగులో నకిలీ గాళ్ళ హల్‌చల్
- వేలల్లో అక్రమ దోపిడీ
- పాల నుంచి పారిశుద్ధ్యం వరకు భారీ స్థాయిలో వసూళ్లు
- రౌడీ మామూళ్ల లాగా ప్రజల నుంచి ఇష్టం లేకపోయినా బలవంతంగా వసూళ్లు..!
- పోలీసుల నిఘా శూన్యం
- ప్రతిఏటా ఇదే బెడద
- నగరం మొత్తం ఇదే దందా
- సీపీ శంఖబ్రత బాగ్చీ దసరా వసూళ్లు దందా పై దృష్టి సారించాలని ప్రజలు వినతి



మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో

దసరా పండుగ వచ్చిందంటే విశాఖ నగరంలో అన్ని వర్గాల ప్రజలకు దసరా మామూళ్ల బెడద తప్పడం లేదు. దసరా మామూళ్లను రౌడీ మామూళ్ల లాగా ప్రజల నుంచి ఇష్టం లేకపోయినా బలవంతంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఇప్పుడు విశాఖ నగరం తో పాటు శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఆరోపిస్తున్నారు. జీవీఎంసీ పారిశుద్ధ్యం, నీటి సరఫరా,విద్యుత్, ఆసుపత్రులు వంటి శాఖల సిబ్బంది దసరా మామూళ్ల కోసం తెగిస్తున్నారు. దసరా మామూళ్ల ఇవ్వకపోతే భవిష్యత్తులో సేవలు సరిగ్గా అందించమని బెదిరిస్తున్నారు. అసలే ప్రజల ఆర్థిక పరిస్థితుల్లో నీరసం చెందుతుంటే మరోపక్క నిత్యావసరాల ధరలు పెరిగిపోయి ఆర్థికంగా చితికిపోయిన ప్రజలు దసరా మామూళ్ల బెడదతో తలనొప్పి లాగా మారింది.దసరా మామూళ్ల కోసం తరువాయి 2వ పేజీలో

## విజయనగరం జిల్లా ఎస్పీగా ఎ ఆర్ దామోదర్

### ఎస్పీ వకుల్ జిందాల్ కు గుంటూరు బదిలీ



విజయనగరం, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్: జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ వకుల్ జిందాల్ కు గుంటూరు బదిలీ అయింది. ఈయన స్థానంలో గతంలో జిల్లాలో పనిచేసిన ఎ ఆర్ దామోదర్ ను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం దామోదర్ ప్రకాశం జిల్లా ఎస్పీ గా పనిచేస్తూ బదిలీపై వస్తున్నారు. గతంలో 2019 ఎన్నికల సమయంలో జిల్లాలో బాధ్యతలు నిర్వహించారు. ఇదిలాఉండగా ఇంతవరకు పనిచేసిన వకుల్ జిందాల్ జిల్లాలో సుమారు 14 నెలలు పని చేశారు. నేర నియంత్రనకు కృషి చేశారు. ప్రజల్లో, ఉద్యోగుల్లో మంచి అధికారిగా గుర్తు చేసుకున్నారు.

# శరవేగంగా దూసుకుపోతున్న భోగాపురం విమానాశ్రయం

విశాఖ సిటి, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్: నిర్మాణ దశలో ఉన్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం పరిశీలించారు. భోగాపురం చేరుకున్న రామ్మోహన్ నాయుడుకు జి.ఎం.ఆర్ అధికారులు నిర్మాణ పనులను వివరించారు. విమానాశ్రయ ప్రాంతాన్ని ఆయన కలియతిరిగి పనులన్నీ పరిశీలించారు. కొనసాగుతున్న పనులను చూసి సంతృప్తిని మంత్రి వ్యక్తపరిచారు. డి.పి.ఆర్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అదేశించారు.విమానాశ్రయ నిర్మాణ పనులు చేపడుతున్న జిఎంఆర్ అధికారులతో పనుల పురోగతిపై సమావేశంలో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూన్ కల్లా పనులు పూర్తి చేయాలని చెప్పారు. గడిచిన 14 నెలలుగా నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని,ఇప్పటికే ఏడుసార్లు ప్రత్యేకంగా ఈ విమానాశ్రయ నిర్మాణ పనులపై క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించానన్నారు. ఢిల్లీ నుంచి కూడా రెండు దఫాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశానట్లు తెలిపారు. నిర్మాణం పనులు 86% ప్రోగ్రెస్ తో భోగాపురం విమానాశ్రయం వెళుతుందని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ఎదురవుతున్న ఇబ్బందులను జిఎంఆర్ సంస్థ ముందుగానే గుర్తించి అందుకు తగ్గట్టుగానే పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు.విశాఖ పట్నం నుండి విమానాశ్రయం ను తీసుకుపోతున్నామన్న ఆందోళన ఎవ్వరికి అవసరం లేదని, స్పష్టమైన కార్యాచరణతో మునుపటికంటే వేగంగా, భోగాపురం విమానాశ్రయానికి చేరుకునే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ముందుగానే ఏడు పాయింట్లను ఎంచుకున్నామని, ఆ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, రోడ్డు విస్తరణ చెయ్యడం వంటి అంశాల ద్వారా మరింత వేగంగా భోగాపురంకు చేరుకునే అవకాశం ఉందన్నారు.విమానాశ్రయానికి రోడ్ కనెక్టివిటిని సైతం పెంచుతున్నామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ డైవర్షన్ రోడ్ ఎక్స్టెన్షన్ ద్వారా విశాఖపట్నం నుంచి సైతం సులభంగా విమానాశ్రయానికి చేరుకునేలా భీమిలి, తాళ్లవలస, పరదేశి పాలెం, ఆనందపురం,వేపగుంట, వివిధ పాయింట్ల దగ్గర రోడ్డు విస్తరణ,ట్రాఫిక్ తగ్గింపు అంశాలపై దృష్టి సారించామనట్లు స్పష్టం చేశారు.విశాఖపట్నం సిటీ నుండి హైవేకు మెట్రో కారిడార్ నిర్మాణం చెయ్యడం చంద్రబాబు దూర దృష్టి కి నిదర్శనమన్నారు. అది కూడా పూర్తయితే మరింత త్వరగా భోగాపురంకు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు.

వీటితోపాటు భువనేశ్వర్ నుండి విశాఖపట్నం వరకు ఆరు లైన్ల బీచ్ కారిడార్ కోసం కూడా శరవేగంగా స్పష్టమైన డిపిఆర్ తో ముందుకు వెళున్నామని అది పూర్తయితే మరిన్ని బహుళ ప్రయోజనాలు చేరు వవుతాయని స్పష్టం చేశారు. దీనికి డిపిఆర్ కూడా ఆల్రెడీ ప్రిపేర్ అయి నట్లు చెప్పారు.గతంలో సంవత్సరానికి 36 లక్షల కనెక్టివిటీ తో విశాఖపట్నం ఎయిర్పోర్ట్ ఉండేదని.. కానీ భోగాపురం ఎయిర్పోర్ట్ మొదటి దశ నిర్మాణం పూర్తి అయితే 60 లక్షల కనెక్టివిటీ ఒక సంవత్సరానికి సాధిస్తుందని స్పష్టం చేశారు.

# నేడు విశాఖ లో నడ్డా బహిరంగ సభ..!

- కేడర్ కు మార్గనిర్దేశం చేయనున్న జేపీ నడ్డా
- విశాఖ లో మారుతున్న రాజకీయ సమీకరణాలు
- భారీ పోలీసు బందోబస్తు నిఘా లో బహిరంగ సభ
- సారధ్యం ముగింపు సభను విశాఖలో విజయవంతం చేస్తాం
- రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



విశాఖపట్నం : మేజర్ న్యూస్

నేడు విశాఖ వేదికగా భారతీయ జనతాపార్టీ 'సారధ్యం' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహి స్తోంది. ఏపీలో సంస్థాగత బలోపేతం,ఓట్ బ్యాంక్ పెంచుకోవడం లక్ష్యంగా జరుగుతున్న మీటింగ్లో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కేడర్ కు మార్గనిర్ధేశం చేయనున్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ సహావిపక్షాలు సాధించిన ఓట్లను తమవైపు తిప్పుకోవడం, స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం సభ లక్ష్యమని కమలదళం చెబుతోంది. మరోవైపు, స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేసుకు

న్నట్టు ప్రకటించిన తర్వాతే నడ్డా విశాఖలో అడుగుపెట్టాలని

కామ్రేడ్లు డిమాండ్ చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై బీజేపీ జాతీయ నాయకత్వం ఇప్పటికే సీరియస్ గా ఫోకస్ పెట్టింది. కూటమిలో భాగస్వామ్యంగా వుంటూనే సంస్థాగతబలోపే తం కీలకమని భావిస్తోంది. ఈ దిశగా పార్టీ శ్రేణులకు దిశానిర్ధేశం చేసేందుకు భారీ బహిరంగ సభ నిర్వహిస్తోంది. 'సారధ్యం' పేరుతో ఆదివారం రైల్వే గ్రౌండ్లో జరుగుతున్న మీటింగ్ కు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. బీజేపీ ఏపీ నాయకత్వం మొత్తం ఇప్పటికే విశాఖకు చేరుకుంది. సభా ప్రాంగణంతో పాటు నగరంలోని ప్రధాన కూడళ్ళు కాషాయమయం అయిపోయాయి. భారీ హోర్డింగ్స్, బీజేపీ జెండాలతో రెపరెపలాడుతున్నాయి. కేంద్రం,రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుపుతున్న ఎన్డీఏ సాధించిన విజయాలు., ఏపీకి ఇస్తున్న ప్రాధాన్య తను ప్రధానంగా చెప్పబోతోంది బీజేపీ. అదే సమయంలో మారుతున్న రాజకీయ పరిస్ధితులకు అనుగుణంగా నాయకత్వం అనుసరించాల్సిన వ్యూహాలను నడ్డా నిర్ధేశించనున్నారు. ఆ దిశగా ప్రణాళికాబద్ధమైన కార్యా చరణను ప్రకటించే అవకాశం వుంది. 2024 ఎన్నికల్లో కూటమి వైసీపీ, కాంగ్రెస్ సహా ఇతర రాజకీయపార్టీలకు ఏపీలో 43శాతం ఓట్లు నమోద య్యాయి. ఏపీలో బలోపేతం అవ్వాలంటే విపక్షాల ఓట్లను తమవైపు తిప్పుకోవడం కీలకం అనేది బీజేపీ ఆలోచన. ఆ దిశగానే సారధ్యం సభ జరగనుంది. ఆ పార్టీకి చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఇప్పటికే విశాఖ కు చేరుకున్నారు. సభ ఏర్పాట్లను మంత్రి సత్యకుమార్ పరిశీలించి నాయకత్వానికి సూచనలు చేశారు.

**ఏపీ మంత్రి సత్యకుమార్, మంత్రి**

బీజేపీ రాష్ట్ర నాయకత్వం మారిన తర్వాత జరుగుతున్న తొలి బహిరంగ సభ కావడంతో భారీ ఏర్పాట్లు జరిగాయి. రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సారధ్యం పేరుతో ఇప్పటికే జిల్లాల పర్యటనలు పూర్తి చేశారు. చాయ్ పే చర్చ, శోభాయాత్రల ద్వారా స్ధానిక నాయకత్వాన్ని బలోపేతం చేయడం, ఎన్నికల సన్నద్ధత వంటివి ప్రధానంగా టూర్లు నిర్వహించారు.ఈ షెడ్యూల్ కు ముగింపుగా సారధ్యం ముగింపు సభను విశాఖలో ఆర్గనైజ్ చేస్తోంది. సారధ్యం సభ ముగిసిన తర్వాత స్టేట్ ఆఫీస్ బేరర్స్ మీటింగ్ జరుగుతుంది. ఈ సమావేశం చాలా కీలకమైనదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం,ఏపీ మెడిటెక్ జోన్ కు సంబంధించిన అంశాలపై నడ్డా రివ్యూ చేస్తారు.మరోవైపు, నడ్డా పర్యటనకు వ్యతిరేకంగా కమ్యూనిస్ట్ పార్టీలు ఆందోళన మొదలెట్టాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ రద్దు నిర్ణయం ప్రకటించిన తర్వాతే అడుగుపెట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు జీవీఎంసీ దగ్గర వామపక్ష పార్టీలు నిరసన ప్రదర్శన నిర్వహించాయి.

**స్టీల్ ప్లాంట్ పై రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆగ్రహం..!**

విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో కొందరు పనిగట్టుకొని అపోహలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనిబీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మండిపడ్డారు. కేంద్రం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీతో స్టీల్ ప్లాంట్ పురోభివృద్ధి సాధిస్తోందని, ఈ మంచి విషయాన్ని ప్రజలకు ఎందుకు చెప్పడం లేదని ఆయన ప్రశ్నించారు.విశాఖలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాఖ లోని రైల్వే మైదానంలో 'సారధ్యం'భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడించారు. కడప నుంచి ప్రారంభమైన సారధ్యం యాత్ర కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు.గత వైసీపీ ప్రభుత్వంపై పీవీఎన్ మాధవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మూడు రాజధానుల పేరుతో జగన్మోహన్ రెడ్డి డ్రామాలాడి, ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీల నిధులను కూడా దారి మళ్లించిందని ఆరోపించారు. విశాఖ ఎయిర్ పోర్టు లో శనివారం రాత్రి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా కు స్వాగతం పలికిన ఎంపీ సీఎం రమేష్ అధ్యక్షుడు మాధవ్, బీజేపీ శ్రేణులు..



## దసరా మామూళ్ల - రౌడీ మామూళ్ల.?

మొదటిపేజీ తరువాయి

అన్ని వర్గాల ప్రజలు వేలల్లో డబ్బులు ఇవ్వవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి.ఇదే అనువుగా సంఘాల పేరుతో దసరా ముసుగులో నకిలీ మాయగాళ్ల బరితెగింపు1000 నుండి 10.000 రూపాయలు వరకు భారీగా డిమాండ్ చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లను కూడా వదలడం లేదు.సిటీ,శివారు ప్రాంతాల్లో వసూళ్ల గ్యాంగ్లు, దసరా మామూళ్ల కోసం భారీ బరితెగిస్తున్నాయి. మామూళ్లు ఇవ్వకపోతే భౌతిక దాడికి దిగుతున్న సందర్భాలు కూడా ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయి.పోలీసులు కళ్ళు ముసుకోవడంతో వీరి ఆగడాలు హద్దులు దాటుతూన్నాయి. విచిత్రమేమంటే కొన్ని స్టేషన్ల పరిధి లో పోలీసులే వ్యాపార,వాణిజ్య సంస్థల నుంచి దసరా మామూళ్లు వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.సిబ్బందికి స్వీట్స్,చికెన్,మటన్ ఇవ్వాలని నేరుగా రైటర్లే కొంతమంది కి హుక్కుం జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది..!గతంలో ఏ సీపీ వచ్చిన ఆరోపణలు ఉన్న జనరల్ సిబ్బంది ని దసరా అయ్యే వరకు ఎఆర్ లో ఉంచే వారు.. ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించకపోవడంతో మళ్ళీ షరా మాములు గా తయారైంది..!!విశాఖ నగరంలో దసరా మమ్ముళ్ల మాఫియా గ్యాంగ్లు బరితెగిస్తున్నాయి. పోలీసు నిఘా లేకపోవడంతో సరైన చర్యలు తీసుకోకపోవడంతో దసరా మామూలు గ్యాంగులు రెచ్చిపోతున్నాయి.

**బలవంతపు దసరా వసూళ్లు..!!**

బలవంతపు దసరా వసూళ్లకు పాల్పడుతున్న గ్యాంగ్ల హడావుడి మరింత గా పెరిగింది.పోలీస్ నిఘా లేకపోవడంతోవీరి అరాచకాలకు అడ్డే లేకుండా పోయింది.చివరికి పోలీసులను కూడా ఈ గ్యాంగ్ లు వదలడం లేదు.ప్రభుత్వ ఉద్యోగులను టార్గెట్ చేస్తూఅందినకాడికి దండుకుంటున్నారు.వివిధ సంస్థల పేర్లతో, ప్రముఖుల పేర్లు చెప్తూ,బెదిరించి,భయపెట్టి బలవంతంగా దసరా మామూళ్లు వసూళ్లు చేస్తున్నారు. ఉదాహరణకు ఎదో ముసుగు వేసుకొని 10 మంది వరకు ఉంటాం అని చెబుతూ పేర్లతో ఓ పెద్ద లిస్ట్ చూపిస్తూ పెద్ద మొత్తంలో వసూళ్లకుపాల్పడుతున్నారు.మళ్ళీ అందులో తక్కువగా ఇస్తే తాము అందరికి ఆ నగదు చాలదంటూ బెదిరించడం మొదలపెడుతున్నారు.చివరికి తాము చెప్పిననగదు ఇచ్చే వరకు సదరు వ్యక్తులను ఈ గ్యాంగ్ లు వదిలి పెట్టవు.ఏదో ఇచ్చింది పుచ్చుకునే పరిస్థితి దాటి కొందరు ఈ తరహా బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు.పుస్తకం పెట్టి సుమారు ఐదు నుంచి ఇరవై వేల తగ్గకుండా వసూలు చేస్తున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదుసుమారు ఓ గ్రూపు మామూళ్లు కోసం తాము టార్గెట్ పెట్టుకున్న వారిని వదలకుండా వారికి నరకం చూపిస్తుంది. ఒకవేళ లేదని గట్టిగా ఎవరైనా చెప్పడానికి ప్రయత్నిస్తే ఇక వారికి నానా కష్టాలు మొదలై పోతాయి.ఈ గ్యాంగ్లు తమకు మామూళ్లు ఇవ్వని వారి పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి.ఈ గ్యాంగ్లు పోలీసులను కూడా వదలడం పోవడంతోదీంతో వారు ఇక ఏం చేసేది లేక ఆ గ్యాంగ్లు అడిగినంత కొందరు ముట్ట జెప్పికుంటున్నారు. అవసరమైనపుడు వారి సేవల్లో ప్రభావం చూపిస్తారేమోనని భయంతో ఇవ్వక తప్పడం లేదు.ఉద్యోగులు జీతంలో 10 శాతం దసరా మామూళ్లకు చదివించుకోవలిసి వస్తుంది.ఈ నెలలో జీతంలో సగం 'మామూళ్లకే' పోతోందిని పలువురు ఉద్యోగస్తులు వాపోతున్నారు. అసలే పండగ,ఈ నెలలోనే ఖర్చు ఎక్కువగా ఉంటుంది. ఇంట్లో అందరూ కొత్త వస్త్రాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆ ఖర్చులే ఎలా సర్దుబాటు చేయాలో తెలియక ఇబ్బందిపడుతుంటే దసరా మామూళ్లు అంటూ కొందరు గ్రూపులుగా వచ్చి మమ్మల్ని ఇంకా ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏదో చిన్న చిన్న పనులు చేసుకునేవారు అడిగితే పర్వాలేదు గాని ఒకే పేరుతో రెండేసి వర్గాల వారు వచ్చి ఈ మామూళ్లు వసూలు చేస్తున్నారు.ఎవరికివ్వాలో తెలీని పరిస్థితి ఏర్పడుతుందని కొందరు అంటున్నారు. ఏదైనా ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొంటున్నారు. అయినా ఈ బలవంతపు వసూళ్లు ఏమిటని వాళ్ళు ప్రశ్నిస్తున్నారు.ప్రస్తుతం మధురవాడలో ఈ నకిలీ దందా మరీ ఎక్కువైపోయింది.ఈ వసూళ్లు చేసే గ్యాంగ్ లు అడ్డూ అదుపూ లేకుండా రెచ్చిపోతున్నారు.దసరా పేరుతో వసూళ్లు దోపిడీ మొదలెట్టేసారు.ప్రభుత్వం ఉద్యోగులను టార్గెట్ చేస్తున్న నకిలీ గాళ్ళు దందా చేస్తున్నారు.వేలల్లో వసూళ్లకు సిద్ధం మవుతున్నారు.నేతల దగ్గర నుండి చివరకు మేకల కమేలవరకు వసూళ్లకు బరితెగిస్తున్నారు.అడ్డుగోలుగా చేస్తున్న ఈ వసూళ్ల వలన చాలామంది ఇబ్బందులు పడుతున్నారు.అయిన వారి ఇబ్బందులు పట్టించకోకుండావిచ్చలవిడిగా వసూళ్లకు పాల్పడుతున్నారు. గ్యాంగ్లు పలు సంస్థల పేర్లు చెప్తూ ఈ అడ్డగోలు వసూళ్లు చేస్తున్నారు. జీవీఎంసీ కీలక శాఖల్లో కూడా దసరా మామూళ్లకు అప్పుడే బేరంకుదుర్చుకున్నారు. విద్యుత్తు,రెవెన్యూ, రేషన్ డిపోలు,రిజిస్ట్రేషన్ కార్యాలయంలో బెదిరిస్తూ ప్రతి ఏడాది దోపిడీకి తెరలేపుతున్నారు.ఈనకిలీ గాళ్ళు పై పోలీస్ నిఘా లేకపోవడంతో ఈ గ్యాంగ్ల అరాచకంమరింతగా పెరిగిపోయింది.చివరికి పోలీసు శాఖను కూడా ఈ నకిలీ గాళ్ళు టార్గెట్ చేసి వారి వద్ద నుంచి కూడా వసూళ్లు చేసేందుకుప్రయత్నాలు చేస్తున్నారు. దీనిపై నగర పోలీస్ ఉన్నతాధికారులు దృష్టి పెట్టి ఈ దసరా మామూలుకు అడ్డుకట్ట వేయాలని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ కు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు




# ఎంపీపీ మల్ల జయలక్ష్మి వైసీపీలో చేరిక



**మునగపాక, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ఎంపీపీ మళ్ల జయలక్ష్మి మళ్లీ సొంత పార్టీ అయినా వైసీపీలో శనివారం నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మరియు మాజీ శాసనసభ్యులు యు. వి. రమణ మూర్తి రాజు, అరకు పార్లమెంట్ పరిశీలకులు మరియు రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ సమక్షంలో మండల ఎంపీపీ మళ్ళ జయలక్ష్మి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి జాయిన్ అయ్యారు . గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీ అయిన మళ్ళ జయలక్ష్మి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నాయకుల మాటలకు లొంగి నువ్వు జనసేన పార్టీలోకి రావడం ద్వారా మీ ప్రాంతాన్ని , మీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని నమ్మించి స్థానిక ఎమ్మెల్యే జనసేన కండువా వేసి పార్టీలోకి తీసుకున్నప్పటికీ కూడా ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా ఎంపీపీగా తను చేయదలచినటువంటి అభివృద్ధి పథకాలు ఏమీ కూడా ముందుకు వెళ్ళకపోవడంతో పాటు పార్టీలోకి జాయిన్ నుంచి నేటి వరకు కూడా ఏ ఒక్క నిధులు కూడా మంజూరు చేయకపోవడం వలన ఆ పార్టీలో గౌరవ మర్యాదలు లేకపోవడం వల్ల మరళా తిరిగి ఈ రోజున మునగపాక మండలానికి చెందినటువంటి పలువురు ఎంపీటీసీలు ,పార్టీ నాయకుల సమక్షంలో తిరిగి తన మాతృ పార్టీ అయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకొని పార్టీలోకి జాయిన్ అయ్యానని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట సోమ సత్యనారాయణ, అచ్చుతాపురం ఎంపీపీ కోన సంధ్య బుజ్జి , జడ్పిటిసి లాలం రాము ,మునగపాక మండలం పార్టీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, ఎంపీటీసీలు కాండ్రేగుల కిరణ్ కుమార్ , శరగడం జగన్నాధ రావు , బోడకుర్తి గణేష్ , బొడ్డేడ బుజ్జి , హరిపాలెం సర్పంచ్ మారిశెట్టి సూర్యనారాయణ, నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో జాబ్ మేళా విజయవంతం..

## ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కొణతాలకు అభినందనలు



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 13, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే కొణతాల ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా కార్యక్రమం విజయవంతం అయింది .పలువురు ఉపాధికి బాసటగా నిలిచిన ఎమ్మెల్యే కొణతాల ను అభినందిస్తున్నారు. శనివారంఅనకాపల్లి పట్టణం ఎన్టీఆర్ గ్రౌండ్ ఎదురుగా ఉన్న మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో సుమారు 30 కంపెనీలతో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి మెగా జాబ్ మేళా ను స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. నిరుద్యోగ యువతకి ఆసరాగా ఉండేందుకు ఈ జాబ్ మేళా ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రతి కంపెనీ నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. సెలెక్ట్ అయిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనకాపల్లిలో మరెన్నో జాబ్ మేళా నిర్వహిస్తామని యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని ఆయన తెలియజేశారు. ముందుగా యువత రిజిస్ట్రేషన్ చేయించుకుని తమ అర్హతబట్టి కంపెనీలలో అప్లై చేసుకున్నారు. అనకాపల్లిలో ముని పెన్నడు జరగని విధంగా జాబ్ మేళా నిర్వహించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గవరా కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, ఎన్టీఆర్ మార్కెట్ వైస్ చైర్మన్ కర్రి సత్యనారాయణ , నూకంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ పీలా నాగ శీను,

# సాయి నగర్ సర్వే నంబరు 271లో

## గొల్లపల్లి ప్రభాకర్ రావు స్థలం కబ్జా



**సబ్బవరం, సెప్టెంబరు 13, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామం సాయి నగర్ కాలనీలో సర్వేనెంబర్ 271 లో 3 సెంట్లు"స్థలం గొల్లపల్లి ప్రభాకర్ రావు కి ప్రభుత్వం ఇచ్చియున్నది. ఆ స్థలంలో రేకుల షెడ్డు వేసుకొని ఉన్నారు. ఆ ఇంటి స్థలాన్ని కబ్జా చేయాలని కొంతమంది వ్యక్తులు ప్రయత్నించారు. ప్రయత్నించిన వారు మునగపాక సత్యనారాయణ. గొల్లపల్లి ప్రభాకర్ రావు అనే నేను హైకోర్టులో కేసు వేశాను. writ petetion no.24028 of 2025 నాకు అనుకూలంగా ఆర్డర్ వచ్చింది. కేసు హైకోర్టులో ఉండగా మునగపాక సత్యనారాయణ అను వ్యక్తి నా ఇంటి స్థలంలో గేటును కట్టి నిర్మించాడు.

# రైతు పశువుల పాకలు ధ్వంసం చేయడం సరికాదు : గండి బాబ్జి



**సబ్బవరం, సెప్టెంబరు 13, మేజర్‌న్యూస్:** డబ్బులు ఉన్నవాడు సామాన్యుడికి అన్యాయం చేస్తుంటే అధికా రులు నిమ్మకు నీరెత్తునట్లు నటించడం ఎంత వరకు సమంజసం ఎల్లుపి గ్రామంలో ఇదే జరిగింది. ఆ సామెత ఉదాహరణ ఇదే. సబ్బవరం మండలం ఎల్లుపి గ్రామంలో సర్వేనెంబర్ 16లో సుమారుగా 100 సంవత్సరము పైగా 15 కుటుంబాలు ఆ సర్వే నెంబర్ గల భూములో నివాసం ఉంటున్నారు . ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి. వీరి ఉంటున్న పశువులపాక తొలగించి 150 ఎకరాలలో రియల్ ఎస్టేట్ వేయడానికి సర్వేనెంబర్ 16 ప్రభుత్వ భూముల నుంచి సుమారుగా 50 అడుగులకు పైగా రోడ్డు వేయడానికి అక్కడ నివసిస్తున్న గ్రామస్తులను రాత్రికి రాత్రి. పశు వులపాకులను తొలగించి. రోడ్డుకి వేయడం జరిగింది దీనిపై స్థానిక మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి .మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. గండి ముచ్చలాడు గారి ఆధ్వర్యంలో శనివారం నాడు మండల తెలుగుదేశం నాయకులు అందరూ కలిసి ఆ స్థలాన్ని కూల్ చేసిన పశువులపాకులను గ్రామస్తులు పరిశీలించడం జరిగింది. అనంతరం గండి బాబ్జి గారు మీకు తగిన న్యాయం జరిగే వరకూ నేను మీకు అండగా ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో గండి బాబ్జి మండల తెలుగుదేశం. పార్టీ సీనియర్ నేత మండల పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాల నాయుడు, పి ఏ సి ఎస్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గండిదేముడు, బొబ్బర కన్నారావు, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ బోండా కళ్యాణ్ రాజు, తెలుగు యువత అధ్యక్షుడు బలిరెడ్డి అప్పారావు ,తెలుగు దేశం పార్టీ సెక్రెటరీ కోరాడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై జాతీయ సదస్సుకు తిరుపతి చేరుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** మొదటి జాతీయ సదస్సు పార్లమెంటరీ మరియు శాసన కమిటీల మహిళా సాధికారతపై సమావేశం తిరుపతిలో సెప్టెంబర్ 14, 15 తేదీలలో నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం సాయంత్రం తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో స్పీకర్ ను తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నర్సింగ్ యాదవ్ , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ దివాకర్ రెడ్డి , రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ సేదా వర్మ , తిరుపతి గంగమ్మ ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్ తదితరులు సాదరంగా ఆహ్వానించారు.

# ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో పెట్రోల్‌లో వాటర్...



**బుచ్చయ్యపేట, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో కేబి రోడ్డు ను ఆనుకొని ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ లో వాటర్ కలిపి ఉండడం స్థానికులు గమనించారు. కందిపూడి గ్రామానికి చెందిన కొప్పాక పైడి బాబు అనే వ్యక్తి తన టీవీఎస్ ఎక్సెల్ బండిలో పెట్రోల్ కొట్టించాడు. అనంతరం బండి స్టార్ట్ అవ్వలేదని బైక్ మెకానికు చూపిస్తే మెకానిక్ పరిశీలించారు. పెట్రోల్ లో నీరు కలవడంతో బండి పాడైంది అని తెలిపారు. డబ్బులు తీసుకొని పెట్రోల్ లో నీరు కలుపుతున్న పెట్రోల్ బంకు పై సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితుడు కొప్పాక పైడిబాబు డిమాండ్ చేశారు.


**THE FOREST DEPT. EMPLOYEES COOP. HOUSE BUILDING SOCITY LTD NO.B.1448, VISAKHAPATNAM**

**GENERAL BODY MEETING NOTICE**

All the members of the Forest Department Employees Cooperative House Building Society Ltd No.B.1448, VSP are hereby requested to attend the General Body Meeting to be held on 28.09.2025 at 11.00 AM., in the Forest Layout, Shiva Sakthinagar, Madhurawada. Agenda: 1) To finalize the Liquidation of the society or revival of the society as interest of the members 2) Any other subject with the permission of the Chair.

(G.V.ADINARAYANA)
Liquidator/ Assistant Registrar
The Forest Dept. Empl. Coop. House Building Society Ltd No.B.1448, Visakhapatnam.




## నేడు గొల్లపల్లిలో దేశ తల్లి (ఉడుపుల) వారాలు



**బొబ్బిలి, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణం గొల్లపల్లి గ్రామంలో వెలిసినటువంటి 12 గ్రామాల ఇలవేల్పుల తల్లి శ్రీశ్రీశ్రీ దాడితల్లి అమ్మవారు పండుగలో భాగంగా ఆదివారం సాయంత్రం 4 గంటలకు దేశతల్లి (ఉడుపుల)వారాలు జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు మండలి జనార్ధన తెలిపారు. ఈమేరకు గొల్లపల్లి హైస్కూల్ దగ్గర నుండి సంబరాలు బయలుదేరును కావున గొల్లపల్లి పుర ప్రజలు, గ్రామ పెద్దలు, గ్రామ యువత మరియు దేశతల్లి భక్తులు అందరు ఇదే మా ఆహ్వానంగా భావించి బయలుదేరి వచ్చి అమ్మవారు కృపకు పాత్రులు కావలసిందిగా కోరుతున్నట్లు సభ్యులు వజ్జి రవి, సాయి హేమంత్ కుమార్ తెలిపారు.

## జిల్లా సమగ్రాభివృద్ధికి కలసికట్టుగా కృషి చేస్తా

### – జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి



**విజయనగరం, సెప్టెంబరు 13, మేజర్ న్యూస్ :** జిల్లా సమగ్రాభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి అన్నారు. జిల్లా నుంచి వలసను నివారించి, ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముఖ్యంగా జిల్లా ఏయే రంగాల్లో వెనుకబడి ఉందో పరిశీలించి, ఆయా రంగాల అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారిస్తామన్నారు. జిల్లా కలెక్టర్‌గా ఆయన శనివారం బాధ్యతలను స్వీకరించారు. కలెక్టర్‌కు ఇన్‌ఛార్జి జెసి, డిఆర్ఓ ఎస్.శ్రీనివాస మూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అసోసియేషన్ నాయకులు, కలెక్టరేట్ ఉద్యోగులు పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యక్రమాలను ముందుకు నడిపిస్తామని చెప్పారు. జిల్లా అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారని, వారి ఆదేశాల మేరకు ముందుకు వెళ్తామన్నారు. ప్రాజెక్టులు, పరిశ్రమలకు భూసేకరణను వేగవంతం చేస్తామన్నారు. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే, దానికి అనుబంధంగా పలు పరిశ్రమలు ఏర్పాటవుతాయని తెలిపారు. ఎగుమతులకు ఎంతో అవకాశం కలుగుతుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో పర్యాటక రంగ పరిశ్రమ అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిపై దృష్టి పెడతామని చెప్పారు. జిల్లా అధికారులు, మండల అధికారులను కలుపుకొని ఒక జట్టుగా సమష్టి కృషితో జిల్లాను ముందుకు నడిపిస్తామని కలెక్టర్ చెప్పారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** నేరాల నియం త్రణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయని ఎస్ఐ బి.గణేష్ వెల్లడించారు. మండలంలోని సతివాడ గ్రామంలో డిఎస్పీ, భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆదేశాలు మేరకు ప్రధాన కూడళ్లలో శనివారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు చోరీలు నివారణతో పాటు, శాంతి భద్రతల పరిరక్షణకు దోహదపడతాయని చెప్పారు. అలాగే మిగతా గ్రామాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామ పెద్దలు, యువత ముందుకు రావాలని కోరారు.

## విజయవంతంగా కొత్త ఈపాస్ మిషన్లు పంపిణీ

### – నియోజకవర్గ స్థాయిలో సిఎస్‌డిటి చేతుల మీదుగా పంపిణీ



**తెర్లాం, సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** పాత ఈపాస్ మిషన్ స్థానంలో కొత్త ఈపాస్ మిషన్లు పంపిణీ కార్యక్రమం శనివారం విజయవంతంగా జరిగింది. నియోజకవర్గ స్థాయిలో తెర్లాం బాడంగి మండల డీలర్లు బొబ్బిలి ఎంఆర్ ఆఫీస్ కార్యాలయంలో కొత్త ఈపాస్ మిషన్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ మిషనలు విజన్ టెక్ కంపెనీ కోఆర్డినేటర్ సురేష్ ఆధ్వర్యంలో తెర్లాం మండలం 58 డిపోల డీలర్లకు బాడంగి మండలం 37 మంది డీలర్లకు ఈపాస్ మిషన్ల అందించే వాటి వినియోగంపైన డీలర్లకు కోఆర్డినేటర్ సురేష్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఎస్‌డిటి స్వర్ణలత మాట్లాడుతూ గతంలో ఈ పాస్ మిషన్ ద్వారా పంపిణీ వేగవంతానికి కొంత వ్యవధి కలిగేదని అయితే నూతనంగా ఇచ్చే ఈ పాసు మిషన్ ద్వారా పంపిణీ వేగవంత ంగా జరిగేలా ప్రభుత్వం ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమన్నారు. అందుకు ప్రతి డీలరు ఈ మిషన్‌లో ద్వారా రేషన్ లబ్ధిదారులకు సక్రమంగా సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఒకవేళ కొత్త ఈపాస్ పరికరాన్ని వాడే విధానాన్ని తెలియని వారు కోఆర్డినేటర్ సురేష్‌ను సంప్రదించి పంపిణీ చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ సురేష్‌తో పాటు టెక్నీషియన్స్ ఈశ్వరరావు తెర్లాం బాడంగి మండలాల డీలర్లు సంఘ అధ్యక్షులు తెంటు సూర్యనారాయణ కోటేశ్వరరావు డీలర్లు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రకు ఆయువుపట్టు భోగాపురం విమానాశ్రయం

**– వచ్చే ఏడాది జూన్ నాటికి ఎయిర్పోర్ట్ ప్రారంభానికి సన్నాహాలు – విశాఖపట్నం నుండి భువనేశ్వర్ వరకు ఆరు లైన్లతో బీచ్ కారిడార్**

**– ఈ ఏడాది డిసెంబర్ నాటికి రన్ వే ధ్రువీకరణ విమానం సిద్ధం – – కేంద్రం మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడి**



**భోగాపురం, సెప్టెంబర్ 13: మేజర్ న్యూస్ :** భోగాపురంలో నిర్మించ తలపెట్టిన అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకి ఆయువుపట్టుగా ఉంటుందని, వచ్చే ఏడాది జూన్లో ప్రారంభానికి సిద్ధమవుతామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం విమానాశ్రయం నిర్మాణ పనులను మంత్రి పర్యవేక్షణ చేసి జీఎంఆర్ అధికారులతో పనుల ప్రగతిని పరిశీలించి వారితో రివ్యూ చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే 86% పనులు పూర్తయ్యాయని 2026 జూన్ నాటికి విమానాశ్రయం ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు. భువనేశ్వర్ లోని తాంగియా నుండి విశాఖపట్నం వరకు ఆరు లైన్ల రహదారితో బీచ్ కారిడార్ కు డి పి ఆర్ సిద్ధమవుతుందని వెల్లడించారు. దీనివలన శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం తీర ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెంది ప్రత్యక్షంగా పరోక్షంగా వాణిజ్య, వ్యాపార అభివృద్ధి గణనీయంగా పెరుగుతుందన్నారు. విశాఖపట్నం ఎయిర్పోర్ట్ ద్వారా ఏడాదికి 36 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు చేస్తుంటే, భోగాపురం ఎయిర్పోర్ట్ ఫేస్ వన్ లో 60 లక్షల మేర ఏడాదికి ప్రయాణికుల తాకిడి ఉంటుందని అంచనా వేశారు. ఎయిర్పోర్ట్ ప్రారంభం నాటికి భువనేశ్వర్, గోవా, వారణాసి ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు శుభవార్త చెప్పే అవకాశం ఉందన్నారు. పూర్తిస్థాయిలో ఇంటర్నేషనల్ కనెక్టివిటీకి దృష్టి పెట్టామని అవన్నీ ఒక్కొక్కటిగా చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి రన్ వే ధ్రువీకరణ విమానం నడిపేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని చెప్పారు. వంద శాతం మేర ఎర్త్ వర్క్ తో పాటు రన్వే టాక్సీ వే పూర్తయ్యాయని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ బిల్డింగ్ 90 శాతం మేర పూర్తయిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, మాజీ మంత్రి వర్యులు పతివాడ నారాయణ స్వామి నాయుడు, ఎమ్మెల్యే లోకం మాధవి, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్& నెల్లిమర్ల టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు, జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోడూరు మేరీ మాత యాత్ర



**బాడంగి, సెప్టెంబర్ 13, (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలోని కోడూరు గ్రామంలో శనివారం క్రైస్తవుల ఆరాధ్య దైవం మేరీ మాత యాత్ర భక్తిశ్రద్ధలతో, విశేష వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసి యాత్రను విజయవంతంగా, సజావుగా నిర్వహించారు. ఉమ్మడి విజయనగరం జిల్లా, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలతో పాటు పొరుగు ఒడిశా రాష్ట్రం నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తుల కోరికలు తీర్చే దేవాలయంలో గత మూడు రోజులుగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బొబ్బిలి డీఎస్పీ భవ్య రెడ్డి పర్యవేక్షణలో, బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు, బాడంగి ఎస్సై జె.తారకేశ్వర రావు, పెద్దమానాపురం ఎస్సై ఆర్. జయంతి, తెర్లాం మరియు రామభద్రపురం ఎస్సైలు సమన్వయంతో మొత్తం 70 మంది పోలీసులు విధులు నిర్వర్తించారు. యాత్ర సందర్భంగా ఎటువంటి అంతరాయం లేకుండా పండుగ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టారు. కోడూరు గ్రామానికి వచ్చిపోతున్న వాహనాలు, ప్రయాణికులు, పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన ట్రాఫిక్ నియంత్రణను అమలు చేశారు.



# చంద్రబాబు పాలనలో మహిళలకు భద్రత లేదు, సాధికారత లేదు....

## - టీడీపీ కూటమి ప్రభుత్వం మహిళలను మోసం చేసింది



**పాతపట్నం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను టీడీపీ కూటమి ప్రభుత్వం విస్మరించిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సాధికారత పూర్తిగా కరువైందని, మహిళలపై దారుణాలు, అఘాయిత్యాలు పెరుగుతున్నాయన్నారు. "టీడీపీ కూటమి ఎన్నికల మ్యానిఫెస్టోలో 'ఆడబిడ్డ నిధి' పథకం కింద 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ. 1500 ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ, అధికారంలోకి వచ్చి కాలం గడుస్తున్న ఆ హామీ ఊసే లేదు. ఇది మహిళలను మోసం చేయడమే" అని మండిపడ్డారు.టీడీపీ ప్రభుత్వం మహిళా వ్యతిరేక ప్రభుత్వమని, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పలు సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తోందని అన్నారు. రాష్ట్రంలో మహిళల రక్షణ కరువైందని, శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి పాలనలో మహిళల సంక్షేమం, సాధికారత కోసం ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని, వారి సాధికారతను పూర్తిగా విస్మరించి, చంద్రబాబు నాయుడు కేవలం తన రాజకీయ స్వలాభం కోసమే పాటుపడ్డారని అన్నారు. "జగనన్న మహిళలను ఇంటి యజమానురాలుగా మార్చేందుకు కృషి చేశారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత వంటి పథకాల ద్వారా ఆర్థికంగా వారిని బలోపేతం చేశారు. అమ్మఒడి పథకంతో పేద తల్లుల ఆశీస్సులు అందుకున్నారు. అదేవిధంగా, దిశ చట్టం తీసుకొచ్చి మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామ సచివాలయాల వ్యవస్థలో మహిళా పోలీసులను నియమించి, గ్రామీణ స్థాయిలో వారికి రక్షణ కల్పించారు." "కానీ, చంద్రబాబు నాయుడు పాలనలో మహిళలకు రక్షణ కరువైంది. వారు రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే మహిళలను ఉపయోగించుకున్నారు తప్ప, వారి భద్రతకు, సాధికారతకు ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు.

# వీఆర్వోలు పని ఒత్తిడితో నలిగిపోతున్నారు..

## - రాష్ట్ర విఆర్వోల సంఘం ఆధ్వర్యంలో కేంద్ర మంత్రికి వినతి పత్రం



**నరసన్నపేట, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సంఘ నాయకులు కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను శనివారం కలిసి వినస పత్రం అందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ సచివాలయ వ్యవస్థ ఉందని, అయినను ప్రభుత్వం వీఆర్వోల మీద పని భారం పెంచుతుందని విఆర్వోలు వినతిపత్రంలో పేర్కొన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులకు 53 రకాల రెవెన్యూ డిపార్ట్మెంట్ పనులు ఉన్నాయని, వీటితోపాటు పంచాయతీరాజ్ పనులు కూడా గ్రామ రెవెన్యూ అధికారులకు చేయమని చెప్పడం వలన వీఆర్వోలు ఒత్తిడికి గురై అనేక వ్యాధులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధముగా శ్రీకాకుళం జిల్లాలో గ్రామ రెవెన్యూ అధికారుల ఆత్మగౌరుగాని దెబ్బతీసే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులకు సంబంధం లేని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పనులు కూడా అప్పగిస్తున్నారని, ఎరువుల పంపిణీ బాధ్యత కూడా అప్పగించడం వీఆర్వోలకు పని ఒత్తిడి కలిగించడమేనని వినతి పత్రంలో సూచించారు. సెలవు దినాలలో కూడా ప్రభుత్వ పనులు నిర్వహించేందుకు వీఆర్వోలను వినియోగిస్తున్నారని, పని ఒత్తిడికి గురై విఆర్వోలు అనేక వ్యాధులకు గురవుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# రైతులకు నిరంతరం సాగునీటి సరఫరా

## - సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కూన రవి కుమార్



**ఆమదాలవలస, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** రైతులకు సాగునీటికి అంతరాయం లేకుండా చూడాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మున్సిపల్ కార్యాలయంలో ఇరిగేషన్, వంశధార అధికారులతో రివ్యూ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలను అందజేశారు. నియోజకవర్గంలో సాగునీటి కాలువలు, ఓనిగడ్డ, వెన్నెలవలస, రెల్లిగెడ్డ సంబంధించి ఆధునీకరణ, మరమ్మత్తుల పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతన్నలకు సాగుకు అవసరమైన నీటి వినియోగం కాలువలు, చెరువుల్లో పూడికల తీత పనులు చేసి ఆటంకం లేకుండా చూడాలన్నారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సాగునీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం ఉండరాదని తెలియజేశారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, సాగునీటి కాలువలు, ఆనకట్టల మరమ్మతులకు నిధులు కేటాయించడంతో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. పూడిక తీత పనులు పూర్తిస్థాయిలో చేపట్టడం వలన సకాలంలో రైతులకు సాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు. ప్రతి సెంటుకు సాగునీటిని సరఫరా చేయడంతో రైతులు వ్యవసాయ సాగు విస్తీర్ణం మెరుగుపడిందన్నారు.




# ఎస్సీ, ఎస్టీ కార్యవర్గ సభ్యులను సన్మానించిన కృష్ణ చైతన్య..



**నరసన్నపేట, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** ఇటీవల వైఎస్ఆర్ సీపీ అనుబంధ విభాగం కార్యవర్గ సభ్యులుగా నియమితులైన రాష్ట్ర ఎస్ టి సెల్ ప్రధాన కార్యదర్శి జెన్ని అనిరుద్రుడు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సతివాడ రామినాయుడు జిల్లా కార్యదర్శి కోటిపల్లి శ్రీనివాస్ , జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు ఉంకిల్ గోపాలకృష్ణ ని నరసన్నపేట పార్టీ కార్యాలయం లో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య శాలువాతో సత్కరించారు. అలాగే పదవులను బాధ్యతగా నిర్వర్తించి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని 2029 లో తీసుకురావడానికి మీ వంతు కృషి చేయాలని కోరారు . ఈ నెల 17 వ తేదీన బృందావన కళ్యాణ మండపంలో జరిగిన జిల్లా ఎస్సీ సెల్ విస్తృ స్థాయి సమావేశానికి నరసన్నపేట నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ఎస్సీ సెల్ అనుబంధ విభాగ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొనవలసిందిగా కోరారు .

# 147 కేసుల పరిష్కారం



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి కోర్టుల సముదాయంలో శనివారం ఫుల్ అడిషనల్ చార్జి జూనియర్ సివిల్ జడ్జి కుమారి ఎస్.వాణి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో 147 కేసులను పరిష్కరించగా వాటిలో సివిల్-3, క్రిమినల్ - 22, ఎక్సైజ్ - 1, ప్లీ బార్గయినింగ్ ద్వారా - 80, అడ్మిషన్ - 39, మనోవర్తి - 2 కేసులు ఉన్నాయి.ఈ కేసుల పరిష్కారం ద్వారా మొత్తం రూ.57,50,000 పరిష్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు ఎల్.శ్రీనివాసరావు, మీ జీవన్, యు తిరుమలరావు, న్యాయవాదులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో 225 కేసులు రాజీ..




**పలాస, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం మండల న్యాయ సేవా సంఘం, జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి అధ్యక్షతన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 225 కేసులు రాజీ కాబడి పరిష్కారం అయ్యాయని కోర్టు వర్గాలు తెలిపారు.అందులో క్రిమినల్ జెరీమానా కేసులు 145 కాగా, సివిల్ దావాలు 6, క్రిమినల్ కేసులు 33, చెక్ బౌన్స్ కేసులు 7, మనోవర్తి కేసులు రెండు, గృహహింస కేసులు ఒకటి, ఎక్సైజ్ కేసులు 27, ప్రీ లిటిగేషన్ కేసులు నాలుగు కేసుల రాజీ కాబడి పరిష్కారం జరిగాయని, దీనికి సంభందించి రాజీ పడిన నగదు 15,22,968 రూపాయలు కాగా, అపరాధ రుసుము సుమారు 2,88,900 రూపాయలు,ఎక్సైజ్ కేసులలో రూ. 1,61,968 వసూలు కాబడ్డాయని తెలిపారు.ఈ లోక్ అదాలత్ లో లోక్ అదాలత్ మెంబర్లుగా న్యాయవాదులు పి. రాజారత్నంనాయుడు,ఎన్.వి.రమణ వ్యవహరించారు.




# మధురవాడకు మహర్దశ



## రూ.1.72 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంటా

**మధురవాడ,సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడలో రూ. వెయ్యి కోట్లతో రెండు కీలకమైన ప్రాజెక్టులు మొదలు కాబోతున్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ 6 వ వార్డులో రూ. 1.72 కోట్లతో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లకు వైభవ్ నగర్ లో శనివారం శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రూ. 535 కోట్ల ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐ.ఎఫ్.సి.) నిధులతో 38 ఎం.ఎల్.డి. సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంటు.. 400 కిలో మీటర్ల పొడవున సీవేజ్ లైన్.. నిర్మాణం చేపట్టనున్నట్టు చెప్పారు. ఇందులో రూ. 498 కోట్లు ఐ.ఎఫ్.సి. ఇస్తుండగా, మిగిలిన మొత్తాన్ని జీవీఎంసీ భరిస్తుందని వివరించారు. భవిష్యత్ లో మధురవాడకు తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా రూ. 500 కోట్లతో భారీ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ఇవి కాకుండా మధురవాడ జోన్ లో రూ. 120 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు తదితర మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ప్రారంభమైన తర్వాత మధురవాడ అభివృద్ధి పుంజుకుంటుందన్నారు. భీమిలిలో ప్రధానమైన మూడు రోడ్ల విస్తరణ.. జీవీఎంసీలో భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాల విలీనం ప్రతిపాదనలు తొందర్లోనే కార్యరూపం దాల్చనున్నాయని వెల్లడించారు. జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ లతో మున్సిపల్ మంత్రి పి. నారాయణ సమావేశం కానున్నారన్నారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలు వైభవ్ నగర్ లో రెండు పార్కుల గేట్లకు తాళాలు వేసిన విషయం స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే తాళాలు తీసి.. నిర్వహణ బాధ్యతను కాలనీ అసోసియేషన్ కు అప్పగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, కార్పొరేటర్లు మొల్లి హేమలత, లొడగల అప్పారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలను ప్రారంభించిన గంటా**

మధురవాడ జాతరలోని శిల్పారామంలో 9 వ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఆనంద్ తైక్వాండో అండ్ మార్షల్ ఆర్ట్స్, వైజాగ్ అమెచ్యూర్ తైక్వాండో అసోసియేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బౌట్ ను ప్రారంభించి పోటీలను తిలకించారు.

# తవిటి కొండలో ఎకరా భూమిపై కన్నేసిన బడాబాబులు..



**ఆనందపురం సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** ఆనందపురం మండలం రామవరం గ్రామపంచాయతీ ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 1 లో తవిటి కొండ ప్రాంతంలో స్థలాలను కబ్జా చేసేందుకు బడా బాబులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కొండ ప్రాంతంలో సుమారు 600 లారీల మట్టిని ఇష్టానుసారంగా తవ్వేసి క్రయవిక్రయాలు లక్షల్లో అమ్మారు. అది చాలదు అన్నట్టు ఇప్పుడు ఆ స్థలంపై కన్ను పడింది గతంలో ల్యాండ్ కూలింగ్ ఇచ్చిన స్థలంలో మిగిలిన తవిటికొండ కొంత భాగంలో ఉంది. రాత్రికి రాత్రి గ్రావెల్ తరలించి అనంతరం అక్కడ స్థలంలో నీలగిరి మొక్కలు నాటారు ఎవరైనా అడిగితే మాదే అన్నట్లుగా సమాధానం చెప్తున్నారని, స్థానికలు చెబుతున్నారు.ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని తీయడమే తప్పు దానికి తోడు అన్నట్లుగా స్థలాన్ని కబ్జా చేస్తున్న ఆక్రమదారులపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుని చట్టపరంగా శిక్షించాలని అలాగే లోతుగా విచారణ జరిపి గతంలో తరలించిన గ్రావెల్ అక్రమ రవాణా పై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించి ఆ స్థలంలో రెవెన్యూ బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

# విల్సన్ పేట నందీశ్వర యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలు పోటీలు



**తగరపువలస సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** జీవీఎంసీ 1.వ వార్డు విల్సన్ పేట నందీశ్వర యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా విద్యార్థులకు విద్యార్థులకు,,ఆటల పోటీ లు నిర్వహించారు.ఈ ఆటల పోటీల్లో గెలిచిన వారికి ముఖ్య అతిథులు గా వైసిపి జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బింగి హరి కిరణ్ రెడ్డి, అక్కర మాని చినబాబు,పందిరి విజయ్,తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పల రమేష్, కొప్పల కృష్ణ,పిల్ల వెంకటరావు,విగ్రహ దాత అప్పలరాజు,అక్కివరపు మోహనరావు,సిరిగిడి వెంకటరావు,తదితరులు పాల్గొని ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ రోజు వినాయకుని నిమజ్జనం కార్యక్రమంలో అందరూ పాలొగొన్నారు.

# 13 వ వార్డు లో మహా అన్నదానం

## - హాజరైన వెలగపూడి ప్రతాప్ రుద్ర



**ఆరిలోవ, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ,13 వ వార్డు పరిధి లో గల శివాజీనగర్ యూత్ నిర్వహించిన వినాయకుని పూజా కార్యక్రమం లో భాగంగా శివాజినగర్ లో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు టీడీపి యువనాయకుడు, వెలగ ూడి ప్రతాప్ రుద్ర పాల్గొని ఆయన చేతుల మీదుగా భక్తుల కు ప్రసా దాన్ని వడ్డించారు.శివారు గ్రామాల నుంచి భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు టీడీపి అధ్యక్షులు పాత్ర కొండ ధర్మారావు, వార్డ్ సెక్రటరీ యల్లమిల్లి సురేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణీ, సత్యనారాయణ పాల్గొన్నారు.





# దాకమర్రి లో ఉచిత కంటి వైద్య శిబిరం

**భీమిలి రూరల్ సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** భీమిలి మండలం దాకమర్రి గ్రామంలో సర్పంచ్ చెల్లూరు పైడప్పుడు ఆధ్వర్యంలో మధురవాడ నియో విజన్, స్కిన్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. బి ఎస్సీ ఆప్తమాలజిస్ట్ సురవి సుమారు 50 మందికి కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెల్లూరు నగేష్ బాబు, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం జోనల్ ప్రధాన కార్యదర్శి గెద్ద చిరంజీవి, చెల్లూరు సంతోష్, ఆదిబాబు, హాస్పిటల్ సిబ్బంది సాయికుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ రోడ్డులో ప్రమాదం

## ఇద్దరు వ్యక్తులకు గాయాలు





**భీమిలి, సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** భీమిలి బీచ్ రోడ్డులో శుక్రవారం అర్ధరాత్రి దాటే సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. ఎర్టిగో కారులో ఇద్దరు వ్యక్తులు బీచ్ రోడ్డులో భీమిలి నుండి వైజాగ్ వెళ్తున్నారు.ఈ క్రమంలో కలింగ వద్దకు చేరుకునే సరికి కారు అదుపుతప్పి పల్టీ కొట్టి గాల్లో ఎగురుతూ చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది.దీంతో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యి వాటికి అమర్చిన భద్రత బెలూన్లు తెచ్చుకున్నాయి.ఈ క్రమంలో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యి ప్రాణాపాయ స్థితి నుండి తప్పించుకున్నారు.ఘటనా స్థలానికి చేరుకున్న భీమిలి పోలీసులు అంబులెన్స్ లో వారిని ఆసుపత్రికి తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పూర్ణమార్కెట్ లో అగ్నిప్రమాదం



**విశాఖపట్నం, సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :**పూర్ణ మార్కెట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలు విలువైన ఆస్తి నష్టం జరిగింది. మార్కెట్ కి ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నుంచి శనివారం సాయంత్రం మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న ఫ్రీ ప్లాస్టిక్ పేరుతో ఏర్పాటు చేసిన తాత్కాలిక గది అగ్నికి ఆహుతి అయ్యింది. వాటితోపాటు ప్రక్కనే ఉన్న పూలు పండ్ల దుకాణాల ప్లాస్టిక్ తొట్టెలు అంటున్నాయి. దీంతో ఒక్కసారిగా మంటలు అధికమయ్యాయి. స్థానిక వ్యాపారులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక శకటం సంఘటన స్థలానికి చేరుకుంది. మంటలను అగ్నిమాపక సిబ్బంది అదుపు చేశారు. మరోవైపు వ్యాపారులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. వాస్తవానికి పూర్ణ మార్కెట్ ఏర్పాటుచేసిన వినాయక చవితి మహోత్సవాలు శనివారంతో ముగిసాయి. అన్నదాన కార్యక్రమం , స్వామివారి అనుపు కార్యక్రమం ఉండడంతో శనివారం పూర్ణ మార్కెట్ వర్తకులు సెలవు ప్రకటించారు. దీంతో మార్కెట్ ప్రజలు ఎవరూ రాలేదు. ప్రతి శనివారం సాయంత్రం వీకెండ్ నేపథ్యంలో మార్కెట్ రద్దీగా ఉంటుంది. మార్కెట్ రద్దీగా ఉన్న సమయంలో ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం కూడా జరిగే అవకాశాలు ఉన్నాయని వర్తకులు చెపుతున్నారు.



# ఉక్కు మా హక్కు అమ్మజూస్తే ప్రాణార్పనకు సిద్ధం



విశాఖ సిటీ, సెప్టెంబరు13, మేజర్ న్యూస్: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదాన్ని, ఉద్యమాలను పునరావృతం కాకుండా చూసే బాధ్యత రాష్ట్రంలో ఉన్న నాలుగు ప్రధాన పార్టీలపై ఉందని శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్మిక సంఘాలు, సిపిఐ పార్టీ పార్టీల ధర్నా డిమాండ్ చేసింది. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని దర్నాలో పాల్గొన్న వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ముక్త కంఠంతో నినదించారు. భారత పార్లమెంట్ సాక్షిగా విభజన చట్టంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, ఆదివారం విశాఖలో పర్యటిస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె పి నడ్డా ప్రజలకు స్పష్టం చెయ్యాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎ విమల, రాష్ట్ర సమితి సభ్యుడు ఎం పైడిరాజు, జిల్లా కార్యదర్శి ఎస్ కె రహిమాన్ తదితరులు మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరం కాదని చెబుతూనే కూటమి ప్రభుత్వం మరో పక్కన ఉక్కులో 43 విభాగాలను ఒక్కొక్కటిగా ప్రైవేట్ పరం చెయ్యడం వెనుక ఉన్న మతలబులు ఏమిటో చెప్పాలని బిజెపి, టిడిపి, జనసేన, వై సి పి పార్టీలను డిమాండ్ చేశారు. విశాఖకు ఏమి వెలగబెట్టారో విశాఖలో ఆది వారం సభలో నడ్డా చెప్పాలని ధర్నాలో సభ్యులు కోరారు. జె పి నడ్డా విశాఖ పర్యటనలో ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంఘంలోనే కొనసాగి స్తామని, విభజన చట్టం లోని హామీలు అమలు చేస్తామని, విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ఎప్పటినుండి ప్రారంభిస్తారో ప్రజలకు స్పష్టం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఉక్కును ప్రైవేట్ పరం కానివ్వం అని రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం చెపుతూనే ఇంకోపక్కన ప్రైవేట్ రంగంలో ఆర్ ఎస్ ఎల్ ఆర్ మిట్టల్ కంపెనీ కి అన్ని అనుమతులు మంజూరు కోసం కృషి చేస్తున్నారని ఇది రాష్ట్ర ప్రజలను మోసం చెయ్యడం కదా అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరం చేస్తే కూటమి ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న చంద్రబాబు నాయుడు ప్రజలలో చరిత్ర హీనులుగా మిగిలిపో తారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు, ఆర్ శ్రీనివాసరావు, కె వనజాక్షి, ఎం డి బేగం, ఎం మన్మధరావు, సి ఎన్ క్షేత్రపాల్, ఎన్ నాగభూషణం, వై రాంబాబు, ఎ దేముడమ్మ, బి పుష్పలత, కె లక్ష్మణరావు, జి జయ, ఎ ఆదినారాయణ, పి గివింద్, జి రాంబాబు, ఎం శ్రీనివాసరావు తదిరులు పాల్గొన్నారు.

# కొన్ని గంటల వ్యవధిలోనే మిస్సింగ్ కేసు ఛేదించిన భీమిలి పోలీసులు

భీమిలి, సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ : భీమిలి మండలం కె.నగరపాలెం గ్రామానికి చెందిన కూర్మందాసు. రాము పెద్ద కుమారుడు అదృశ్యమైనట్లు శుక్రవారం భీమిలి పీఎస్ లో ఫిర్యాదు చేశారు.కూర్మందాసు. చిన్మయానంద్ (16) నారాయణ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్నాడు.ప్రతిరోజు కాలేజీకి బస్సులో వెళ్లి ఇంటికి చేరుకునే వాడు.ఈ క్రమంలో శుక్రవారం కూడా బస్సు లో కాలేజీకి వెళ్తానని తల్లిదండ్రులకు చెప్పి వెళ్లాడు.ఉదయం



10 గంటలైనా కాలేజీకి బాలుడు వెళ్లకపోవడంతో కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. దీంతో కుటుంబ సభ్యులు బాలుడను వెతకడం ప్రారంభించారు.అయినా ఆచూకీ లభించకపోవడంతో భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన భీమిలి సి.ఐ.తిరుమలరావు దర్యాప్తు ప్రారంభించక బాలుడు తోటి స్నేహితుల ఇంట్లో ఉన్నట్లు ఏఎస్ఐ శ్రీనివాసరావు గుర్తించారు. వెంటనే అక్కడికి వెళ్లి బాలుడు అదుపులో తీసుకుని తల్లిదండ్రుల అప్పగించారు.కొన్ని గంటల వ్యవధిలోనే బాలుని మిస్సింగ్ కేస్ చేదించడంతో గ్రామస్తులు తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

# హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై సమగ్ర ఆరోగ్య ప్రచార రధం ప్రారంభం

విశాఖ సిటీ, సెప్టెంబరు 13, మేజర్ న్యూస్: హెచ్.ఐ.వి /ఎయిడ్స్ పై సమగ్ర ఆరోగ్య ప్రచార రధాన్ని శనివారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి, డాక్టర్ జగదీశ్వరరావు ప్రారంభించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా సమగ్ర ఆరోగ్య ప్రచార రధం క్యాంపెయిన్ కార్యక్రమాన్ని డాక్టర్ జగదీశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఆరోగ్య ప్రచార రధం 15 రోజులు విశాఖపట్నం జిల్లాలో ప్రజా సమూహ ప్రాంతాలు , మురికి వాడల్లో రధం తిరగనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ రోణంకి రమేష్, వివిధ ఆరోగ్యశాఖ అదికారులవారు క్యూర్ ఆర్ కోడ్, పోస్టర్ ,కరపత్రాలను ఆవిష్కరించారు. 15రోజుల పాటు విశాఖపట్నం జిల్లా ప్రజలలో మరియు యువతే లక్ష్యంగా, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లు,మాదకద్రవ్య దుర్వినియో గంపై సాధారణ జనాభా యొక్క జ్ఞాన స్థాయిలను పెంచడం ఈ ప్రచారం యొక్క లక్ష్యమని జిల్లా వైద్యాధికారి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాలతో జిల్లా



కలెక్టర్ అనుమతితో ఈ కార్యక్రమంలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగము మేనేజర్ ఉమామహేశ్వర రావు, సూపర్ వైజర్ భద్రి మరియు స్వచంధ సంస్థలు పాల్గొన్నారు.

# ఆదర్శ నగర్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**

ఆరిలోవ, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ : జీవీఎంసీ,10 వ వార్డు ఆదర్శ నగర్ లో శనివారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొని స్థానిక 10 వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ తో కలసి ఆదర్శనగర్ కొండవాలు ప్రాంతం లో సుమారు 36 లక్షల రూపాయల జీవీఎంసీ నిధులతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 10 వ వార్డు టిడిపి అధక్షులు గాడు అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్, బీజేపీ అధక్షులు దొంతల రమణ, బుగత తాత రావు, లక్ష్మణరావు,ధనలక్ష్మి, జీవీఎంసీ ఏఈ వెంకట్రావు, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నియంత్రణ వ్యాక్సినేషన్ శిబిరానికి అనూహ్యమైన స్పందన



విశాఖపట్నం, సెప్టెంబర్ 13 సీతమ్మ ధారలోని లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం చారిటబుల్ ట్రస్ట్ 9 నుండి 14 ఏళ్ల వయస్సు గల ఆడపిల్లలకు శనివారం నిర్వహించిన గర్భకోశ ముఖద్వార క్యాన్సర్ నియంత్రణ ఉచిత వాక్సినేషన్ శిబిరానికి అనూహ్యమైన స్పందన లభించింది. ఈనెల 13 నుండి 16 తేదీ వరకు టీకాలు వేయాల్సి ఉండగా తొలి రోజునే 300 మందికి పైగా ఆడపిల్లలు వ్యాక్సిన్ వేసుకున్నారు. 670మంది ఆడపిల్లలు తమ పేర్లను ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు మరియు చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ ఆడపిల్లల్లో క్యాన్సర్ ను నియంత్రించేందుకు ఈ వ్యాక్సినేషన్ శిబిరాన్ని నిర్వహించామని చెప్పారు. ఆరు నెలల వ్యవధిలో రెండు డోసులు వేస్తున్నామని ఇది ఖర్చుతో కూడుకున్న పని అయినప్పటికీ సామాజిక సేవా దృక్పథంతో ఉచితంగా వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలియజేశారు.మున్ముందు మరిన్ని శిబిరాలు నిర్వహించి ఆడపిల్లలకు ఈ క్యాన్సర్ రాకుండా ఉండేందుకు తగు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో లైయన్స్ క్యాన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు,లయన్స్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి రవిచంద్ర, డాక్టర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.



# కనకమహాలక్ష్మి అమ్మవారికి తులసీదళార్చన

విశాఖపట్నం సెప్టెంబరు13, మేజర్ న్యూస్: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శనివారం అమ్మవారికి తులసీదలార్చిన ప్రత్యేక పూజ నిర్వహించారు. అలాగే ఉదయ మధ్యాహ్న సాయంత్ర సమయాల్లో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు జరిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# వానపల్లి ఈశ్వరరావుకు అభినందనలు

**సత్కరించిన సమన్వయకర్త మొల్లి అప్పారావు**



ఆరిలోవ, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర కొందరుకు రాష్ట్ర పదవులను కల్పించిన సందర్భంగా రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్య దర్శిగా వానపల్లి ఈశ్వరరావు సీతమ్మధార లో గల తూర్పు నియోజకవర్గం వైసిపి కార్యాలయంలో సమన్వయకర్త మొల్లి అప్పారావును మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మొల్లి అప్పా రావు మాట్లాడుతూ కష్టపడిన కార్యకర్త,ప్రతీ ఒక్కరికి పార్టీలో సముచిత స్థానంకల్పిస్తారని,అందులో భాగంగా సీనియర్ నాయకులు వానపల్లి ఈశ్వరరావుకు అవకాశం దక్కిందని పేర్కొంటూ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ అల్లంపల్లి రాజబాబు,13 వవార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్, తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూడపాటి విక్టర్ , తూర్పు నియోజకవర్గం బిసి విభాగం అధ్యక్షులు బేతా దుర్గారావు ,కాకర గోవింద్ ,వంకర బాబురావు ,పాండ్రంగి శ్రీను ,సూకీ సురేష్ ,కృష్ణంరాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రహదారిని నిర్ధారించిన రెవిన్యూ అధికారులు



తగరపువలస సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ : భీమిలి మండలం తాళ్లవలస గ్రామం నుండి దుర్గలమ్మ గుడి కి వెళ్లే రహదారి సర్వే నెంబర్ 24/7,24/9లో జిరాయితీ మెట్టు భూమి గా తాడిపర్తి జనార్దన్ స్వామి, చిల్ల తాత ఉరఫ్ కన్నయ్య పేర్లను అనుభూవదారులు మార్పు చేసి ప్రభుత్వ రోడ్డును ఆన్లైన్ రెవిన్యూ రికార్డు ల లో జిరాయితీ గా మార్చారని వాటిని తిరిగి ప్రభుత్వ భూమి గా మార్చాలని మరియు ప్రజల రాకపోకలు ఉపయోగించే రహదారిని దే బ్రెస్ వేసి రహదారికి ఆటంకం కలిగించే వారి పై ప్రజా పిర్యాదు ల పరిష్కార వేదిక (పి జి ఆర్ స్ ) నందు స్థానికులు పిర్యాదు చేశారు. దీని పై క్షేత్ర స్థాయి లో తాళ్లవలస రెవిన్యూ అధికారి, మరియు గ్రామ సర్వేయర్ పరిశీలించి ఈ స్థలం రెవిన్యూ రికార్డు ల లో నడక దారిగా ఉంది స్పష్టం చేశారు.




## బెల్ట్ షాప్ నిర్వాహకులపై ఉక్కు పాదం

**– ప్రొహిబిషన్&ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి.పద్మావతి**



**సీతానగరం సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** సీతానగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బెల్ట్ షాపుల నిర్వాహకులపై ఉక్కు పాదం మోపుతున్నామని, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి.పద్మావతి తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ 145 మంది బెల్ట్ షాప్ నిర్వాహకులపై కేసులు నమోదు చేశామని వద్ద నుంచి 226 లీటర్లు మద్యం స్వాధీనం చేసుకున్నామని అలాగే మద్యం షాప్ నిర్వాహకులు చట్టంలో గల నియమ నిబంధనలను పాటించాలని, మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, ఎక్కడైనా గొలుసు దుకాణాలు ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 14405కి లేదా 9440902373(సిఐ) నెంబర్ కి తెలియపరచాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

# సమన్వయంతో పని చేసి జిల్లాభివృద్ధికి దోహదపడాలి

## సూపర్ విజన్‌తో జిల్లాను ప్రగతిపథంలోకి తీసుకువెళ్దాం : జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి






**పార్వతీపురం, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** జిల్లా అధికారులందరూ సమన్వయంతో పని చేసి జిల్లాభివృద్ధికి దోహదపడాలని జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి అధికారులను ఆదేశించారు. నూతన జిల్లా కలెక్టరుగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ అనుభవాలు జిల్లా అభివృద్ధికి తోడ్పడేలా ఉండాలని, మీ సూపర్ విజన్ తో జిల్లాను ప్రగతిపథంలోకి తీసుకువెళ్లాలని సూచించారు.

జిల్లా అధికారులందరూ ఒక టీమ్ గా పనిచేసి, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు లక్ష్యసాధనలో గడువుకు ముందే ప్రగతిని సాధించాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారి బాధ్యతగా విధులు నిర్వహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనలో సమస్యలు ఉంటే, వాటిని తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖకు చెందిన లక్ష్యాలు, ప్రగతి, రానున్న రెండేళ్లలో సాధించబోయే ప్రణాళిక విజన్‌ను పారదర్శకంగా రచించాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేలా అన్ని శాఖలు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అంతకుముందు గతేడాదికి, ఈ ఏడాదికి గల పురోగతిపై ఆరా తీసిన ఆయన జిల్లాలో వృద్ధి సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.

సమావేశంలో జిల్లా ప్రగతి పవర్ పాయింట్ ప్రజెంటేషను ద్వారా వివిధ శాఖలు సాధించిన పురోగతిని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు డా.ఆర్.వైశాలి, పవర్ స్వప్నిల్ జగన్నాథ్, డిఆర్ఓ కె.హేమలత, డిప్యూటీ కలెక్టర్లు పి.ధర్మచంద్రారెడ్డి, ఎస్.దిలీప్ చక్రవర్తి, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యానవన శాఖాధికారి వై.క్రాంతి కుమార్, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్.మన్మథరావు,జిల్లా మత్స్య శాఖాధికారి టి.సంతోష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కరరావు, డి.ఆర్.డి.ఏ, డ్వామా, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్లు ఎం.సుధారాణి, కె.రామచంద్రరావు,.టి.కనకదుర్గ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి వై.నాగేశ్వరరావు, జిల్లా విద్యా శాఖాధికారి బి.రాజ్ కుమార్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**– పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



**పార్వతీపురం, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పట్టణం 3వార్డు వివేకానంద కాలనీకి చెందిన మాచర్ల గణపతిరావుకి 63,105 రూ,,చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు.ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు.

ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధ పడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే విజయ్ చంద్ర ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్రకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం తగదు

**– మాజీ ఉపముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ధ్వజం**




**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 13 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రవేటీకరణ నిర్ణయం తగదని, ఈ నిర్ణయాన్ని తక్షణమే కూటమీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి అన్నారు. శనివారం ఆమె స్వగృహం చినమేరంగిలో కూటమి ప్రభుత్వం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి చేసి, మూడుదశలలో మిగిలిన కాలేజీలు ప్రారంభించడానికి ఒక విజన్ తో జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయంతో పేద మధ్యతరగతి ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వానికి కాలేజీ ల నిర్మాణం కూడా చేతకాక ఇలాంటి ప్రైవిటికరణ నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పది మెడికల్ కాలేజీలు నిర్మాణం రద్దు చేసి ప్రైవేటీకరణ నిర్ణయంతో పార్వతీపురం మన్యం జిల్లా లో రాబోవు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణతో మన్యం జిల్లా ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది అని అన్నారు. మన్యం జిల్లా నుండి మంత్రిగా ఉన్న సంధ్యారాణి ఏమి చేస్తున్నారనీ ప్రశ్నించారు. ఇక్కడ ప్రజలు ఆర్థిక పరిస్థితి,జిల్లా పరిస్థితి తెలిసిన ఆమె కేబినెట్ లో ఏం చేసారని అన్నారు.మంత్రి పదవి కాపాడుకోవడానికి, జిల్లా ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నరన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా లో రాబోవు మెడికల్ కాలేజీ ను ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.లేని పరిస్థితి లో మాతో వచ్చే అన్ని పార్టీల ను కలుపుకొని పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఎంపీపీ పద్మావతి, పలువురు సర్పంచులు, వైసిపి నాయకులు ఉన్నారు.

## ఎన్జీవో ఆడహాక్ కమిటీ కన్వీనర్‌గా రంగాచారి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఏపీ ఎన్జీవో సంఘం అడహక్ కమిటీ కన్వీనర్‌గా కామ్రేడ్ కె.రంగాచారి మరియు మెంబర్‌గా కామ్రేడ్ పైల ఈశ్వరరావు నియమితులయ్యారు. ఈ ఉత్తర్వులను ఏపీ జెఎసి చైర్మన్ మరియు ఏపీ ఎన్జీ జీవోరాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ ఏ విద్యాసాగర్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగినది. ఈ నియామకం పట్ల ఎన్జీవో సంఘ పాలకొండ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ లిల్లీపుష్పనాథం మరియు ఏపీ ఎన్జీ జీవో పాలకొండ కార్యవర్గం మరియు ఉద్యోగ ఉపాధ్యాయులు కార్మికులు పెద్దఎత్తున హర్షం వ్యక్తం చేసి వారి ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. నియామకానికి కారణమైన శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ఏపీ జెఏసి చైర్మన్ కామ్రేడ్ హనుమంతు సాయిరాంకి అలాగే ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చల్లా శ్రీనుకి మరియు పెన్షనర్లు జేఏసీ చైర్మన్ కామ్రేడ్ చౌదరి పురుషోత్తం నాయుడు ఇరువురు కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి సేవలో రావుపల్లి సేవకులు

**ప్రతి శనివారం ఆయా గ్రామాలనుంచి సేవకు వెళుతున్న సేవకులు : దేవస్థానం ఈఓ వి.వి.సూర్యనారాయణ వెల్లడి**





**గరుగుబిల్లి సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సేవ నిమిత్తం ప్రతి శనివారం ఆయా గ్రామాల నుంచి స్వామివారి సేవకు అధిక సంఖ్యలో తరలి వెలుతున్నారు. ఈ మేరకు తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం పిలుపుమేరకు గరుగుబిల్లి మండలం తో పాటు పరిసర మండలాల పరిధిలోని ఆయా గ్రామాల నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి సేవ నిమిత్తం ప్రతి శనివారం సేవకులు రావడం జరుగుతుందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వి.వి. సూర్యనారాయణ తెలిపారు. శనివారం మండల పరిధిలోని రావుపల్లి గ్రామము నుంచి స్వామివారి సేవ నిమిత్తం సేవకులు తరలి రావడం జరిగిందని పేర్కొన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సేవ నిమిత్తం రావుపల్లి గ్రామం నుంచి గెంబలి రమేష్, విమల, సరోజిని, అపర్ణ, రమణమ్మ, ఎల్లమ్మ, పద్మ, కుమారమ్మ, సుకన్య, సత్తెమ్మ, వెంకట లక్ష్మీ, జయలక్ష్మి,సంగాలమ్మ,నారాయణమ్మ, మంగమ్మ, తులసి, లక్ష్మీ తదితర సేవకులు పాల్గొన్నారు.

# చెరువుల ఆక్రమణలపై సమగ్ర సర్వే

### వాస్తవ విస్తీర్ణ కొలతలు వేసిన సర్వే బృందాలు



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్13, మేజర్ న్యూస్ :** నగరంలో చెరువుల ఆక్రమణలపై సమగ్ర సర్వే పూర్తయింది. చెరువుల పరిరక్షణలో భాగంగా సర్వే చేశారు. దీనికి సంబంధించి నగరంలో ఆరు చెరువుల వాస్తవ విస్తీర్ణ కొలతలు వేసేందుకు టౌన్ సర్వేయర్ రెడ్డి సింహాచలం ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సెక్రటరీలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దీనిపై నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఎప్పటి కప్పుడు పర్యవేక్షించారు. వాస్తవానికి ఎప్పుడో ఇరవై ఏళ్ల క్రితం జరిగిన చెరువుల ఆక్రమణలపై ఇప్పుడు సర్వే చేశారు. విజయనగరం పెద్ద చెరువు సర్వే నెంబర్ 1048/1లో ఆరు ఎకరాల విస్తీర్ణంలో ఆక్రమణలు జరగ్గా, ఆక్రమిత స్థలంలో 208 కట్టడాలు జరిగినట్లు గుర్తించారు. అలాగే సిఎం ఆర్ షాపింగ్ మాల్ ఎదురుగా పెద్ద చెరువు గట్టు 25 సెంట్లు వరకు ఆక్రమణకు గురైంది. గాజులరేగలో సర్వే నెంబర్ 100/11లో ఊరచెరువు 96 సెంట్లు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. కొత్తపేట శ్మశాన వాటికలో సర్వే నెంబర్ 34లో ఆరు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కిత్తన్న కోనేరులో తూర్పు, దక్షిణ దిక్కుల్లో ఎకరం 50 సెంట్లు ఆక్రమణకు గురైనట్లు సర్వే బృందాలు గుర్తించాయి. ధర్మపురి వల్లభ చెరువు సర్వే నెంబర్ 9/1లో రింగ్ రోడ్డు వరుణ్ మోటార్ పరిసర ప్రాంతాల్లో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువును ఆక్రమించుకుని కొంతమంది భవనాలను నిర్మించారు. అలాగే సర్వే నెంబర్ 8లో పది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బుచ్చన్నకోనేరులో ఏడు ఎకరాల వరకు ఆక్రమణకు గురైంది. ఉడా కాలనీలో సర్వే నెంబర్ 12 లో మూడున్నర ఎకరాల నరసన్నబందను ఆక్రమణదారులు శివాలయం నిర్మించారు. అలాగే ఇక్కడ పార్కును కూడా ఆక్రమించారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ నగరంలో చెరువులు కబ్జా కాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

# పలుపత్ర ద్రావణమే శ్రేయస్కరం

### – రసాయనాలకు దూరంగా ఉండాలి



**బాడంగి, సెప్టెంబర్ 13 (మేజర్ న్యూస్) :** రైతులు రసాయనాలపై ఆధారపడకుండా సహజ పద్ధతుల్లోనే పంటలను సాగు చేయాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్. వన్. పి. సూర్యలక్ష్మి సూచించారు. శనివారం ఆమె ఆధ్వర్యంలో బొబ్బిలి మండలం గొల్లపల్లి యూనిట్ శ్రీ దాడి తల్లి వివోలో రైతులతో కలిసి 200 లీటర్ల పలుపత్ర ద్రావణం సామూహికంగా తయారు చేశారు. ఈ సందర్భంగా ఐసిఆర్‌పి జి.సత్యవతి మాట్లాడుతూ "పలుపత్ర ద్రావణాలు అందుబాటులో ఉండగా రసాయనాల వాడకం అవసరం లేదు. రసాయనాలు లేని పంటలతో తయారైన ఆహారం తింటే ఆరోగ్యం బాగుంటుంది" అని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయ కషాయాల ప్రయోజనాలను వివరించి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఐసిఆర్‌పి వంజరపు రాదా స్థానిక రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సహజ వ్యవసాయ పద్ధతులపై ఆసక్తి చూపారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు



**చీపురుపల్లి సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** పట్టణంలోని హడ్కో కాలనీలో శ్రీ విరాట్ విశ్వకర్మ వారి జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మారోజు చక్రధర్, ప్రధాన కార్యదర్శి పట్నాన ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు సర్వసిద్ధి భాస్కరరావు, స్వర్ణకార సంఘ జిల్లా ఉపాధ్యక్షులు కొచ్చర్ల రామకృష్ణ తదితరులు చెప్పారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో విశ్వకర్మ జయంతోత్సవాలకు సంబంధించిన గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17 నుండి 22 వరకు నిర్వహించనున్న విశ్వకర్మ వారి జయంతి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని మండల విశ్వబ్రాహ్మణ సంఘం తరఫున పిలుపునిచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు టి.సత్యనారాయణ, ఎస్ సత్యనారాయణ పాల్గొన్నారు.

### మెట్టవలస గ్రామంలో డ్రోన్ సహాయంతో

# నానో యూరియా పిచికారి

### – పాల్గొన్న ఏఓ శ్యాం సుందర్



**బొబ్బిలి, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** మెట్టవలస గ్రామంలో డ్రోన్ సహాయంతో నానో యూరియా వరి పొలాలలో పిచికారి చేసే ప్రదర్శనను నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా ఏఓ మజ్జి శ్యాం సుందర్ మాట్లాడుతూ వరి పంటపై రెండో దఫా వేసే ఎరువు గుళికలు బదులు ఇప్పన యూరియాని ఎకరానికి అర లీటర్ చొప్పున డ్రోన్ సహాయంతో పిచికారి చేయడం జరిగినది. దీనివలన రెండవ దఫా వేసే గుళికల రూపంలో యూరియాని వాడకుండా స్ప్రే రూపంలో వాడుకొనుటవలన ఎటువంటి నష్టం లేకుండా యూరియా ఫలితాన్ని ఇస్తుందని రైతులకు వివరిస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్టవలస గ్రామ సర్పంచ్ మాధవరావు మరియు వ్యవసాయ సహాయకులు కర్రోతు రామారావు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## ప్రతి రైతుకు పంట నమోదు తప్పనిసరి

### – వ్యవసాయ అధికారిణి అనురాధ



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** రైతు సేవా కేంద్రం పరిధిలో ప్రతి రైతు తమ పంటను నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారిణి అనురాధ సూచించారు. మండలంలో పెదమానాపురం రైతు సేవా కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించి ప్రత్యామ్నాయంగా నానో యూరియా పిచికారి చేసుకోవాలని సూచించారు. యూరియా కొరతగా ఉందని పలువు రైతులు సమస్యను తెలపగా మరో వారం రోజుల్లో రెండో విడత వచ్చేలా ఇండెంట్ పెట్టాలని, అలాగే పంట నమోదు తప్పనిసరిగా చేపట్టాలని వి ఎవి వరలక్ష్మి కి సూచించారు. ఈ క్రాప్ చేసుకోవడం వలన క్రాప్ ఇన్సూరెన్స్, ప్రభుత్వం నుంచి వచ్చే పంట నష్టపరిహారం, అలాగే పండించే పంటను అమ్ముకోవడానికి వీలుంటుందని, క్షేత్రస్థాయిలో సిబ్బంది సహాయ సహకారంతో పంట సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు గాడి అప్పలనాయుడు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వజన ఆసుపత్రి రోడ్డు అభివృద్ధికి చర్యలు

### – నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య

**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 13: మేజర్ న్యూస్ :** నగరంలో జిల్లా సర్వజన ఆసుపత్రి నుంచి ఉడా కాలనీ జంక్షన్ (చేపల మార్కెట్) వరకు వెళ్లే రోడ్డులో నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఐవి రమణమూర్తి శనివారం ఉదయం పర్యటించారు. ఈ రోడ్డులో ఇరువైపులా ఆక్రమణలను తొలగించారు. ప్రతిరోజూ జిల్లా సర్వజన ఆసుపత్రికి వేలాది మంది రోగులు వస్తుం టారు. ప్రతి నిత్యం ఈ రహదారి రద్దీగా ఉంటుంది. 80 అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ రోడ్డు ఆక్రమణదారులతో కుంచించుకు పోయింది. ఈ నేపథ్యంలో రోగులు, ఉద్యో గులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య ఈ రోడ్డును అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం, ఆటంకం కలుగుతున్న ఆక్రమణలను తొలగించేందుకు పూనుకు న్నారు. రాకపోకలు సాగించే దుకు రోడ్డు, కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.



# 17న ఆటో, మేజిక్ డ్రైవర్ల జిల్లా బంద్




**చీపురుపల్లి సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** ఆటో, మేజిక్ క్యాబ్ డ్రైవర్ల ఆధ్వర్యంలో 17న నిర్వహించే జిల్లా బంద్ ను విజయవంతం చెయ్యాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. పట్టణంలోని ఆటో స్టాండ్ వద్ద ఆటో కార్మికులతో నిరసన ర్యాలీ శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కారణంగా రోడ్డున పడ్డ ఆటో కార్మికులను కూటమి ప్రభుత్వం రూ.25 వేలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు సౌకర్యం కారణంగా రోడ్డున పడ్డ ఆటో, టాటా మేజిక్ క్యాబ్ డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 21, ఈ చలానాల రద్దు, ఆర్టీవో వేధింపులు, ప్రైవేట్ ఫిట్నెస్ సెంటర్ల రద్దు తదితర అంశాల పై జిల్లా వ్యాప్తంగా ఈ నెల 17న ఆటో కార్మికుల ధర్నాకు పిలిపిచ్చామని ఈ సందర్భంగా సంఘ నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎ.గౌరనాయుడు, జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు ఎన్ అప్పలరాజు రెడ్డి, కార్యదర్శి రెడ్డి నారాయణరావు, జగదీష్, గరివిడి, చీపురుపల్లి ఆటో సంఘ అధ్యక్షులు మాదుగుల రమణ, రాజాం స్టాండు నాయకులు రామకృష్ణ, మండల రమణ, చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, రాజాం, లావేరు స్టాండ్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# బంకుల్లో పెట్రోల్ కల్తీ జరుగుతున్నా పట్టించుకోరేం

## పరిశీలనకు వచ్చిన సేల్స్ మేనేజర్‌తో వాగ్వాదానికి దిగిన వాహన చోదకులు : అధికారుల వైఖరిపై మండిపాటు




**భోగాపురం, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** భోగాపురం మండల కేంద్రంలో ఓ బంకులో జరిగిన పెట్రోల్ కల్తీపై వాహన చోదకుల మండిపాటుతో అక్కడికి విచ్చేసిన అధికారులు సైతం నోరు మెదపలేని పరిస్థితి ఏర్పడింది. చోధకులు అడుగుతున్న ప్రశ్నలకు బిపిసిఎల్ సేల్స్ మేనేజర్ అన్విత నిశ్శబ్దమైన పరిస్థితి ఎదురైంది. బంకు ప్రారంభం నుంచి ఇక్కడ జరుగుతున్న కల్తీ అవినీతిని ఏ అధికారి కూడా పరిష్కరించక పోవడంపై "ఛీ" అంటూ ఛీదరించి వెనుదిరిగారు. హైవేలో అత్యధిక సేల్స్ జరుగుతున్న ఇలాంటి బంకులో ఇంతటి అవినీతిని బట్టబయలు చేయని అధికారులు మాకెందుకంటూ తేల్చి చెప్పారు. ఒకరు ఇద్దరుతోనే కాకుండా అనేకమంది బాధితులు ఈ బంకులో ఆయిల్ కొట్టించుకొని మోసపోయారని గుర్తు చేశారు. అక్కడికి వచ్చిన ఒక ఉపాధ్యాయుడు సైతం తన ఆవేదనను వెలబుచ్చుకొని అధికారుల ముందు గగ్గోలు పెట్టారు. తమకు వేరే దిక్కు లేక ఇక్కడికి వస్తున్నామే తప్ప ఒక లిమిటెడ్ కంపెనీ అయి ఉండి మా వాహనాలతో ఆటలాడుకుంటున్నారంటూ మండిపడ్డారు.

జనసేన పార్టీ నాయకులైన బొల్లు త్రినాథ్ మాతా నవీన్ సంఘటన స్థలానికి విచ్చేసి సేల్స్ మేనేజర్ తో స్పష్టంగా ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. ఎప్పటికప్పుడు మీరు బంకులను చెక్ చేసి ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని, ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరోసారి ఇలా జరిగితే గ్రామమంతా కలసి బంకును మూయించేం దుకు వెనుకాడేదే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలా జరగదని చెబుతూ సుమారు మూడు గంటల పాటు బంకులో ఉన్న లోటుపాట్లను పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు రమణమ్మ, సీఎస్డిటి మురళి, ఆర్ఐ హరి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సుపథ 22వ వార్షికోత్సవం

## – సుపథ ప్రతిభా పరీక్షల్లో అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు




**లక్క వరపు కోట, సెప్టెంబర్13 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రం లోని సుపథ ఆశ్రమం లో శనివారం పరమ గురువు, సంఘ సంస్కర్త కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్యులు (మాస్టర్ ఇ.కె.)గారి శతజయంతోత్సవాల సందర్భంగా లక్కవరపుకోట 'సుపథ' ప్రాంగణంలో22వ వర్షకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రతిబా పరీక్షలలో ఎల్.కోట వేపాడ మండలాలకు చెందిన 29 పాఠశాలల నుంచి 573 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిగా స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొని సుపథ ఆశ్రమం చేస్తున్న సేవలను కొనియాడారు శ్రీ హరి శర్మను సుపథబృందంను అభినందించారు.

ఈ సందర్భంగా సుపథ వ్యవస్థాపకులు ఆచార్య యూవిఏఎన్ రాజు మాస్టర్ పాల్గొని సుపథ ఆశ్రమ స్థాపన యొక్క లక్ష్యం పై మాట్లాడారు విద్యార్థి దశ నుండి మాతృభాషాభివృద్ధి, భారతీయ సంస్కృతి సంస్కార, మానవత విలు వలు పెంపొందించుటకు సుపథ ఆశ్రమం ద్వారా తమ వంతు ప్రయత్నం జరుగుతుంది అని మాతృభాష, సంస్కృతి సంప్రదాయాలు, నైతిక విలువలు నేర్పుట వలన మన జీవితాలకు, సంఘమునకు జరిగే ప్రయోజనాలు, వాటి ఆవశ్యకతను వివరించారు. ఇటువంటి ఉన్నతమైన విలువలను విద్యార్థులకు నేర్పుతున్న ఉపాధ్యాయులను, ఆ దిశలో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను రాజు మాస్టర్ అభినందించారు.

అలాగే ఎంఈఓ కూర్మారావు ఇతర అతిథులు సమాజ హితం కోసం విద్యార్థుల బాగుకోసం సుపథ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న మంచి కార్యక్రమాలను కొనియాడారు. స్థానిక సుపథ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించగా ఇందులో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిలలో శ్లోక పఠనం, పద్య పఠనం, గేయ పఠనం, వ్యాసరచన, శ్రీమద్రామాయణం క్విజ్, తెలుగు తెలుసుకుందాం మొదలగు పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఉపాధ్యాయులు పతివాడ సతీష్ కుమార్ పెంటపల్లి వాసు వెంకారావు ముమ్మన రమణ గురుబృందం సభ్యులు పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా ఎన్నికల వ్యూహంతో ముందుకెళ్లాలి

## – నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులతో విస్తృతస్థాయి సమావేశం – కీలక అంశాలను వెల్లడించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి




**భోగాపురం, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** రానున్న స్థానిక ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని, గ్రామస్థాయిలో జనసేన పార్టీ బలాన్ని పెంచాలని నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. భోగాపురం మండలం ముంజేరు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. మరో నాలుగైదు నెలల్లో జరగనున్న స్థానిక ఎన్నికలకు సంబంధించి ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పార్టీ బలోపేతం కావడానికి క్రింది స్థాయి నుంచి క్యాడర్ తో ఎప్పటికప్పుడు కలుస్తూ వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. నాయకత్వం అనేది ఖచ్చితంగా న్యాయబద్ధంగా ఉండాలని, అటువంటి వారికి ఇప్పుడు గుర్తింపు ఉంటుందని గుర్తు చేశారు. స్వలాభం కోసం చేసే నాయకత్వం వద్దని మనకు మనంగా మార్చుకుంటూ పార్టీని, పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### దొంగతనాలకు పాల్పడిన

# నేరస్తులను అరెస్టు చేసిన పోలీసులు



**పూసపాటిరేగ, సెప్టెంబరు 13, మేజర్ న్యూస్ :** మండలంలోని కనిమెల్ల గ్రామంలో మొన్న గుడిని దోపిడీ చేసి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వారిని కామవరం జంక్షన్ వద్ద పట్టుకొని అరెస్టు చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా వీరు కోనాడ, ప్యారాపురం గ్రామాలకు చెందిన ట్రాన్స్ఫార్మర్ల లో ఉన్న కాపర్ ను దొంగతనాలకు పాల్పడిన విషయాన్ని నేరస్తులు నేరాన్ని అంగీకరించడంతో వారి నుంచి విలువైన కాపర్ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై స్పష్టం చేశారు. నేరస్తులను అరెస్టు చేసి కోర్టు రిమాండ్ తరలిస్తున్నట్లు ఈ సందర్భంగా ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.

# విజయనగరం నూతన కలెక్టర్‌కు ఎంపీడీవో సంఘం స్వాగతం



**బాడంగి, సెప్టెంబర్ 13 (మేజర్ న్యూస్) :** ఉమ్మడి విజయనగరం జిల్లా ఎంపీడీవో సంఘం అధ్యక్షులు, బాడంగి ఎంపీడీవో ఎస్.రామకృష్ణ శనివారం నూతన విజయనగరం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రామ సుందర్ రెడ్డి ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సంఘం తరఫున ఆయనకు హృదయపూర్వక స్వాగతం తెలియజేశారు. రామసుందర్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ, ఎంపీడీవో సంఘం తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఎస్. రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లాలో గల పలువురు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# బొబ్బిలి మాజీ సైనికుల సమావేశం



**బొబ్బిలి, సెప్టెంబర్ 13: మేజర్ న్యూస్ :** మాజీ సైనికులు ఎప్పుడూ ఐక్యతతో, సమిష్టిగా ఉండాలని, తమ హక్కుల సాధన కోసం ఏకబిగిన కృషి చేయాలని వీర బొబ్బిలి మాజీ సైనిక సంక్షేమ సంఘ గౌరవ అధ్యక్షులు మరడ అప్పారావు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం పాత బొబ్బిలి పెట్రోల్ బంక్ వద్ద జరిగిన మాజీ సైనికుల సంఘ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ సైనికులు, దేశ సేవలో తమ యౌవనాన్ని అర్పించి రిటైర్ అయిన తర్వాత సమాజంలో తగిన గుర్తింపు, ప్రభుత్వ ప్రయోజనాలు అందుకోవడం తమ హక్కు అని, దానికోసం ఒకే వేదికగా పోరాడాలని స్పష్టం చేశారు. మాజీ సైనికుల సమస్యల పరిష్కారంలో స్థానిక ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తున్నారని పేర్కొంటూ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ భవన నిర్మాణం, పెన్షన్ సమస్యలు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, కుటుంబ సభ్యుల సంక్షేమం వంటి పలు అంశాలపై చర్చ జరిగింది. ఐక్యంగా ముందుకు సాగితేనే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ సైనికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మరడ అప్పారావు, అధ్యక్షులు బొమ్మనేని తిరుపతిరావు, చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఉపాధ్యక్షులు ఆర్. వెంకట నాయుడు, సెక్రటరీ తెంటు సత్యరావు, కన్వీనర్ సబ్బన సతీష్ కుమార్, ట్రెజరర్ ఆర్.సి.రావు, జాయింట్ సెక్రెటరీ కొల్లి జగన్నాథం, ఆర్గనైజర్ పురుషోత్తం, పుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# క్వారీ అనుమతులు రద్దు చేయించండి

## – కాలుష్యం, భారీ శబ్దాల వల్ల అనేక ఇబ్బందులు పడుతాం

## – ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు విన్నవించిన హెచ్. కారాడవలస గ్రామస్తులు





**పార్వతీపురం, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** పెదబొండపల్లి రెవిన్యూ మా గ్రామం పక్కనే ఉన్న ఎలుగులమెట్టపై క్వారీ తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని పార్వతీపురం మండలం హెచ్. కారాడవలస గ్రామస్తులు కోరారు. శనివారం పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్రను గ్రామస్తులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

క్వారీ ఏర్పాటు జరిగితే భవిష్యత్తులో జరగబోయే నష్టాన్ని, ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించారు. క్వారీ తవ్వకాల వల్ల పంట భూములు, సమీప చెరువులు కలుషితమవుతాయని అన్నారు. పెద్దపెద్ద శబ్దాల వల్ల ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయని అన్నారు. వెంటనే క్వారీ తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు నిలుపుదల చేయించాలని కోరారు.

స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ క్వారీ తవ్వకాల అనుమతులు రద్దుపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ప్రజల అభిప్రాయం లేకుండా ఎటువంటి తవ్వకాలు చేయకూడదని, అలా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. ఎమ్మెల్యే స్పందనపై కారాడవలస గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఈనెల 15 నుండి గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

### – జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో టీకాలు కార్యక్రమం – పశు వైద్యాధికారులు డాక్టర్ ఎస్.సురేష్ కుమార్, డా.అలజంగి స్రవంతిలు



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** జాతీయ పశువ్యాధి నియం త్రణ పథకం కింద ఈనెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు మండల పరిధిలోని ఆయా గ్రామాల లో పశు వులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయడం జరుగు తుందని ఉల్లిభద్ర పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ నాగూరు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అలజంగి స్రవంతిలు తెలి పారు. ఈమేరకు శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమని ఈమేరకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలను రైతులు విధిగా పశువులకు వేయిం చాలని కోరారు. గాలికుంటు వ్యాధి సోకిన పశు వులకు తీవ్ర జ్వరము మరియు నీరసము నోటి నుండి చొంగ వస్తుందన్నారు. గాలికుంటు వ్యాధి సోకిన పాడి పశు వుల నుండి పాడి ఉత్పత్తి తగ్గిపోతుందన్నారు.

దీనివల్ల రైతులకు ఆర్థిక నష్టం ఉంటుందన్నారు. పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయ డం వల్ల పాడి పశువుల్లో వ్యాధి ఆశించకుండా ఉంటుందన్నారు. దూడల్లో మరణాలను నివారించి ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగ పడుతుందని డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ డాక్టర్ అలజంగి స్రవంతిలు చెప్పారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ముందుగా నిర్ణయించిన తేదీల ప్రకారం పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పశువులకు టీకాలను వేయడం జరుగుతుందని డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ స్రవంతిలు వెల్లడించారు.

# సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి : జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి





**పార్వతీపురం, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడి పరిసరాలను, వార్డులను పరిశీలించి వైద్యాధికారులకు పలు సూచనలు, మార్గదర్శకాలను జారీ చేశారు. ఆసుపత్రి పరిసరాలు ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలోని రోగులు, బాలింతలతో మాట్లాడిన కలెక్టర్ వైద్య సేవలు, ఉచిత మందుల పంపిణీ, సమస్యలపై ఆరా తీశారు. కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రి వార్డులను తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. రోగులతో పాటు సహాయకులకు కూడా భోజనం ఏర్పాటుచేయాలని, ఇందుకు ఆసుపత్రిలోనే ఒక క్యాంటీన్ పెట్టేలా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పడకలతో పాటు అదనపు పడకలను పెంచడానికి, పెండింగులో ఉన్న పనులను పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ పనులు నిర్ణీత సమయానికి ముందే పూర్తిచేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్ సిజేరియన్ల సంఖ్యను తగ్గించి, సాధారణ ప్రసవాల సంఖ్య పెరగాలని సూచించారు. సిజేరియన్ రేటు ఎక్కువగా ఉన్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని డీసీహెచ్ఎస్, డిఎంహెచ్ఓలను కలెక్టర్ ఆదేశించారు. ప్రసవాలకు ముందు, తదుపరి రక్తహీనత సమస్యలు ఉండరాదని తేల్చిచెప్పారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అందుకు తగిన విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతకుముందు షెడ్యూలు కులాల సంక్షేమ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడి విద్యార్థినులతో ముచ్చటించి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, విద్యను అందించాలని ఆదేశించారు. ఎల్లవేళల వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వారికి రక్తహీనత లేకుండా చూడాలని అన్నారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంగా ఉండేలా పర్యవేక్షిస్తూ ఉండాలని వసతి గృహ సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు, డీసీహెచ్ఎస్ నాగభూషణరావు, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డా. ఎం. వినోద్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా

# కలిసిన వైద్యారోగ్యశాఖ అధికారులు



**పార్వతీపురం,సెప్టెంబర్13, మేజర్ న్యూస్ :** నూతనంగా విధుల్లో చేరిన పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకరరెడ్డి ని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు, డిసిహెచ్ఎస్ డా. జి.నాగ భూషణరావు ఇతర వైద్యశాఖ అధికారులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ప్రోగ్రాం అధికారులు వారు నిర్వర్తిస్తున్న విధి నిర్వహణల గురించి డిఎంహెచ్ఓ వివరించారు. జిల్లాలో ఎక్కడా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. డిఐఓ డా.విజయమోహన్,ప్రోగ్రాం అధికారులు డా.జగన్ మోహన్,డా.రఘు, డా.వినోద్,డిఎంఓ మణి, సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

# మద్యం మత్తులో గొంతు కోసుకొని మృతి చెందిన యువకుడు

## – ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 13(మేజర్ న్యూస్) :** మద్యం మత్తులో తన పీకను తానే కోసు కుని యువకుడు మృతి చెందిన సంఘటన గుమ్మ లక్ష్మీపురం ఏజెన్సీలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. మండలంలోని తాడికొండ పంచాయతీ,ఎగువ తాడికొండ గ్రామానికి చెందిన తోయక చంద్ర శేఖర్ (32) తన ఇంటి వద్ద శుక్రవారం రాత్రి పూటుగా మద్యం సేవించాడు. మద్యం మత్తులో ఉన్న వ్యక్తి ఇంటి వద్ద ఉన్న కత్తిని తీసుకుని పీకను కోసుకోవడంతో తీవ్రంగా రక్తస్రావం అయింది. దీనిని గమనించిన బంధువులు పెద్దఖర్జ గ్రామంలో ఉన్న తన అక్కకు సమాచారం ఇచ్చారు. ఎగువ తాడికొండ గ్రామానికి వచ్చి వైద్యం కోసం భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడు చంద్రశేఖర్ పుట్టిన నుంచి మూగవాడు. మరోవైపు మతిస్థిమితం కూడా సరిగ్గా ఉండడం లేదని బంధువులు తెలిపారు. తల్లిదండ్రులు చిన్నప్పుడే మృతి చెందారు. మృతుడు చంద్రశేఖరకు ఇద్దరు అక్కలు, ఇద్దరు అన్నదమ్ములు ఉన్నారు.

# బాలికలకు చట్టలపై అవగహన ఉండాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల ప్రకారం శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్ అంకిత సురానా సూచనల ప్రకారం శనివారం పట్టణంలో పోస్ట్ మాట్రిక్ ఎస్టీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకి సెల్ఫ్ డిఫెన్స్,శక్తి యాప్ డౌన్లోడ్ అండ్ రిజిస్ట్రేషన్ మరియు శక్తి యాప్ అందులో ఉండే 11 ఫ్యూచర్స్ యూజెస్ మరియు శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 112, మహిళలు రక్షణ చట్టం, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్ 1930, డ్రగ్స్ 1972, ఈగల్, బాల్య వివాహం మొదలైన వాటి గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన మహిళల రక్షణ కోసం శక్తి యాప్ మార్చ్ 13 లాంచ్ చేయడమైనది ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో తెలియజేస్తూ ఈ కార్యక్రమం ను శక్తి బృందం మహిళా ఏఎస్ఐ జి.ఝాన్సీబాయ్,లిమహిళా హెడ్ కానిస్టేబుల్ సి. హెచ్.ప్రకృతంబా, మహిళా కానిస్టేబుల్ బి.శోభారాణి, కానిస్టేబుల్ ఎ.రాము పాల్గొన్నారు.

# ఈ15వ తేదీతో ఓపెన్ టెన్త్, ఇంటర్ ఫీజు గడువు పూర్తి

### సమన్వయకర్త శ్రీనువాసరావు నాయుడు వెల్లడి

### పాల్గొన్న పక్కి సదాశివరావు, పెద్దింటి శ్రీధర్, చిగురువలస లీలా ప్రసాద్



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవతరగతి మరియు ఇంటర్మీ డియట్ లో చేరేందుకు అపరాధ రుసుముతో ఈనెల 15వ తేదీలోగా ఫీజు చెల్లించాల్సి ఉందని మండల సార్వత్రిక విద్యాపీఠం సమన్వయకర్త పెదిరెడ్డి శ్రీనివాసరావు నాయుడు తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ సాయి నికేతన్ హైస్కూల్లో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం పదవతరగతి, ఇంటర్మీ డియట్‌లో చేరేందుకు అపరాధ రుసుముతో ఫీజు చెల్లించేం దుకు ప్రభుత్వం గడువు పెంచడం జరిగిం దని పేర్కొ న్నారు. వ్యాపార రంగాల్లో ఉన్నవారికి, ఉద్యోగులకు ప్రజా ప్రతినిధులకు వివిధ సంఘాల సభ్యులకు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి ఇంటర్ మీడియట్ కోర్సుల్లో చేరేందుకు సువర్ణ అవకాశ మని పేర్కొన్నారు. ఈసమావేశంలో శ్రీ సాయినికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ పక్కి సదాశివరావు (సదామా స్టారు), పెద్దింటి శ్రీధర్, చిగురువలస లీలాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రొంపిల్లి ఉదయ్ కిరణ్‌లు ఉన్నారు.

# నాగూరులో పారిశుధ్యం మెరుగుకు చర్యలు

### సర్పంచ్ కేతిరెడ్డి శిరీష ఆధ్వర్యంలో పూడికలు తొలగింపు

### పెద్ద ఎత్తున జెసిబితో పూడిక తీత పనులు...సర్పంచ్ కేతిరెడ్డి శిరీష

### వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం మెరుగుకు చర్యలు...సర్పంచ్ శిరీష



గరుగుబిల్లి, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్: ప్రస్తుత సీజన్ లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా మండల పరిధిలోని నాగూరు గ్రామ పంచాయతీలో పెద్ద ఎత్తున పారి శుధ్యం పనులు చేపడుతున్నారు. ఈమేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష, సర్పంచ్ ప్రతినిధి కేతిరెడ్డి అచ్యుతరావుల ఆధ్వర్యంలో పారిశుధ్యం మెరుగు పరిచే పనులు జరుగుతున్నాయి. గ్రామంలో ప్రస్తుత సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా జెసిబి యంత్రంతో కాలువల్లో పూడికలు తొలగించడంతోపాటు గ్రామ శివారున రహదారికి ఇరువైపులా వున్న తుప్పలు, డొంకలు తొలగించడంతో పాటు కాలువల్లో ఎక్కడ మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతోందని గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కేతిరెడ్డి శిరీష,పంచా యతీ కార్యదర్శి ఆర్ సంధ్యలు వెల్లడించారు.

గ్రామంలోని ఆయా వీధులలోని పక్కా కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా పూడికలు తొలగించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఈమేరకు గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొలగించిన అనంతరం ట్రాక్టర్లతో గ్రామ శివారు తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత సీజన్‌లో గ్రామ పంచాయతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేందు కు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడిక లు తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొ న్నారు. అదే విధంగా గ్రామ పంచా యతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పూడికలు తొలగించిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్, ఫినాయిల్ వేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో మంచినీటి బోరు బావులు, రక్షిత మంచినీటి పథకాల సమీపంలో నీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపంలోని కాలువలోకి మళ్లించడం జరిగిందని సర్పంచ్ కేతిరెడ్డి శిరీష, కార్య దర్శి ఆర్ సంధ్యలు తెలిపారు.

# నూతన కలెక్టర్‌ను మర్యాద పూర్వ కంగా కలిసిన డిఆర్‌డిఏ పిడి

### నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన పిడి సుధారాణి



**గరుగుబిల్లి/పార్వతీపురం, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా నూతన కలెక్టర్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించిన ఎన్.ప్రభా కరరెడ్డిని జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ (డిఆర్‌డిఏ)ఎం సుధారాణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు పార్వతిపురం మన్యం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ ప్రభాకరరెడ్డికి పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ) ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్వతీ పురం మన్యం జిల్లాలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అమలు చేస్తున్న కార్య క్రమాల గురించి నూతన కలెక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డికి వివరించారు. అదే విధంగా మహిళా సంఘాల సభ్యు లను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్న ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా బ్యాంకుల ద్వారా పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేయడం జరుగు తుందని తెలియజేశారు. వెలుగు ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు పెద్ద ఎత్తున స్త్రీనిధి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని నూతన కలెక్టర్ ప్రభాకర్ రెడ్డికి డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సుధారాణి తెలియజేశారు.

# తోటపల్లి కృషి వినాయక కోవెల అభివృద్ధికి నూతన కమిటీ ఏర్పాటు

- జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు - 9 మంది మహిళలతో నూతన కమిటీ ఏర్పాటు

- నూతన కమిటీ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి...డాక్టర్ డొల్లు పారినాయుడు



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో గడిచిన ఆరేళ్ల క్రితం 35 అడుగుల ఎత్తులో నిర్మించిన కృషి వినాయక కోవెల అభివృద్ధి కోసం నూతనంగా తొమ్మిది మంది మహిళలతో శనివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈమేరకు ఛైర్మన్‌గా తామాడ సరళ, వైస్ ఛైర్మన్ మార్కొండ పద్మ ,కార్యదర్శిగా కలుపూరు జ్యోతి, సహాయ కార్య దర్శిగా తోట కుమారిని ఎన్నుకున్నా రు. అదే విధంగా కోశాధికారిగా పెద పెంకి ఉమామహేశ్వరి, డైరెక్టర్ లుగా ఎం.నాగమణి, కె.కల్యాణి, పి.సుమతి, ఎం.దేవి, వి.భవానీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీతో కృషి వినాయక దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ డొల్లు పారినాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత రెవెన్యూ పరిశీలకులు మార్కొండ వాసుదేవరావు, గ్రామ పెద్దలు మార్కొండ పకీరునాయుడు, తామాడ దుర్గారావు,ఆవాల కన్న య్య తదితరులు పాల్గొన్నారు.

అనంతరం కృషి వినాయక దేవా లయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పారినాయుడు ఆధ్వర్యంలో నూత న అధ్యక్షులు తామాడ సరళ అధ్య క్షతన సమావేశం ఏర్పాటు చేశారు. నూతన అధ్యక్షులు తామాడ సరళ మాట్లాడుతూ తిరుపతికి సమీపంలో గల కాణిపాకం వినాయక స్వామిలా తోటపల్లి లో చిన తిరుపతిగా పేరు గాంచిన వెంకటేశ్వర స్వామి ఆల యం సమీపంలో ఉన్న 35 అడుగుల వినాయక స్వామి ఆలయంను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని తీర్మా నం చేశారు.

# సోషల్ సైన్స్‌తోనే సమాజం అభివృద్ధి

### - అందుకనుగునంగా జెవివి కృషి అభినందనీయం

### - ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్





**విజయనగరం, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** సోషల్ సైన్స్‌తోనే సమాజం అభివృద్ధి చెందుతుందనీ, అందుకనుగునంగా జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి చేయడం అభినందనీయమని ప్రముఖ రాజకీయ, సామాజిక విశ్లేషకులు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ అన్నారు. నేటి పరిస్థితుల్లో సమాజంలో శాస్త్ర విజ్ఞానం మిళితం కావాల్సిన అవసరం ఉందన్నారు. విజయనగరం రెండు రోజులపాటు నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక 18వ రాష్ట్ర మహాసభలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వైద్యులు, ఉపాధ్యాయులు, ఇంజినీర్లు, జర్నలిస్టులు తదితర రంగాలకు చెందిన మేధావులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. నేటి సమాజంలో శాస్త్రీయ భావజాలం అవసరంపై ఎక్కువ మంది చర్చించారు. ఈ మహాసభకు ప్రధాన వక్తగా హాజరైన నాగేశ్వర్ మాట్లాడుతూ ఓవైపు శాస్త్ర విజ్ఞాన ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ, అదే స్థాయిలో మూఢ నమ్మకాలు, విశ్వాసాలు పెరిగిపోతున్నాయనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ శాస్త్ర విజ్ఞాన ఫలితాలు సాధారణ ప్రజానీకానికి అందకపోవడమే ఇందుకు కారణమన్నారు. రకరకాల శక్తులు మూఢనమ్మకాలను, అంధవిశ్వాసాలను ఉద్దేశపూర్వకంగా వ్యాపిస్తున్నాయన్నారు. ప్రజల జీవితాల్లో మార్పుకోసం కాకండా లాభాల కోసం, కొందరి ప్రయోజనాల కోసం, యుద్ధాల కోసం శాస్త్ర విజ్ఞానన్ని ఉపయోగిస్తున్నారనీ విమర్శించారు. సగటు మనిషి మతం మత్తులో ముంచేవారు కూడా ఎక్కువయ్యారని అన్నారు. అంతమాత్రాన మతాలను వ్యతిరేకించాల్సిన అవసరం లేదన్నారు. మతం పేరుతో శాస్త్రీయ విజ్ఞానం, ఆలోచనలు, అభ్యుదయ భావజాలాంకి ఆటకంగావున్న పరిస్థితులను ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. మహాసభల ప్రారంభ సూచికగా జెవివి జెండాను నారు సింహాద్రినాయుడు, అభ్యుదయ కవి, రచయిత గంటేడ గౌరునాయుడు, జాతీయ జెండాను ప్రముఖ వయోలిన్ విధ్వాంసులు ద్వారం దుర్గాప్రసాద్‌రావు ఆవిష్కరించారు.

# జాతీయ లోక్ ఆదాలత్‌లో 1451 కేసులు పరిష్కారం : సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీ కుమారి



**బొబ్బిలి, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** బొబ్బిలి కోర్టులో పెండింగ్ ఉన్న వివిధ కేసులు సత్వర పరిష్కారానికి జాతీయ లోక్ ఆదాలత్ లో రాజీవ్ మార్గం ద్వారా కేసులను పరిష్కారం చేసుకుంటే విలువైన డబ్బుతో పాటు సమయం ఆదావుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవా కమిటీ ఛైర్మన్ బి.హెచ్.వి.లక్ష్మి కుమారి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవా కమిటీ ఛైర్మన్ బీహెచ్ వి లక్ష్మి కుమారి, ప్యానల్ న్యాయవాది సిహెచ్ ఎల్ వి ప్రసన్నకుమార్ ఒక బెంచిగాను, జూనియర్ సివిల్ జడ్జి హేమా స్రవంతి న్యాయవాది ఆర్‌విబిఎల్ ప్రసాద్ మరో బెంచిగాను, ఏర్పడి సివిల్ కేసులు నాలుగు, సివిల్ టైటిల్ ఒకటి, క్రిమినల్ కేసులు ఐపిసి 39 కేసులు, చెక్ బౌన్స్ మూడు కేసులు, ఏపీలో ఏడు, మనోవర్తి కేసు ఒకటి, డివిసి రెండు కేసులు, ఎక్సైజ్ కేసులు ఐదు, కోర్టులో పెండింగ్ కేసులు 56, ఫ్రీల్ ఎడ్యుకేషన్ కేసు ఒకటి, బ్యాంకు బకాయి కేసుల 5, ఇతర కేసులు 89, ఎఫ్ టి సి 1301 ఒక కేసులు , మొత్తం కేసులు 1451 కేసులు పరిష్కారం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఉప అధ్యక్షులు రుంకాన ప్రసాద్, కార్యదర్శి బివిఎస్‌ఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీగా ఎ.ఆర్.దామోదర్

**- ఎస్పీ వకుల్ జిందాల్‌కు గుంటూరు బదిలీ**





**విజయనగరం, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ వకుల్ జిందాల్‌కు గుంటూరు బదిలీ అయింది. ఈయన స్థానంలో గతంలో జిల్లాలో పని చేసిన ఎ.ఆర్.దామోదర్‌ను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం దామోదర్ ప్రకాశం జిల్లా ఎస్పీ గా పనిచేస్తూ బదిలీపై వస్తున్నారు. గతంలో 2019 ఎన్నికల సమయంలో జిల్లాలో బాధ్యతలు నిర్వహించారు. ఇదిలాఉండగా ఇంతవరకు పనిచేసిన వకుల్ జిందాల్ జిల్లాలో సుమారు 14 నెలలు పని చేశారు. నేర నియంత్రనకు కృషి చేశారు. ప్రజల్లో, ఉద్యోగుల్లో మంచి అధికారిగా గుర్తు చేసుకున్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు**

## ఎమ్మెల్యే అభినందనలు



**పార్వతీపురం, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తెర్లి రవి కుమారును పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర అభినందించారు. ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయలుగా ఎంపికైన వారికి అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్న విషయం తెలిసిందే. పురస్కారం అందుకున్న గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ తెర్లి రవికుమార్ శనివారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా ఆయన టిడిపి కార్యాలయంలో కలుసుకున్నారు. అందుకున్న పురస్కారాలను ఎమ్మెల్యేకు చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తమ సేవలు అందించిన ప్రతి ఉద్యోగిని ప్రభుత్వం గుర్తిస్తుందని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## నూతన కలెక్టర్‌కు వేద ఆశీర్వచనంతో ఆహ్వానం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులైన ఎన్.ప్రభాకర్ రెడ్డిని, దేవదాయ-ధర్మదాయ శాఖ నుండి కలెక్టర్ కార్యాలయంనకు ఆహ్వానం పలుకుతూ కార్యాలయంలో వేద ఆశీర్వచనం చేసి దేవాలయం ప్రసాదంను శ్రీ కోట దుర్గ అమ్మవారి ఆలయం కార్యనిర్వహణధికారి వి.వి.సూర్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ అందించారు.

## జిల్లా కలెక్టర్‌కి టిడిపి నేతలు శుభాకాంక్షలు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా కలెక్టర్‌గా శనివారం బాధ్యతలు చేపట్టిన ఎస్ రామ సుందర్ రెడ్డికి టిడిపి నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఏపి మార్కెఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగార్రాజు, విశాఖ నార్త్ నియోజకవర్గం పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, టిడిపి నెల్లిమర్ల మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి గేదెల రాజారావు కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువ కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మిక ప్రదర్శనతో ఎరుపెక్కిన పాలకొండ

**- ఉత్సాహంతో హోరెత్తిన కార్మిక లోకం - మోడీ బాబు విధానాలు మార్చుకోవాలి - సిహెచ్ నర్సింగరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్చరిక**





**పాలకొండ, మేజర్ న్యూస్ :** దేశంలో, రాష్ట్రంలో నిరంకుశ విధానాలు మోడీ చంద్రబాబు అనుసరిస్తున్నాయని దానిని మార్చకుంటే కార్మిక ఉద్యమాలు మరింత ఉధృతమవుతాయని సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిఐటియు పార్వతపురం మన్యం జిల్లా 11వ మహాసభలు సందర్భంగా శనివారం పెద్ద ఎత్తున కార్మిక ప్రదర్శన చేపట్టారు. తొలుత శ్రీ కనకదుర్గ గుడి సెంటర్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ప్రదర్శన, అనంతరం కామ్రేడ్ వీజీకే మూర్తి ప్రాంగణం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాలా రమణారావు అధ్యక్షన జరిగిన సభలో నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల వేతనాలు పెంచకుండా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిలోనే నిర్వహిస్తుందని ఇది చాలా అన్యాయమని మండిపడ్డారు. ప్రభుత్వాలు యజమానుల తొత్తుగా వ్యవహరిస్తూ కార్మికుల జీవన ఉపాధి పై దెబ్బ కొడుతున్నారని దీనిని సిఐటియు తీవ్రంగా ప్రతిఘటిస్తుందని అన్నారు. రాష్ట్రంలో మూడు లక్షలకు పైగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని వీళ్లను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, ఆటో కార్మికులను కార్మికులగా గుర్తించి భరోసా చెల్లించాలని, సంక్షేమ పథకాలకు స్కీం వర్కర్లకు దూరంగా పెట్టరాదని వర్తింపచేయాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, గిరిజన ప్రాంతాలలో మైనింగ్ తవ్వకాలకు రాష్ట్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తుందని ఇటువంటి విధానాలను ప్రభుత్వాలు మార్చుకోవాలని లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం కానున్నాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బహిరంగ సభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె సుబ్బరావమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి వై. మన్మధరావు, జిల్లా కార్యదర్శులు ఎన.వై.నాయుడు, బి.వి.రమణ, వి.ఇందిరా, జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ మరియు కార్మిక ప్రదర్శనకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లి గంగునాయుడు, గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎం.తిరుపతిరావు సంపూర్ణ మద్దతు తెలుపుతూ మాట్లాడారు. అనంతరం గాయత్రి కళ్యాణ మండపాన్ని కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్, కామ్రేడ్ వీఎస్ అచ్యుతానందన్ వేదికగా మహాసభ గుర్తించి ప్రతినిధుల సభ నిర్వహించారు. ముందుగా సిఐటియు నాయకులు ఆవిష్కరించారు, అనంతరం అమరవీల స్థూపాలకు చిత్రపటానికి పూలమాల వేస్తూ మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. దావాలా రమణారావు, గొర్లి వెంకటరమణ, వి.ఇందిరా అధ్యక్ష వర్గంగా ప్రారంభమైన ప్రతినిధుల సభలో ప్రారంభ ఉపన్యాసకులుగా సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తేజేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులను అణిచివేసే శక్తి సృష్టిలో పొట్టనేలేదని, కార్మికుల ఐక్యత బలమైన శక్తి అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ కార్మికుల హక్కులను కాలరేసేందుకు అనేక కుతంత్రాలు పన్నుతున్నాయని దానిని కార్మిక వర్గం ముక్తకంఠంగా పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలకు మూల కారణం పాలకుల విధానాలు, ఆర్థిక స్థితిగతులేనని దానిని ఐక్యంగా ప్రతిఘటించాలని కోరారు. గత మూడేళ్ల కాలంలో సిఐటియు జిల్లా కమిటీ చేసిన అనేక పోరాట అనుభవాలను నెమరు వేసుకొని నేటి మతోన్మాద, కార్పొరేట్కరణ విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధనకై ఈ వేదిక దిక్సూచిగా నిలవాలని అన్నారు.

## కొత్త కలెక్టర్‌కు స్వాగతం, బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌కు ఏపీయూడబ్ల్యూజే వీడ్కోలు





**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్ :** జిల్లా నూతన కలెక్టర్‌గా ఎస్. రామసుందర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించగా, ఆయనకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా శాఖ సభ్యులు స్వాగతం పలికారు. అదేవిధంగా, ఇప్పటివరకు జిల్లా కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు జర్నలిస్టులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఇరువురిని కలిసి జర్నలిస్టులు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

**డాక్టర్ అంబేద్కర్ సేవలు మరువలేనివి :** యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత ఏడాది కాలంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమయ్యాయని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో, పరిపాలనలో పారదర్శకతను తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. (ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జర్నలిస్టులకు అండగా నిలిచారని, వారి సమస్యలపై ఎల్లప్పుడూ సానుకూలంగా స్పందించేవారని పేర్కొన్నారు. ఆయన బదిలీ జిల్లాకు ఒక లోటని, ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని యూనియన్ నాయకులు చెప్పారు.

**కొత్త కలెక్టర్‌కు జర్నలిస్టుల స్వాగతం :** నూతన కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డికి కూడా యూనియన్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రామసుందర్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, జిల్లాను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లడానికి తనవంతు ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త కలెక్టర్‌కు స్వాగతం పలికి, బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌కు వీడ్కోలు చెప్పడం ద్వారా విజయనగరం జిల్లాలో ఒక కొత్త శకం ప్రారంభమైంది.

## గుమ్మలక్ష్మీపురంలో డైట్ కళాశాల మంజూరు ఎక్కడ?

**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 13 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం గ్రామంలో గతంలో ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా డైట్ కళాశాల ఏర్పాటు చేసి స్థానికంగా గిరిజన అభ్యర్థులకు ఉపాధ్యాయ శిక్షణ ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కోశాధికారి మండంగి రమణ కోరారు. గత ప్రభుత్వాహయంలో భద్రగిరి ఆర్ ఐటిఐ ఆవరణంలో డైట్ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని కూడా పరిశీలించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.30 లక్షలు నిధులు మంజూరు చేసింది. అయితే పనులు ప్రారంభించకపోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్ళాయి. ఈ ప్రాంతంలో డైట్ కళాశాల లేకపోవడంతో గిరిజన అభ్యర్థులు దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం హయాంలోనైన గుమ్మలక్ష్మీపురంలో డైట్ కళాశాల ఏర్పాటు చేసి స్థానికంగా గిరిజన అభ్యర్థులకు ఉపాధ్యాయ శిక్షణ అందించాలని ఆయన కోరారు.

# గ్రేటర్ విశాఖ 75వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం : ఎమ్మెల్యే పల్లా



**పెదగంట్యాడ, సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ 75 వ వార్డు పరిధిలో అభివృద్ధి పథకాలకు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. 75వ వార్డు పరిధిలోని పెద గంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణములో టెస్టుల కోసం సుమారు 50 లక్షల రూపాయలతో నూతనముగా నిర్మించిన లాబొరేటరీస్ భవనాన్ని లిగాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీడీపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రాజు, హాస్పిటల్ సిబ్బంది ,వైద్యులు సంపత్ కుమార్, హేమ లత స్తానిక కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం 75 వ వార్డు పరిధిలో సుమారు కోటి అరవై లక్షల విలువైన అభివృద్ధి పనులకు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా శంకుస్థాపనలు చేసారు. 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాస రావు కి ధన్యవాదాలు తెలుపుతూ త్వరలో పెద గంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడంలో రోడ్డు విస్తరణ ప్రక్రియ వేగవంతములో పెద గంట్యాడ శ్మశాన వాటిక నిర్మాణం పూర్తి చేయడములో నెల్లి ముక్కు జీవీఎంసీ మైదానాన్ని అభివృద్ధి చేయడములో పూర్తి సహాయ సహకారాలు అందించి వేగముగా పనులు జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమములో గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రి, స్తానిక కూటమి నాయకులు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, 75వ వార్డు టీడీపీ అధ్యక్షులు నమ్మి అప్పారావు, 75వ వార్డు జనసేన అధ్యక్షులు కోన చిన అప్పారావు నాయకులు శ్రీముసిరి శ్రీనివాస రావు, పెద్దాడ సోము నాయుడు,నూకరాజు, కె వరలక్ష్మీ,,కణితి సన్యాసమ్మ, బస అప్పల రెడ్డి, పుష్ప,ములకలపల్లి వంశీ, మొల్లి అప్పారావు,ఊరుకూటి అప్పారావు, మొల్లి సోము నాయుడు,సుదమల్ల ప్రసాద్, దాసరి జ్యోతి రెడ్డి,దొమ్మేటి పెరుమాళ్, సోము నాయుడు, కనక రాజు, కడవల రమణ,నామాల అర్జున్,టీ అప్పారావు,పెంటయ్య, పాము తాతారావు,సీరపు వెంకట రావు పాల్గొన్నారు

# వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నసమారాధన

**గాజువాక సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో శనివారం అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు చేసి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శ్రీనివాస ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేక ములు నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆలయ రిటైనింగ్ వాల్ , వంటశాల, స్వామి వారి దేవ ధూప నైవేద్యాలశాల, భోజనశాల కూలిపోవడం జరిగినది. పునర్నిర్మాణము కొరకు విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది .ఈ కార్యక్రమంలో మిత్తన



అప్పల రెడ్డి లక్ష్మి దంపతులు, శేఖర్ మంత్రి సుధాకర్ , మాతా తాతాజీ దంపతులు,పెంటకోట రాజు, జుత్తుల లక్ష్మి, జయరాజ్,ఉషారాణి,సావిత్రమ్మ, లక్ష్మ మ్మ,హిమాజా,పద్మ, మంగమ్మ, చిట్టమ్మ, కే భవాని, రమ, ఎస్ రేవతి, చాందిని, నాగమణి, ఎస్ ప్రభావతి, స్వాతి, లక్ష్మమ్మ, సంతు, రుక్మాంగధర రావు మరియు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పోషకులు, ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

# వై జంక్షన్ నుంచి స్టీల్ ప్లాంట్‌కు వెళ్లే ప్రధాన రహదారి గోతులమయం

గాజువాక , సెప్టెంబర్ 13 , గాజువాక జోన్ పరిధి వై జంక్షన్ కూడలి నుంచి స్టీల్ ప్లాంట్ కు వెళ్లే ప్రధాన రహదారిలో ప్రయాణించాలంటేనే వాహన చోదకులు అమ్మో అంటున్నారు. వై జంక్షన్ కూడలి నుంచి దుర్గా నగర్ వరకు రహదారిపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడడం వాటిలో వర్షపు నీరు చేరడంతో రోడ్డు ఎక్కడుందో తెలియక రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు అటువైపు వెళ్ళే ఉద్యోగులు , కాంటాక్ట్ కార్మికులు



, విద్యార్థులు ,వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ తెలిపారు . దుర్గా నగర్ కూడలి వద్ద గొయ్యి ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా జీవి ఎం సి అధికారులు పట్టించుకోక పోవడం దారుణమని అన్నారు . ప్రతి రోజు కొన్నివేలమంది ఈ రహదారి గుండా ప్రయాణిస్తున్నారు . దుర్గా నగర్ కూడలి నుంచి సి.ఎఫ్.ఎల్ కు వెళ్లే బారీ వాహనాలు ఈ రహదారి గుండా నే ప్రయాణిస్తుంటాయి. అలాగే ఈ రహదారి లోనే సుందరయ్య కాలనీ రైల్వే బ్రిడ్జి వద్ద పెద్ద పెద్ద గోతులు ఏర్పడి నీరు నిలిచి పోయింది . దీంతో ఈ రహదారిలో ప్రయాణించే వాహన దారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. చిన్న వర్షం పడినా ఈ రహదారిలో నీరు నిలిచి పోతుంది. ఈ రహదారి లోని గోతులు పూడ్చాలని అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది . తక్షణమే అధికారులు స్పందించి గోతులను పూడ్చాలని ఆనంద్ విజ్ఞప్తి చేసారు.

# శరన్నవరాత్రుల ఉత్సవాల రాట మహోత్సవం

కూర్మన్నపాలెం గాజువాక సెప్టెంబర్ 13 : జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి రజక వీధిలో రజక సేవా సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల ముహూర్తం రాట సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొని ఉత్సవ రాటను నవధాన్యాలతో, అక్షంతలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ప్రజలందరికీ దుర్గాదేవి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ నెల 22 వ తారీఖున నుంచి వచ్చే నెల 4 తారీఖు వరకు ప్రతిరోజు నిత్య పూజల తోపాటు లక్ష కుంకుమార్చనలు, సహస్ర గుట్టాభిషేకం చండీ హోమం మహా రుద్రాభిషేకం పిల్లలు సరస్వతి పూజలతో పాటు నాలుగున అమ్మవారి నిమగ్న తో అమ్మవారి ఉత్సవాలు ముగుస్తాయని కమిటీ వారు తెలియజేశారు. బొడ్డ గోవిందా, ప్రగడ శ్రీనివాస్, ఎన్నేటి రమణ, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, చిత్రాడా వెంకటరమణ, దాకా సత్తిబాబు, బి వెంకట్రావు, సారిపిల్ల గణపతి, కమిటీ సభ్యులు వాండ్రాసి రమేష్, గంధవరపు మురళి, నున్న రాజు, నున్న రమణ కే పారిపెల్లి వి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు



# అవంతి కళాశాలలో ముగిసిన పి.సి.బి వర్క్ షాప్



**తగరపువలస సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :**తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఏడు రోజుపాటు హెచ్. ఎం. ఐ. ఇ. ఎస్.వారి ఆధ్వర్యంలో పీ.సి.బి వర్క్ షాప్ నిర్వహించడము జరిగింది. దీని ద్వారా సాంకేతిక విధ్యలో మెళకువలు నేర్చుకుని భవిష్యత్తులో సబ్జెక్టు నందు నైపుణ్యత సాధించి పలు కంపెనీల యందు ఉన్నత ఉద్యోగం సాధించడానికి దోహదపడుతుంది అని అభిప్రాయపడ్డారు . అలాగే ప్రిన్సిపల్ డా. బి. మురళీకృష్ణ డిజైన్ ప్రక్రియలో ఇంజనీర్లకు మరియు ఇతర నిపుణులకు డిజైన్ ఆలోచనలు మరియు సాంకేతిక సమాచారాన్ని తెలియజేయడానికి ఎలక్ట్రానిక్స్ పరికరాలలో ఉపయోగించే పి.సి.బి. డిజైన్ చేయడానికి ఉపయోగించబడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతి రోజు సుమారు 135 నుండీ 150 వరకు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డా. బి. మురళీకృష్ణ , డా. ఏ. చంద్ర శేఖర్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ విభాగాధిపతి డా.జి. అనంత్ రావు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం




**భీమిలి సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** భీమిలి నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు సన్ స్కూల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే స్థానిక సన్ స్కూల్ నందు శనివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడం అయినది. ఈ శిబిరంలో సుమారు 198 మంది కంటి పరీక్షలు చేయించుకొనగా వీరిలో 40 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగినది. అదేవిధంగా కళ్ళజోడు అవసరమైన 34 మంది పేద వృద్ధులకు త్వరలో ఉచిత కళ్ళజోడు ఇవ్వడం జరుగుతుందని భీమిలి నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి సిబ్బందితోపాటు డా. డి .కృష్ణ దీపక్, క్యాంప్ కోఆర్డినేటర్ వై . పైడిరాజు,సభ్యులు ముసునూరి సూర్య శ్రీనివాస్, వెంపాడ శ్రీనివాసరెడ్డి, వాండ్రసి సతీష్,కాళ్ల సన్నీ, ముమ్మిడిశెట్టి ఆదిత్య,శివదాలయ్య,కాకర్ల సురేష్, సన్ స్కూల్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. లక్ష్మీ లావణ్య సౌజన్యంలో హొటల్ బ్లిస్ క్యాటరింగ్, సన్ స్కూల్ విద్యార్థులు తమ పూర్తి సహాయ సహకారములు అందించారు.

# ఉత్తమ కరెస్పాండెంట్ అవార్డు సొంతం చేసుకున్న బోగెల కృష్ణ



**తగరపువలస, సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీ లో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్స్ ప్రదానోత్సవంలో సాయి రవీంద్ర స్కూల్ కరెస్పాండెంట్ బోగెల కృష్ణ (కిట్టు సార్) ఉత్తమ కరెస్పాండెంట్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్ల శ్రీనివాస్ రావు, నన్నయ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు, అపుష్మా రాష్ట్ర చీఫ్ మెంటర్ ఏ. కృష్ణా రెడ్డి కలిసి ప్రధానం చేశారు. అదే కార్యక్రమంలో సాయి రవీంద్ర స్కూల్ టీచర్లు ఇందల ఇందుమతి, బండారు సౌజన్య, చిప్పాడ పార్వతి లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. బోగెల కృష్ణ సాధించిన ఈ గౌరవాన్ని పలువురు కరెస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, సామాజికవేత్తలు అభినందించారు.

# ఆధ్యాత్మికతకు నిలయాలు ఆలయాలు

**- భక్తిభావంతో మానసిక ఉల్లాసం**

**- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**

**- ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేత**

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 12, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నగరం ఆధ్యాత్మిక శోభను సంచరించుకుంటోందని, ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ ఎ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయం వద్ద ఆయన శనివారం కాలనీవాసులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ చోట గుడి, బడి నిర్మించుకోవడం ఎంతో పుణ్యఫలమని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రజల మానసిక ఒత్తిడిని దూరం చేయాలంటే ఆలయాలు నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనేక మానసిక రుగ్మతల నుంచి ప్రజలను కాపాడేందుకు, మానసిక ప్రశాంతతను అందజేసేందుకు ఆలయాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. భక్తి భావంతో మెలిగే వారికి ఎల్లప్పుడూ మానసిక ఉల్లాసం ఉంటుందన్నారు. ఆలయాల నిర్మాణంతో ఆ పరిసరాలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. గతంలో మనం నిర్మించుకున్న ఆలయాలే ఆనాటి చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయని తెలిపారు. పురాతన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని చెప్పారు. ఆలయ నిర్మాణానికి కావల్సిన నిధులు సమకూర్చేందుకు ఆలయ కమిటీ సభ్యులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా సహాయ సహకారాలు అందిస్తూ విరాళాలు అందజేస్తున్న వారిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాండ్రంకి శంకర్, సింతు సుధాకర్, ముద్దాడ రామకృష్ణ, అంధవరపు సంతోష్, అంధవరపు ప్రసాద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి..

**- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**

**- గార మండల సచివాలయాల సిబ్బందితో సమీక్ష సమావేశం**



**శ్రీకాకుళం/ గార, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** ప్రభుత్వంలో ఉద్యోగులూ భాగస్వామ్యం అయిన ఉన్నందున ఉద్యోగులంతా చిత్తశుద్ధితో విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ గార మండల సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గార మండల పరిధిలో 26 సచివాలయాలు సచివాలయాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడిన సూపర్‌సిక్స్ పథకాల అమలు జోరందుకున్నాయని తెలిపారు. ప్రతీ పేదవాని ఇంట ఆర్థిక ఇబ్బందులు తొలగించడానికి సూపర్ సిక్స్ పథకాలను అర్హులకు అందజేయాలని చెప్పారు. అర్హులైన వారికి ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపైనే ఉందన్నారు. అధికారులు, పాలకులు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితే ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించవచ్చునన్నారు. ముఖ్యంగా వర్షాకాలం కావడంతో శానిటేషన్ విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని సూచించారు. రెవెన్యూ రీ సర్వేలు కూడా ప్రారంభమైన నేపథ్యంలో సిబ్బంది అందుబాటులో ఉంటూ సకాలంలో పనులు చేయాలన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజలతో మంచి సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని చెప్పారు. వారికి ఎలాంటి సమాచారం కావాలన్న అందించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు.సచివాలయ సిబ్బంది అందరూ బాధ్యతగా పనిచేసి ప్ర మంచి పేరు తేవాలని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఎమ్మార్వో , ఈఓ పీఆర్డీ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన మహిళ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్



**శ్రీకాకుళం సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** ఇటీవలి జరిగిన బదిలీల్లో భాగంగా మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వి. రామారావు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి,ని మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళా పోలీసు స్టేషన్ కు సమస్యలు తో వచ్చే మహిళా ఫిర్యాదు దారులు పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి సత్వరమే న్యాయం చేకూర్చాలని ఇన్స్పెక్టర్ రామారావు నకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు.

# ఇస్కఫ్ లక్ష్య సాధనకు కృషి చేస్తాం



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి, సంస్థ లక్ష్యాల సాధనకు కృషిచేస్తామని ఇస్కఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్షులు బుడుమూరు వెంకట సూర్యనారాయణ రాజు (బి.వి. ఎస్.ఎన్.రాజు) పేర్కొన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఎస్వీడి కళ్యాణమండపంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికకు ముఖ్య నిర్వహణ అధికారిగా ఇస్కఫ్ రాష్ట్ర శాఖ కార్యదర్శి సనపల నర్సింహులు వ్యవహరించారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ ప్రజల మధ్య స్నేహం, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తున్న ఏకైక అంతర్జాతీయ సంస్థ ఇస్కఫ్ లో సభ్యులుగా చేరాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లా శాఖ మాజీ అధ్యక్షులు మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా బుడుమూరు శ్రీరామ మూర్తి, గౌరవ సలహాదారునిగా గేదెల ఇందిరా ప్రసాద్, అధ్యక్షునిగా బి.వి. ఎస్.ఎన్.రాజు, ఉపాధ్యక్షులుగా సనపల నారాయణరావు, సీపాన రామా రావు, టి.కామేశ్వరి, సాహుకారి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా జి.వి. నాగభూషణరావు, కోశాధికారిగా కె.భాస్కరరావు, కార్యదర్శిగా గురుగుబెల్లి రాజేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా దిబ్బ ప్రసాదరావు, గేదెల లక్ష్మి, టి.తిరుపతిరావు, సాధు కామేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా నాగేశ్వరరావు, ఈశ్వరరావు, చౌదరి సత్యనారాయణ, వద్దాది విజయకుమార్, కుంచి చిన్నా రావు, టి.వి.రమణ, తంగి ఎర్రమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇస్కఫ్ జిల్లా సంఘం నాయకులు, తెలుగు రచయితల సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులుపై సోషల్ ఆడిట్ గ్రామసభ



**సారవకోట, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** గొర్రె బంద పంచాయతీ పరిధిలో 2024 ఏప్రిల్ నుండి మార్చి 2025 వరకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 97,27,610 రూపాయలు ఖర్చు లు వినియోగంపై సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో చేసిన పనులు పై తనిఖీలు చేసి శనివారం గ్రామ సభలో డి ఆర్ పి ఎల్లారావు చదివి కొంత నిధులు పక్క దారి పట్టించారని వెల్లడించారు చెరువు పనుల్లో కొలతలు తేడాలు ఉన్నట్లు అదనపు పేమెంట్లు చెల్లించడం ఆగుతపురం గ్రామంలో ఒక గోకులం షెడ్డు నిర్మించి రెండు గోకులం షెడ్ లు నిర్మించినట్లు దస్త్రాలు తయారు చేశారని లబ్ధిదారునికి చెల్లింపులు చేయకుండా గొద్దు మాధవరావు బ్యాంకు ఖాతాలో జమ చేశారని పని ప్రదేశాలలో పనులు వివరాలుతోపేర్లు బోర్డులులేనట్లుగా పాతవే చూపించారని మస్టర్లలో మిస్టేక్స్ జరిగినట్లు రావాడ సింహాచలం కు గోకులం షెడ్డు ఇప్పిస్తానని 15000 రూపాయలు గొద్దు మాధవరావు కు సింహాచలం కుమారుడు ఆర్ రాఘవేంద్రరావు ఫోన్ పే చేసినట్లుగుర్తించారు మాధవరావు ఈ ఫోన్ పే ద్వారా నగదు తిరిగి రాఘవేంద్రరావుకు చెల్లించడమైనట్లు ఇది ఎందుకు ఫోన్ పే చేశారో తనకి తెలియదని మాధవరావు సభలో తెలియజేశారు ఈ అక్రమాలు పై ఇదే గ్రామానికి చెందిన బోర మధుసూదనరావు రావాడ రాఘవేంద్రరావు మొయి సూర్యనారాయణ పి బాబు రావు మరికొందరు యువకులు ముందుగా ఎంపీడీవో మోహన్ కుమార్ కు శ్రీకాకుళం ప్రాజెక్టు డైరెక్టర్ మరియు కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించారు జరిగిన అక్రమాలు గురించి టెక్నికల్ అసిస్టెంట్ దామోదర్ రావు కు ఫిర్యాదు దారులునిలదీసి ప్రశ్నించారు గ్రామ సభకు సర్పంచ్ బొమ్మాలి రూప మాజీ సర్పంచ్ లు పల్లి కృష్ణమూర్తి సడగాన రామారావు సూర్యనారాయణ టిడిపి పార్టీ యువ నాయకులుబోర మధుసూదనరావు రావాడ రాఘవేంద్రరావు పాగోటి పాపారావుమెండ పాపారావు తంగి మురళి మోహన్ రావు ఎస్ ఆర్ పి సూర్యనారాయణ ఏపీవో నారాయణరావు పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ సరస్వతి లబ్ధిదారులు పాల్గొన్నారు నవతల గ్రామ పంచాయతీ లో30,99, 782రూపాయల ఖర్చుపై గ్రామసభ నిర్వహించారు ఇక్కడ ఈ నిధులు వినియోగం పై చేయించిన పనులు వివరాలు గురించి డిఆర్పి ప్రసాద్ రావు వెల్లడించారు గ్రామ సభకు సర్పంచ్ పల్లి శ్రీధర్ మాస్టారు కూటమి ప్రభుత్వ టిడిపి పార్టీ నాయకులు తెంబూరు తిరుపతిరావుసురవరపు దేవరాజు పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్లు జయలక్ష్మి సుగుణాకర రావు లబ్ధిదారులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రచార కార్యదర్శి శర్మను అభినందించిన కృష్ణ చైతన్య..



**నరసన్నపేట, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** మబగాం క్యాంపు కార్యాలయంలో యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ను శనివారం మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసిన రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శిగా నియమితులైన బంకుపల్లి లోకనాథం శర్మ . ఈ సందర్భంగా యువ నాయకులు కృష్ణ చైతన్య బంకుపల్లి లోకనాథ్ శర్మను ముఖ్య నాయకులుతో కలిసి శాలువాతో సత్కరించారు. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, వైయస్ఆర్సీపీ జాతీయ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి అప్పగించిన బాధ్యతలను కార్యదర్శి తో కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీలకు కాశీపురం విద్యార్థులు ఎంపిక



**దేవరాపల్లి, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** ఈ నెల సెప్టెంబర్ 11,12 తేదీలలో రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో సర్వ శిక్ష అభియాన్ వారు జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థ భీమునిపట్నంలో నిర్వహించిన కళా ఉత్సవ పోటీలలో కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. మ్యూజికల్ ఇంస్ట్రుమెంట్, కథా కథన పోటీలలో ప్రథమ స్థానం సామూహిక నృత్యం ,లఘు నాటిక పోటీలలో తృతీయ స్థానం పొందారని పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఆర్. సుజాత తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థినీ విద్యార్థులకు అక్టోబర్ 2025లో అమరావతిలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన టీం లీడర్లు పటాన్ రఫీ ,కొత్త గిరిష్మా, తిరుమని రిషిత కమల, మేడపు రెడ్డి జ్యోత్స్న శ్రీ, ఆతవ లలితశ్రీ, దోసూరి ధనలక్ష్మి, పళ్ళ తరుణ్,హరి వర్ధన్ లను గైడ్ టీచర్ కొట్టాన రాంబాబు మాస్టార్ ని , బుర్రల పూర్ణిమాని పాఠశాల ప్రధానోపాధ్యాయునితో పాటు సహచర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్పర్సన్ ఆదిరెడ్డి వరలక్ష్మి, ఉప సర్పంచ్ ఆదిరెడ్డి సింహాచలం నాయుడు, గ్రామ పెద్దలు అభినందించారు.

## జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడిగా దాలినాయుడు



**రావికమతం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడిగా మండలంలో మేడివాడ పంచాయతీ కార్యదర్శి పి.దాలి నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనకాపల్లి సత్యతానంద వజ్ర వేదికలో శనివారం ఏపీ ఎన్ జి జి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె. ఈశ్వరరావు జిల్లా జనరల్ సెక్రటరీ ఆర్ రవిశంకర్ గారి (ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ అండ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. వీటిలో అనకాపల్లి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య అధ్యక్షులుగా శ్రీ పి దాలినాయుడు, ఉపాధ్యక్షులు గా శ్రీ ఎ. దిలీప్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షరాలు గా అనంత ఉమాదేవి, ప్రధాన కార్యదర్శి గా కరణం నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి గా కె. సూర్యకళ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి. చిన్నోడు, ట్రెజరర్ గా ఆర్. పి. నాయుడు సంయుక్త ట్రెజరర్‌గా ఎన్. నాత్తానియల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టనున్న దాలినాయుడు కు ఎండిఓ సీతారా మస్వామి, మండల పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ :తహసీల్దార్ అంబేద్కర్



**రావికమతం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సోమవారం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తట్టబందలో ప్రారంభించను న్నారని తహసిల్దార్ అంబేద్కర్ శనివారం తెలిపారు. గ్రామంలో బహిరంగ సభ నిర్వహించి పదిమందికి ఎమ్మెల్యే కార్డులు పంపిణీ చేస్తారని చెప్పారు. అనంతరం సచివాలయ ఉద్యోగి రేషన్ డిపో డీలర్ కలిపి ఇంటింటికి తిరిగి స్మార్ట్ కార్డులు పంపిణీ పూర్తి చేస్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం మండలంలో అన్ని గ్రామాలలో సచివాలయ ఉద్యోగి రేషన్ డీలర్లు ఇంటింటికి వెళ్ళి స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తారని తాసిల్దార్ అంబేద్కర్ తెలిపారు.

## పంటకాలువలో పడేసిన చనిపోయిన కోళ్ళు

**- పౌల్ట్రీ యజమానులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్**



**దేవరాపల్లి, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** మండలంలోని మారేపల్లి శివారు చేనులపాలెం సమీపంలో రైవాడ కాలువలోను, చెరువు ల్లోను పౌల్ట్రీ యజమానులు చనిపోయిన వందలాది కోళ్ళను రాత్రి సమయంలో వేసి వెళ్ళిపోయారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం కోళ్లు కుప్పలుగా పడి ఉన్న కాలువ, చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం వెంకన్న విలేకరులతో మాట్లాడారు. పంటపోలాలు మధ్యలో ఉన్న కాలువలోను చెరువులో చనిపోయిన కోళ్ళను తీసుకువచ్చి వేయడం వలన చుట్టు ప్రక్కల కళ్ళాలు వారు పోలాలు వెంట వెళ్లేటప్పుడు దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికే పెంపుడు చేపలు చెరువుల్లో చికెన్, పశుమాంసం కుళ్ళిన వ్యర్థాలను వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనికి తోడు పౌల్ట్రీ యజమానులు బరితెగించి ఇటువంటి ఘాతుకానికి పూనుకున్నారని తెలిపారు. వెంటనే సంబంధించిన అధికారులు చోరవ తీసుకోని వెంటనే చనిపోయిన కోళ్ళ వ్యర్థాలను తోలగించి ప్రజలు ప్రాణాలు కాపాడాలని వెంకన్న డిమాండ్ చేశారు.

## 18 నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు



**మునగపాక, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో సంతబయలరామాలయం వద్ద ఈనెల 16 నుంచి 18 వరకు జరుగు జిల్లా స్థాయి కబడ్డీ పోటీల పోస్టర్ ఆవిష్కరణ శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఈనెల 18న మునగపాకలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవ సందర్భంగా సరగడం కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించు జలస్థాయి ఆహ్వానపు కబడ్డీ పోటీలు క్రీడా అభిమానులు, ప్రజలు పాల్గొనాలని పెంటకోట విజయ్ తెలిపారు.

## కష్టాల్లో ఉన్న స్నేహితునికి ఆర్థిక సాయం చేసిన పూర్వ విద్యార్థులు



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 13, మేజర్ న్యూస్:** అచ్చుతాపురం జడ్పీ హై స్కూల్లో చదువుకున్న 1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గొప్ప మనసు చాటుకున్నారు. బుచ్చయ్యపేట మండలం ఆర్ శివరాంపురం గ్రామానికి చెందిన దేవర చిలుకు నాయుడు ఇటువల కాలంలో ప్రమాదానికి గురై భార్య మృతి చెందింది.సుమారు 26 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు తన స్నేహితునికి కష్టం వచ్చిందని సుమారు 86700వేలు రూపాయలను ఆర్థిక సహాయంగా అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు.

## స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ



**మునగపాక, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యు ఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రైస్ కార్డులను శనివారం, మునగపాక తిమ్మరాజుపేట గ్రామాలలో రాష్ట్ర గవరకార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం చేతుల మీదగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లో రైస్ కార్డులో, పాసు పుస్తకాలపై మాజీ సీఎం జగన్ ఫోటోతో ముద్రించి పంచేవారని, ఈ చర్య పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా ఫోటోలు ముద్రించడం ప్రజల ఓటుతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని అన్నారు,, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడ్డెడ అప్పలనాయుడు, దాడి శివ,, వీఆర్వోలు సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రేమించిన పాపానికి.. చంపేశారు

**- చెన్నైలో కాశీపురం యువకుడు హత్య - గ్రామంలో విషాద ఛాయలు - నవీన్ హత్యపై గ్రామస్తుల ఆగ్రహం - విషాద వదనంతో నవీన్ అంత్యక్రియలు - మృతుడు కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు డిమాండ్**





**దేవరాపల్లి, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన డెక్క నవీన్ (23) చెన్నైలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందాడు. ఈ ఘటనతో కాశీపురం ప్రాంతమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి. జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుడు అయిన నవీన్ రెండు నెలల క్రితం ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం పొందాడు. కుటుంబంతో స్నేహపూర్వకంగా ఉంటూ తన భవిష్యత్తు కోసం కష్టపడుతున్న ఈ యువకుడి మృతి చుట్టూ అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. తల్లిదండ్రులు రాంబాబు, విజయ లు తెలిపిన వివరాల ప్రకారం. నవీన్ ఈ నెల 8న ఉదయం 5.30 గంటలకు తీర్థయాత్రకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడు. బుధవారం అరుణాచలంలో ఉన్నాడని వీడియో కాల్‌లో తల్లితో మాట్లాడాడు. అదే రోజు రాత్రి చెన్నై వెళ్తున్నానని కూడా తెలిపాడు. గురువారం ఉదయం మాత్రం అనూహ్యంగా ఒక యువకుడు ఫోన్ చేసి నవీన్ మేడ మీద నుంచి దూకి చనిపోయాడని చెప్పడంతో కుటుంబం షాక్‌కు గురైంది. మా కొడుకు ఆత్మహత్య చేసుకునే అంత పిరికి వాడు కాదు, ఇది పథకం ప్రకారమే చేసిన హత్యే అని కన్నీరుమున్నీరుగా రాంబాబు, విజయ విలపించారు. తన కుమారుడు ప్రేమించిన యువతి రాంబిల్లి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుమార్తె ఆమె తల్లి బంధువులు కలిసి తీర్థయాత్ర పేరుతో పిలిచి హతమార్చారని వారు ఆరోపిస్తున్నారు. ఈ కేసును నిష్పాక్షికంగా విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని హోంమంత్రి, ఎస్పీ, ఎమ్మెల్యేను కలిసి డిమాండ్ చేస్తామని తల్లిదండ్రులు వెల్లడించారు. ప్రేమిస్తే ఇంత దారుణంగా హతమారుస్తారా అంటూ విలపించారు. గ్రామస్థులు కూడా ఈ సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నవీన్ ఉత్సాహవంతుడు, క్రీడల్లో ప్రతిభావంతుడు. ఆత్మహత్యకు పాల్పడే వాడలా ఎప్పుడూ కనిపించలేదు. నిజాలు వెలికి తీయాలని గ్రామ పెద్దలు డిమాండ్ చేస్తున్నారు.పోలీసులు సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబం కోరినట్లు సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా, పోస్ట్ మార్టం నివేదిక ఆధారంగా వాస్తవాలను వెలికితీసే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిజం బయటికొచ్చే వరకు పోరాటం చేస్తామని కుటుంబం సభ్యులు స్పష్టం చేస్తోంది.ఈ ఘటన దేవరాపల్లి పరిసర ప్రాంతాలను కుదిపేసింది. తల్లిదండ్రుల కన్నీళ్లు ఎవరు ఆపలేకపోయారు. గ్రామంలో విషాదం నెలకొంది. ఈ కేసు త్వరితగతిన పరిష్కారం కావాలని, నవీన్ కుటుంబానికి న్యాయం జరగాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామీణ బస్సు సర్వీసులు పునరుద్ధరించండి

**- ఆదివాసీలకు అందని స్త్రీశక్తి పథకం**

**- సిపియం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ డిమాండ్**




**కొత్తూరు, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీ బస్ సర్వీసులు పునరుద్ధరించి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన స్త్రీ శక్తి పథకం ఆదివాసీ గిరిజనులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని సిపియం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాదరావు అన్నారు. గొట్టిపల్లి ఆదివాసీ గిరిజన గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు శనివారం గొట్టిపల్లి పంచాయితీ కేంద్రంలో నిర్వహించిన పాల్గొన్న ఆయన ఈ విధంగా అన్నారు. గొట్టిపల్లి, అడ్డంగి పంచాయితీలకు చెందిన సుమారు పదిహేను గిరిజన గ్రామాల గిరిజనులు గొట్టిపల్లిలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఆర్టీసీ బస్ సర్వీసులు రద్దు చేయడం తో స్త్రీ శక్తి పథకం అమల్లోనికి వచ్చి నెల రోజులు కావస్తున్న , ఆదివాసీలు దీనిని అనుభవించలేక పోయారాని అన్నారు. ఆర్టీసీ అధికారుల నిరక్ష్యం వల్ల ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకం గిరిజనులు పొందలేక పోయారని అన్నారు.నాలుగు సంవత్సరాల క్రిందట గొట్టిపల్లి –పాలకొండ, పూతికవలస –హడ్డుబంగి , కడుము – శ్రీకాకుళం కు గ్రామీణ బస్సు సర్వీసులు నడిచేవని, ఆర్టీసీ వాటిని అర్ధాంతరం గా రద్దు చేయడం వలన గిరిజన ప్రజలు స్త్రీ శక్తి పథకం పొందలేక పోతున్నారని సిర్ల ప్రసాదరావు అన్నారు.రద్దు చేసిన గ్రామీణ బస్ సర్వీసులు పునరుద్దరించాలని ఆయన డిమాండ్ చేశారు. గొట్టిపల్లి లో గిరిజనులు పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు నిమ్మక అప్పన్న , దుర్గారావు ,జయమ్మ , రమేష్ ,గణపతి తదితర గిరిజన పెద్దలు పాల్గొన్నారు.

## నేడు రైల్వే క్రాస్ లెవెల్ గేటు మూసివేత



**ఆమదాలవలస, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణానికి సమీపంలో షుగర్ ఫ్యాక్టరీ గేటు వద్ద ఉన్న రైల్వే క్రాస్ లెవెల్ గేటు ఆదివారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మూసి వేయబడునని రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే పనులు రిపేర్లు జరుగుతున్న దృష్ట్యా ఈ చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. వాహనదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఒక ప్రకటనలో కోరారు.

## కేంద్ర ప్రభుత్వ 57 మెమో అమలుకు సహకరించండి..




**నరసన్నపేట, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ని శ్రీకాకుళం జిల్లా 2003 డిఎస్సి ఫోరం సభ్యులు మబగాం లో కలిసి కేంద్ర ప్రభుత్వ మేమో 57 ను అమలు చేసేందుకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. 2003 డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు పెన్షన్ కల్పించేందుకు వీలు కల్పిస్తున్న 57 మెమోను రాష్ట్ర ప్రభుత్వం అమలులో తాత్సారం చేస్తుందని, రాబోయే శాసనసభ సమావేశాల్లో ఈ విషయాన్ని ప్రస్తావించి తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను ఫోరం సభ్యులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఉపాధ్యాయుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2003 డిఎస్సి ఫోరం జిల్లా కన్వీనర్ కొత్తకోట శ్రీహరి, కో కన్వీనర్ అట్టాడ తిరుమలేశ్వర్రావు, బూరుగుపల్లి భాస్కరరావు, మానెం చిరంజీవి, పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి భావన మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధునికి చేతి కర్రను ఉచితంగా అందించిన లయన్ డా.ఎం.కె.మిశ్రో



**ఎల్ ఎన్ పేట, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** లక్ష్మీ నర్సు పేట గ్రామంలో లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్ పర్సన్,దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు, సామజిక వేత్త,ఉత్తమ ఉపాధ్యాయులు, లయన్.డా.ఎం.కె.మిశ్రో గ్రామంలో గల నడికుప్పల అప్పారావు అనే 90సంవత్సరాల వృద్ధునికి చేతి కర్ర ను ఉచితంగా అందజేసారు.ఈ సందర్భంగా డా.మిశ్రో మాట్లాడుతూ దివ్యాంగులను, వృద్ధులను ప్రభుత్వాలతో పాటు సామాజిక వేత్తలు, పలు స్వచ్ఛంద సంస్థలు కూడా వారికి సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు బి.రమాదేవి మాట్లాడుతూ డా.మిశ్రో చేస్తున్న సామాజిక సేవలు ఎంతో మందికి ఆదర్శనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.రామరావు, పి.లక్ష్మణరావు, టి.ఉపేంద్ర లు పాల్గొన్నారు.

## నేడు" ఉచిత వినికిడి వైద్య శిబిరం"...




**నరసన్నపేట, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం నేతాజీ వీధిలో ఏపీజీవీబీ బ్యాంకు ప్రక్కన ఉచిత వినికిడి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. సాయి బాలాజీ స్పీచ్, హియరింగ్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో వినికిడి పరీక్షలు, స్పీచ్ థెరపీ, కాక్లియర్ ఇంప్లాంట్స్, వినికిడి మిషన్స్ అందజేయబడును. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా నిర్వాహకులు తెలియజేశారు. పూర్తి వివరాలకు 9618759308 ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని విజ్ఞప్తి చేశారు.

## పత్రికా స్వేచ్ఛను హరించడం సరికాదు

**-జిల్లాలో రైతులకు ఎరువుల కొరత**

**-గత వైకాపా ప్రభుత్వంలో విస్తారంగా ఎరువులు**

**-మీడియా సమావేశంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**



**ఆమదాలవలస, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న మీడియా సంస్థల గొంతు నొక్కాలని చూడటం, ప్రజాస్వామ్యం పట్ల నేరుగా దాడి వంటిదని మాజీ స్పీకర్, వైకాపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస పట్టణంలో తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పత్రికా స్వేచ్ఛను పాలక వర్గాలు పరిరక్షించినప్పుడే నిజాలను నిర్భయంగా పాత్రికేయులు వెలికి తీయగలన్నారు. పత్రికారంగం నాలుగో మూలస్తంభమని దానిని అణగదొక్కే ప్రయత్నమూ సమర్ధనీయం కాదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పత్రిక రంగంపై వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్త రాసిందని మీడియా సంస్థలపై కేసులు పెట్టడం అన్యాయం అన్నారు. సాక్షి దినపత్రికలో పోలీస్ అధికారుల పదోన్నతులు, బదిలీలపై కథనం ప్రచురించిందని ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డి, మరో ఇద్దరు పాత్రికేయులను గంటల తరబడి విచారణ పేరుతో వేధించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం అన్నారు. ఇది కూటమి ప్రభుత్వ పాలకుల కక్ష సాధింపుకు నిదర్శనం అని ఆక్షేపించారు. ప్రభుత్వంలోని అవినీతి, లోపాలను వెలికితీసే ప్రయత్నమే పాత్రికేయ ధర్మమన్నారు. అలాంటి ప్రయత్నాలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వార్తల్లో ఏమైనా అభ్యంతరకర అంశాలు ఉంటే, సంబంధిత అధికారులకు రిజా%శీ%డర్ ఇచ్చే అవకాశం ఉందన్నారు. అధికార దుర్వినియోగంతో కేసులు పెట్టి పాత్రికేయులను బెదిరించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయటం వంటిదన్నారు. ప్రతిపక్షాల గొంతును వినిపిస్తున్న మీడియాపై కక్షసాధింపు ధోరణి అవలంబించడం సరైంది కాదని, ప్రజల ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలు ఎప్పటికీ నిలవవని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ఎరువుల కొరతతో రైతుల గగ్గోలు పెడుతున్నారని ఆరోపించారు. జిల్లాలో అగ్రికల్చరల్ అసిస్టెంట్లు కలెక్టర్ కార్యాలయం ఎదుట రాత్రివేళ ఆందోళన చేపట్టిన సంఘటనే ఎరువుల పంపిణీ ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో అర్థమవుతుందన్నారు. రైతులకు కనీస అవసరమైన ఎరువులు సకాలంలో అందించలేని ప్రస్తుత కూటమి ప్రభుత్వం డొల్లతనమే బయటపడుతోందని విమర్శించారు. సమస్యను ఉద్యోగుల భుజాలపై మోపడం అన్యాయమని తమ్మినేని పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాల్లో రాజకీయ జోక్యం పెరగడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎరువుల సరఫరాలో ఎప్పుడూ ఇలాంటి సమస్యలు రాలేదని గుర్తుచేస్తూ, కరోనా వంటి కష్టకాలంలో కూడా రైతులు ఎరువుల కోసం ఆందోళన చేయలేదని ఆయన పేర్కొన్నారు. రైతులను కన్నీరు పెట్టిన ప్రభుత్వాలు నిలదొక్కుకోలేవని తెలిపారు. వెంటనే ఎరువుల కొరత నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు, బూత్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి అల్లంశెట్టి ఉమామహేశ్వరావు, బూర్జ జడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు పాల్గొన్నారు.

# ఎంపీపీ పదవిపై అవిశ్వాసం అనే వార్త

## బూటకమని మండల ప్రచార కమిటీ



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** అధ్యక్షులు రావి శోభనబాబు అన్నారు. వైఎస్ఆర్సిపి ఎమ్పిటిసిలు పలువురు జనసేనలో చేరకుండానే చేరారని వార్తల్లో వ్రాయడం తప్పుడు ప్రచారమేనన్నారు. ఈ తరుణంలో కూటమిలో ఉంటే అభివృద్ధి చేయలేకపోతున్నామని ఆవేదనతో తిరిగి వైఎస్ఆర్సిపిలో మునగపాక ఎమ్పిపి మళ్ళ జయలక్ష్మి శనివారం చేరుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొంత మంది కూటమి నాయకులు మాయమాటలు చెప్పి మభ్యపెట్టి పార్టీలో చేర్చుకున్నారని తనను పట్టించుకోకపోవడంతో తిరిగి సొంత గూటికి చేరుకున్నానన్నారు. అటువంటి తరుణంలో ఎమ్పిటిసిలు ఏ ఒక్కరూ కూటమిలో చేరే ఆలోచనే లేదని వైఎస్ఆర్సిపి నాయకులంటున్నారు. వైఎస్ఆర్సిపి గుర్తుతో గెలిచిన ఎమ్పిటిసిలు ఎవ్వరూ పార్టీలు మారే ఆలోచనలో లేరని ఎమ్ఎజెపురం ఎమ్పిటిసి రావి నాగలక్ష్మి అన్నారు. పూడిమడక ఎమ్పిటిసి-2 వాసుపల్లి పద్మావతి కూడా పార్టీ మారలేదని అన్నారు.

# నర్సీపట్నంలో రెండు బోర్లు ప్రారంభం



**నర్సీపట్నం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 4వ, 26వ వార్డుల్లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి 26వ వార్డ్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ రెండు వార్డుల్లో మంచినీటి కొరత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యకు పరిష్కారం కోసం కౌన్సిలర్ పద్మావతి నాసా స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఆమె విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న నాసా స్వచ్ఛంధ సంస్థ, అమెరికాలోని వెల్స్ ఫర్ లైఫ్ సంస్థతో కాంబినేషన్‌లో కలిసి ఈ రెండు వార్డుల్లో తాగునీటి బోర్ల ఏర్పాటు చేపట్టింది. ఫలితంగా 4వ మరియు 26వ వార్డుల్లో చెరో బోరు విజయవంతంగా ఏర్పాటు చేసి శనివారం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. బోర్లు ఏర్పాటు చేయడానికి సహకరించిన గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారికి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి నాసా సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షీబా సంస్థ డైరెక్టర్ రాజా కులపతి, వెల్స్ ఫర్ లైఫ్ డైరెక్టర్ మైక్ వైజర్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడయ్య, నూకాంబి అమ్మవారి ఆలయ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాస్, స్థానిక మహిళలు, యువత, నాసా సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శుల సమస్యలపై పోరాటానికి సిద్ధం

### - జిల్లా నూతన పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ సభ్యులు



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై పోరాటానికి సిద్ధమవుతామని పంచాయతీ కార్యదర్శిల జిల్లా నూతన కమిటీ సభ్యులు అన్నారు.జిల్లాలో గ్రామపంచాయతీ కార్యదర్శులు యూనియన్ ఎన్నికలు అనకాపల్లిలో శనివారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శులు సమాఖ్య(ఏపీపీఎస్ పి ఎస్ )యొక్క ఆదేశములు తో అనకాపల్లి మండల కేంద్రంలో ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన ఏపీ ఎన్జీజివో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులైన కె ఈశ్వరరావు ,జిల్లా జనరల్ సెక్రటరీ ఆర్ రవిశంకర్ (ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ అండ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్) సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సతీష్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలలో అనకాపల్లి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య అధ్యక్షులుగా రావికమతం మండలం చెందిన పి. దాలినాయుడు అధ్యక్షునిగా , అచ్చుతాపురం మండలానికి చెందిన కరణం నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షులు గా ఎ. దిలీప్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు గా అనంత ఉమాదేవి, సంయుక్త కార్యదర్శి గా కె. సూర్యకళ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి. చిన్నోడు, ట్రెజరర్ గా ఆర్. పి. నాయుడు మరియు సంయుక్త ట్రెజరర్ గా ఎన్. నాత్తానియల్ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ ఎన్నికలలో అనకాపల్లి జిల్లా కార్యదర్శులు అందరూ కూడా పాల్గొని ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులంతా ప్రమాణం చేస్తూ జిల్లాలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు యొక్క సమస్యల పరిస్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.

# ఐదు సంవత్సరాలుగా తప్పించుకు తిరుగుతున్న గంజాయి కేసు నిందితుడి అరెస్ట్



**నర్సీపట్నం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** గత ఐదు సంవత్సరాలుగా గంజాయి కేసులో కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన ముద్దాయిని నర్సీపట్నం రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. రూరల్ ఎస్ ఐ పి రాజారావు అందించిన వివరాల ప్రకారం 2014 సంవత్సరంలో రూరల్ పోలీస్ స్టేషన్ లో నమోదైన గంజాయి కేసులో ఐదు సంవత్సరాలుగా కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న ఏ వన్ ముద్దాయి షేక్ సుభాని ని టెక్నాలజీ సహాయంతో ముద్దాయి నెంబర్ ను గుర్తించి చిరునామా కనుగొని అతనిని అరెస్టు చేశామని, అతనిని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని రూరల్ ఎస్ఐ రాజారావు తెలిపారు.

# ఆస్తికోసం కన్నతల్లిని చంపిన కసాయి కొడుకు అరెస్ట్

### - 24 గంటల్లో హత్య, దోపిడీ కేసు చేదించిన పోలీసులు

### - వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి శ్రీనివాసరావు

**నర్సీపట్నం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** సభ్య సమాజం తలదించుకునే విధంగా కన్నకొడికే కాలయముడై తల్లిని హత్య చేసిన ఉదంతం సంచలనం రేకెత్తించింది. ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని నెట్టిజనులు కోరుతున్నారు. నర్సీపట్నం రూరల్ పోలీసు సర్కిల్ పరిధి, నాతవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని వై.బి పట్నంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన హత్య, దోపిడి కేసులో నిందితుడిని 24 గంటల్లోగా పోలీసులు అరెస్టు చేశారు. శనివారం సాయంత్రం నర్సీపట్నం రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో నర్సీపట్నం డి ఎస్ పి శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. శుక్రవారం తెల్లవారుజామున సుమారు 2.00 గంటల సమయంలో హతురాలు చిటికెల మంగ తన భర్త చిటికెల జోగి నాయుడుతో కలిసి ఇంటి వరండాలో నిద్రిస్తున్నారు . ఈ సమయంలో వారి కుమారుడు చిటికెల రామ్మూర్తి నాయుడు మద్యం త్రాగి, పెద్ద కేకలు వేస్తూ అక్కడికి వచ్చి, తండ్రిని తోసివేసి, తల్లిని పూలకుండితో తలపై బలంగా కొట్టాడు. అనంతరం ఆమె మెడలో ఉన్న బంగారు తాడును ఇవ్వలేదంటే ఇద్దరినీ చంపేస్తానని బెదిరించాడు. తిరిగి పూలకుండితో ఆమె తలపై మళ్లీ కొట్టి, మెడపై కాలితో తొక్కి, బంగారు తాడును తీసుకొని అక్కడి నుండి పారిపోయాడు. తలకి తీవ్రమైన గాయాలు తగలడంతో మంగ అక్కడికక్కడే మరణించింది. ఈ సంఘటనపై హతురాలి భర్త జోగి నాయుడు ఫిర్యాదు మేరకు నాతవరం పోలీసులు కేసు నమోదు చేసి, నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్ రేవతమ్మ దర్యాప్తు ప్రారంభించారు. శనివారం ఉదయం సుమారు




10.30 గంటలకు నాతవరం మండలం గన్నవరం మెట్ట వద్ద నిందితుడు సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో, నర్సీపట్నం రూరల్ సి.ఐ. రేవతమ్మ ఆధ్వర్యంలో నాతవరం పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 21 గ్రాముల బంగారు తాడు (విలువ సుమారు రూ.2,10,000) స్వాధీనం చేసుకుని, నిందితుడిని అరెస్టు చేశారు. కన్నతల్లినే కాలయముడై హత్య చేసిన నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చూస్తామని డిఎస్పీ తెలిపారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ మరియు నాతవరం పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా. డి.ఎస్.పి. పి. శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ, రూరల్ ఎస్సై పి రాజారావు, గొలుగొండ ఎస్సై పి రామారావు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఆధారిత పరిశ్రమలతోనే ఉద్దాన ప్రాంత అభివృద్ధి...

**- ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ**
**- ఉద్దానం ప్రాంత అభివృద్ధి,అవకాశాలు - అవరోధాలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం.**



**పలాస, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** వ్యవసాయ ఆధారిత పరిశ్రమలతోనే ఉద్దాన ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజాశర్మ అన్నారు. కాశీబుగ్గలో గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో శనివారం ఉద్దానం ప్రాంత అభివృద్ధి అవకాశాలు అవరోధాలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడికి గిట్టుబాటు ధర కల్పించి 80 కేజీల బస్తా 16 వేల రూపాయల కు రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ఉద్దాన ప్రాంతంలో జీడి బోర్డుతో పాటు జీడి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. కొబ్బరి బోర్డుతో పాటు జీడి,కొబ్బరి నార సహకార పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఉద్దాన ప్రాంతంలో రైతులు ఉద్యాన పంటల పై జీవనం సాగిస్తున్నారని,మరింత ఎక్కువగా సాగు చేసేందుకు అనుగుణంగా ఉచితంగా మొక్కలు,ఎరువులు, పురుగుల మందులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఏడాది పంటలకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఉద్దాన ప్రాంతంలో అత్యధికంగా వర్షపాతం నమోదవుతుందని,దాన్ని వినియోగించుకొని పంటలు పండించుకునేందుకు ప్రభుత్వం అవకాశాలు కల్పించాలన్నారు. ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధితో యువకుల నుంచి వృద్ధుల వరకు ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని, కిడ్నీ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పలాస కిడ్నీ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధిపై పూర్తిస్థాయిలో పరిశోధనలు జరగడం లేదన్నారు. ప్రభుత్వం చొరవ చూపి పరిశోధన జరిగాలా చర్యలు చేపట్టాలన్నారు. పలాస మండలం రేగులపాడు వద్ద నిర్మాణం చేపడుతున్న ఆఫ్షోర్ రిజర్వాయర్ కు శంకుస్థాపన చేసి ఏళు ళ్ల గడుస్తున్నా కూడా నేటికీ పూర్తి కావడం లేదన్నారు. త్వరితగతిన ఆఫ్షోర్ రిజర్వాయర్ పూర్తిచేసి పలాస, వజ్రపుకొత్తూరు, మెలియాపుట్టి మండలాలకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. వంశధార ప్రాజెక్టు ఆధునికరణ చేపట్టి శివారు భూములకు నిరంతరం సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ విద్య బలోపేతం చేయాలన్నారు. మత్స్యకారులకు ఉపాధితో పాటు రక్షణ కల్పించాలని కోరారు. ఉద్దాన ప్రాంతంలో నైపుణ్యాభివృద్ధి, సైనిక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్దాన ప్రాంతంలో కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో కొత్తకోట అప్పారావు,పాలవలస ధర్మారావు,డాక్టర్ ఖగేశ్వర రావు,తెప్పల అజయ్,కె.హేమా రావు చౌదరి,కూన వెంకట రావు,గోపాలకృష్ణ, బద్రి కుర్మా రావు,పోతనపల్లి.గీతమ్మ,దేవేంద్ర వర్మ,వినోద్ కుమార్,జానకి రామయ్య, కొమర వాసు,బాబురావు,ధర్మారావు,గణేష్, మన్మథరావు,దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలు ఏవి?

**-చంద్రబాబు పాలనలో మహిళలకు భద్రత లేదు, సాధికారత లేదు ...**
**-టీడీపీ కూటమి ప్రభుత్వం మహిళలను మోసం చేసింది...**




**ఎల్ ఎన్ పేట/హిరమండలం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను టీడీపీ కూటమి ప్రభుత్వం విస్మరించిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సాధికారత పూర్తిగా కరువైందని, మహిళలపై దారుణాలు, అఘాయిత్యాలు పెరుగుతున్నాయన్నారు. "టీడీపీ కూటమి ఎన్నికల మ్యానిఫెస్టోలో 'ఆడబిడ్డ నిధి' పథకం కింద 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ. 1500 ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ, అధికారంలోకి వచ్చి కాలం గడుస్తున్న ఆ హామీ ఊసే లేదని ఈ కూటమి ప్రభుత్వం మహిళలను మోసం చేయడమే" పని అని మండిపడ్డారు. అలాగే టీడీపీ ప్రభుత్వం మహిళా వ్యతిరేక ప్రభుత్వమని, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పలు సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తోందని అన్నారు. రాష్ట్రంలో మహిళల రక్షణ కరువైందని, శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి పాలనలో మహిళల సంక్షేమం, సాధికారత కోసం ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని, వారి సాధికారతను పూర్తిగా విస్మరించి, చంద్రబాబు నాయుడు కేవలం తన రాజకీయ స్వలాభం కోసమే పాటుపడుతున్నారని అన్నారు. "జగనన్న మహిళలను ఇంటి యజమానురాలుగా మార్చేందుకు కృషి చేశారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత వంటి పథకాల ద్వారా ఆర్థికంగా వారిని బలోపేతం చేశారు. అమ్మఒడి పథకంతో పేద తల్లుల ఆశీస్సులు అందుకున్నారని అదేవిధంగా, దిశ చట్టం తీసుకొచ్చి మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. గ్రామ సచివాలయాల వ్యవస్థలో మహిళా పోలీసులను నియమించి, గ్రామీణ స్థాయిలో వారికి రక్షణ కల్పించడం జరిగింది అన్నారు. "కానీ, చంద్రబాబు నాయుడు పాలనలో మహిళలకు రక్షణ కరువైంది. వారు రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే మహిళలను ఉపయోగించుకుంటున్నారు తప్ప, వారి భద్రతకు, సాధికారతకు ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు.

# పలాస ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి



**పలాస, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని దివంగత మాజీ ఎంపి డాక్టర్ కణితి విశ్వనాథం కుమారుడు కణితి రాజేంద్ర,కుమార్తె శారద వెల్లడించారు. శనివారం హైస్కూల్ ను కణితి కుమారుడు, కుమార్తెలు సందర్శించి పాఠశాలలో ఏర్పాటు చేసిన కణితి విశ్వనాథం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే పాఠశాల మధ్య ఖాళీగా ఉన్న స్థలంలో పది లక్షల రూపాయలు వెచ్చించి ఆడిటోరియంలో వేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా పాఠశాలలో స్టేజ్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దివంగత మాజీ ఎంపి కణితి విశ్వనాథం పలాస జూనియర్ కళాశాలకు 3.60 ఎకరాలు భూమిని ఇవ్వడం జరిగిందని,దానిలో ఐదు కోట్ల రూపాయలతో స్టేడియం నిర్మించుటకు స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందని,నెలరోజులలో పనులు ప్రారంభం కానున్నాయన్నారు. అంతే కాకుండా పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు కంటి, క్యాన్సర్ ఆసుపత్రి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే శిరీషకు కోరడం జరిగిందని ఆమె ప్రభుత్వానికి తెలియజేశారని,ప్రభుత్వం స్థలం మంజూరు చేసిన వెంటనే ఆసుపత్రి నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలవలస. వైకుంఠరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో వర్షం..

**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** మండలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంతోపాటు కించుమండ, అరకు, గుంటసీమ ప్రాంతాల్లో కురిసింది. ఉదయం నుంచి ఐదు గంటల వరకు ఎండ కాసి సాయంత్రం వర్షం కురిసింది. ఈ వర్షంతో వ్యవసాయ పంటలు సాగు చేసి ఉన్న గిరి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# యోగ విద్యకు ప్రాణం పోసిన రామారావు..

**- ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** సిక్కోలు జిల్లాలో యోగ విద్యకు ప్రాణంతీసిన గొప్ప వ్యక్తి యోగా రామారావు మాస్టార్ అని ఎమ్మెల్యే గొండు శంకర్ కొనియాడారు. నగరంలోని బలగ కాలభైరవ దేవాలయంలో శనివారం జరిగిన రామారావు మాస్టర్ అభినందన సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో యోగాను ప్రారంభించి దేశంలోని ఇతర రాష్ట్రాలు, పలు దేశాల్లో శిష్యగణం ఉన్న గొప్ప వ్యక్తి రామారావు అని ప్రశంసించారు. కాలభైరవ ఆలయ పీఠాధిపతి గణేష్‌స్వామి కార్యక్రమానికి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగావళి నదీతీరంలో ఆలయ నిర్మాణం, అభివృద్ధికి చేసిన కృషిని వివరించారు. ప్రీ గురుకుల్ అధినేత వాణిసుకన్య మాట్లాడుతూ మహిళలకు ఉచిత విద్య, ఉపాధి ఆధారిత శిక్షణ ఇస్తున్న తాము రామారావు మాస్టార్ ద్వారా యోగాలో ఎన్నో మెళకువలు నేర్చుకున్నామన్నారు. ప్రముఖ రచయిత సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆరోగ్యం, ఆధ్యాత్మికతం సమపాలలో అందించగలిగే యోగా గురువు రామారావు అన్నారు. విశ్రాంత న్యాయమూర్తులు పప్పల జగన్నాథం, సింగయ్య, వాకర్స్ ఇంటర్నేషనల్%-%102 గవర్నర్ కొంక్యాన మురళీధర్, ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్, రెడ్‌క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహన్‌రావు యోగా గురువు రామారావుమాస్టార్ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా, మధ్యప్రదేశ్, చత్తీస్ఘడ్‌తో పాటు వివిధ ఆధ్యాత్మిక కేంద్రాల నుంచి వచ్చిన యోగా గురువులు, యోగాభ్యాసకులు భద్రాచలం ప్రసాద్, యోగ సాధకులు రమణమూర్తి, పుల్లారెడ్డి, సతీష్, వడ్లమాని ఉష, పద్మిని, అనంత లక్ష్మీ, చంద్రకళ, పద్మావతి, శారద, నరసమాంబ, రెడ్డిప్పరెడ్డి, విద్యావేత్తలు డాక్టర్ నిక్కు అప్పన్న, కూన రంగనాథం, పతంజలి యోగా రాష్ట్ర ఇన్‌చార్జి దుంపల చిన్నబాబు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వాసంతి, యోగా గురువులు పాండ్రంకి మురళీకృష్ణ, తంగి స్వాతి, గొండ్యాల అర్చన, నాగలక్ష్మి, టిడిపి నేతలు రెడ్డి గిరిజాశంకర్, కె.వి.ఎస్.నాయుడు, యోగా రామారావు కుమారుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ మల్ల జయలక్ష్మి జనసేన వీడి వైసీపీలో చేరిక

## - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన.. ధర్మ ప్రసాద్, యు వి రామమూర్తి రాజు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ఎంపీపీ మళ్ల జయలక్ష్మి మళ్లీ సొంత పార్టీ అయినా వైసీపీలో శనివారం నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మరియు మాజీ శాసనసభ్యులు యు. వి. రమణ మూర్తి రాజు, అరకు పార్లమెంట్ పరిశీలకులు మరియు రాష్ట్ర వైఎస్‌ఆర్సిపి కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ సమక్షంలో మండల ఎంపీపీ మళ్ళ జయలక్ష్మి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి జాయిన్ అయ్యారు . గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీ అయిన మళ్ళ జయలక్ష్మి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నాయకుల మాటలకు లొంగి నువ్వు జనసేన పార్టీలోకి రావడం ద్వారా మీ ప్రాంతాన్ని , మీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని నమ్మించి స్థానిక ఎమ్మెల్యే జనసేన కండువా వేసి పార్టీలోకి తీసుకున్నప్పటికీ కూడా ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా ఎంపీపీగా తను చేయదలచినటువంటి అభివృద్ధి పథకాలు ఏమీ కూడా ముందుకు వెళ్ళకపోవడంతో పాటు పార్టీలోకి జాయిన్ నుంచి నేటి వరకు కూడా ఏ ఒక్క నిధులు కూడా మంజూరు చేయకపోవడం వలన ఆ పార్టీలో గౌరవ మర్యాదలు లేకపోవడం వల్ల మరళా తిరిగి ఈ రోజున మునగపాక మండలానికి చెందినటువంటి పలువురు ఎంపీటీసీలు ,పార్టీ నాయకుల సమక్షంలో తిరిగి తన మాతృ పార్టీ అయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకొని పార్టీలోకి జాయిన్ అయ్యానని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట సోమ సత్యనారాయణ, అచ్చుతాపురం ఎంపీపీ కోన సంధ్య బుజ్జి , కో జడ్పిటిసి కుమార్ జడ్పిటిసి లాలం రాము ,మునగపాక మండలం పార్టీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, ఎంపీటీసీలు కాండ్రేగుల కిరణ్ కుమార్ , శరగడం జగన్నాధ రావు , బోడకుర్తి గణేష్ , బొడ్డేడ బుజ్జి , హరిపాలెం సర్పంచ్ మారిశెట్టి సూర్యనారాయణ, నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లీజు దారులు షాపు ఇతరులకు అద్దెకివ్వడం నిబంధనలకు విరుద్ధం

### ఎండిఓ ఎన్. సీతారామస్వామి



**రావికమతం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అధీనంలో కొత్తకోటలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లో షాపులను లీజు దారులు మాత్రమే ఉపయోగించుకోవాలని ఎండిఓ ఎన్. సీతారామస్వామి శనివారం తెలిపారు. కొత్తకోటలో తమ అధీనంలో 16 షాపులకు గాను 8 షాపులు అద్దెకు తీసుకున్నవారు ఇతరులకు అద్దెకిచ్చినట్లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో కొత్తకోట ఎంపీటీసీ దేవ ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి చే విచారణ చేయంచగా వాస్తవమైనని తెలిసిందన్నారు. ఈ మేరకు సంబంధిత 8 షాపుల లీజు దారులకు నోటీసులు జారీ చేశామన్నారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం లీజ్ దారులు ఇతరులు అద్దెకు ఇవ్వడం నేరం అయినందున తక్షణం అద్దె బకాయిలు చెల్లించి షాపులు ఖాళీ చేయాలని పంచాయతీ కార్యదర్శి ద్వారా నోటీసు ఇచ్చామని ఎండిఓ సీతారామస్వామి తెలిపారు.

## ప్రగడ నాగేశ్వరరావును కలిసిన దేశం శెట్టి వెంకటరమణ



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** దుప్పుతురు పిఏసిఎస్ చైర్మన్ గా ఎన్నికైన దేశం శెట్టి వెంకటరమణ మరియు నెంబర్ గా ఎన్నికైన రెడ్డి రాజు లు రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు ఇరువురిని అభినందిస్తూ, దుప్పుతురు సహకార సంఘాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా రైతులకు మేలు చేసే కార్యక్రమాల్ని రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీల తులసీరామ్, కాండ్రేగుల అప్పారావు, శెట్టి కాసుబాబు, నియోజవర్గ ఐటీడీపీ ఇన్చార్జ్ పతివాడ చిన్నయ్య నాయుడు, యూనిట్ ఇంచార్జ్ గొంపా నరసింహనాయుడు, కాండ్రేగుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకులు ఆగడాలు అరికట్టాలి

### దేశం శెట్టి శంకర్రావు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** దుప్పితూరులో మాజీ సర్పంచ్ కుమారుడు టిడిపి నాయకుడు ప్రగడ జూనియర్ నాగేశ్వర్రావు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని సర్పంచ్ దేశంశెట్టి శంకర్రావు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక విలేకర్లతో దుప్పితూరు సర్పంచ్ దేశంశశెట్టి శంకర్రావు, మాట్లాడారు. 2017లో రోడ్డు నిర్మించినప్పుడు పోరంబోకు గెడ్డ కానిది, ఈ రోజు రోడ్డు పుణర్నిమానం చేస్తున్నప్పుడు పోరంబోకు ఎలా అయిందని ప్రశ్నించారు. ఈ విషయమై స్థానిక తహశీల్దార్, కలిసి వివరించి ఫిర్యాదు చేసారు. ఉన్నతాధికారులు పూర్తి విచారణ చేపట్టి రహదారి నిర్మాణానికి సహకరించాలన్నారు.

## ఉత్తమ వైద్యాధికారికి సత్కారం

### – ఘనంగా సత్కరించిన జడ్పిటిసిల పోరం అధ్యక్షుడు దొండా రాంబాబు



**బుచ్చయ్యపేట, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** మండలంలో తురకలపూడి పీహెచ్సీ వైద్యాధికారి సంధ్యా రాణికి ఘన సత్కారం లభించింది. ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ వైద్యాధికారిణిగా సంధ్యారాణి అవార్డు స్వీకరించారు. ఈ నేపథ్యంలో శనివారం పీహెచ్సీలో ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పిటిసిల పోరం అధ్యక్షుడు దొండా రాంబాబు, స్థానిక సర్పంచ్ గోవింద, ఉపసర్పంచ్ అప్పలనాయుడు, తదితరులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుందన్నారు. వైద్యాధికారిగా సంధ్యారాణి అందిస్తున్న సేవలను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. మాజీ సర్పంచ్ కోరుకొండ అప్పలనాయుడు, వులింగల రాజారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డులు పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల



**పరవాడ, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు. శనివారం పరవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో పలువురికి స్మార్ట్ కార్డులు ఎమ్మెల్యే పంచకర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, మండల ప్రజా పరిషత్ అధికారి రమేష్ నాయుడు , మాజీ ఎంపీపీ లు పైల జగన్నాథరావు,మాసరపు అప్పలనాయుడు , సీనియర్ టిడిపి నాయకులు పైల సన్యాసిరావు మాస్టర్ ,మండల పార్టీ అధ్యక్షులు బొడ్డపు శ్రీనివాసరావు , వియ్యపు చిన్న , కన్నూరు వెంకటరమణ, అయ్య బాబు ,మండల ఉపాధ్యక్షులు వెన్నెల నరసింహారావు , వర్రీ పరదేశి నాయుడు ,రూరల్ జిల్లా కార్యవర్గ సభ్యులు బుగుడు రామ గోవింద్ ,పైల చిన అక్కునాయుడు, పైల రామచంద్రరావు, బిజెపి నాయకులు కుంద్రపు సోమనాయుడు, కూటమి నాయకులు బొద్దపు అయ్యబాబు, తేలు చలపతిరావు, బండారు రాజు,పరవాడ మండలం ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కల కళ కోసం కాదని ప్రజల కోసమని నమ్మిన వ్యక్తి ఆరుద్ర

## - రచయిత విమర్శకులు మేడిపల్లి రవికుమార్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** కల కళ కోసం కాదని ప్రజల కోసమని నమ్మిన వ్యక్తి ప్రజాకవి ఆరుద్ర అని రచయిత విమర్శకులు మేడిపల్లి రవికుమార్ అన్నారు. శనివారం ఉదయం నగరంలోని పౌర గ్రంథాలయంలో సాహిత్య అకాడమీ, రైటర్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన ఆరుద్ర శతజయంతి (భాగవతుల సదాశివ శంకర శాస్త్రి) సదస్సు ప్రారంభమైంది. సదస్సులో ఆయన కీలక ఉపన్యాసం చేస్తూ పుట్టినరోజు పండుగే అందరికీ, పుట్టింది ఎందుకో తెలిసేది కొందరికే అని డాక్టర్ సి.నారాయణరెడ్డి రాశారని, అది అక్షరాల ఆరుద్రకి వర్తిస్తుందన్నారు. కవిత కోసం పుట్టానని, సామాజిక క్రాంతి కోసం కలం పట్టానని ఆరుద్ర అన్నారని, అలా తనకు తానుగా ఆరుద్ర ప్రశ్నించుకున్నారన్నారు. ఆరుద్ర విశాఖలో పుట్టారని, ఇక్కడ వారే ఆరుద్ర కోసం చెప్పాలని చమత్కరించారు. ఆరుద్ర అన్నింట ఉంటారని, వేమన లాగా సామాజిక గాలిలా చొరబడ్డారన్నారు. సమాజానికి చరిత్ర, పురోగతి ఉంటుందని శ్రీశ్రీ చెప్పారని, అది ఆరుద్ర పాటించారన్నారు. ఆరుద్ర ఇంటి పేరు, కులం పేరు వదులుకొని తనను తాను నిరూపించుకున్నారని కొనియాడారు. ఆరుద్ర జమీందారీ కుటుంబం నుండి వచ్చారని, ఏవీఎన్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నప్పుడు స్కూల్ మ్యాగజైన్ కోసం తల్లిదండ్రుల కోసం రాసిన కవిత్వం ఆలోచింపచేసిందన్నారు. ఆ కవిత్వంలో తమ్ముడు కడుపు నొప్పి అంటే, అది ఆకలి నొప్పి అని అన్నయ్య చేత చెప్పించడాన్ని చూడవచ్చని, అప్పటికి ఆయనకి మార్క్సిజం తెలియకపోయినా, సామాజికంగా స్పందించారని తెలిపారు. ఇంట్లో మేనమామ వరసైన మహాకవి శ్రీశ్రీ, కుటుంబం ప్రభావం ఆరుద్రపై ఉందని చెప్పారు. ఆంగ్ల సాహిత్యాన్ని ఏ విధంగా ఇక్కడ సమాజానికి అర్థం చేసుకోవాలని ఆరుద్ర అధ్యయనం చేశారని తెలిపారు. ప్రతి రచయితకు దశలు ఉంటాయని, శ్రీ శ్రీ తరహాలో అభ్యుదయ కవిగా ఆరుద్ర పరిణితి చెందారన్నారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రభావం నుండి శ్రీశ్రీ బయటపడ్డానికి చాలా ఏళ్ళు పట్టిందని, కాని ఆరుద్ర అటువంటి ప్రభావం లేకుండా సామాజికంగా మార్క్సిజానికి లోనయ్యారని వివరించారు. రచనల్లో ఆరుద్ర అనేక ప్రయోగాలు చేశారన్నారు. సైన్స్ అభివృద్ధి చెందుతుందని, సమాజానికి అన్వయించాలని భావించి, ఆరుద్ర చెప్పే వారని తెలిపారు. వర్గ సమాజంలో లోహం ప్రవేశించక మూడు వర్గాలు శ్రామిక వర్గం, మధ్యతరగతి వర్గం, ఉన్నత వర్గం వచ్చాయని, అయితే శ్రామిక వర్గం వైపు ఆరుద్ర నిలబడ్డారని చెప్పారు. తొలి రోజుల నుండి సైంటిఫిక్ దృక్పథం ఆరుద్ర అలవర్చుకున్నారన్నారు. రచనలలో పదాలు వినియోగించడంలో ఆరుద్ర జాగ్రత్తలు తీసుకునే వారన్నారు. తనకు తానుగా మహిళగా భావించుకుని మహిళల అణిచివేతపై రచనలు చేశారని తెలిపారు. దేవదాసీలను పుణ్య స్త్రీలుగా భావించి స్వయంగా వారిని కలిసి ఆరుద్ర గౌరవించారని నాటి సంగతులను గుర్తు చేశారు. అలాగే కళాకారులను అతిథులుగా ఆరుద్ర భావించే వారన్నారు. తన భావాలపై తప్పుగా రాస్తే, దానికి సరైన వివరణ ఇవ్వకపోతే ఆరుద్ర నిద్రపోయేవారు కాదని తెలిపారు. సమాజం పట్ల నిబద్ధత గల వ్యక్తి ఆరుద్ర అని కొనియాడారు. యు ఎస్ ఎస్ ఆర్ లో సోషలిజం పతనమైన, చివరి రోజుల వరకు కూడా మార్క్సిజాన్ని వదిలిపెట్టలేదన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన మార్క్సిజానికి ఎటువంటి ప్రమాదం లేదని ఆరుద్ర స్పష్టం చేశారని తెలిపారు. సాహిత్య అకాడమీ కన్వీనర్ సీ మృణాళిని స్వాగతం ఉపన్యాసం చేస్తూ ప్రస్తుత నేపథ్యంలో ఆరుద్ర లాంటి కవుల శత జయంతి కార్యక్రమములు చేపట్టడం ద్వారా నేటి తరానికి తెలియజేసే అవకాశం ఉంటుందన్నారు. తాను రాసిన కథలు, కవిత్వాలు, రచనలకు తానే పోటీగా భావించే వారన్నారు. మహాకవి శ్రీశ్రీ తన గురువు ఆరుద్ర అని చెప్పుకునే వారని గుర్తు చేశారు. ప్రతివారం ఆరుద్ర, సతీమణి రామలక్ష్మి మా ఇంటికి తాత గారిని కలవడానికి వచ్చే వారని సాయంత్రం 7:30, 8 గంటల వరకు చర్చలు జరిపే వారని గుర్తు చేసుకున్నారు. చిన్ననాడు ఆ విధంగా వారిని చూసే అదృష్టం లభించిందని తెలిపారు. కథలు నాటకాలు పాటలు చదరంగం తదితర రంగాల్లో ఆరుద్ర ప్రావీణ్యం సంపాదించారని తెలిపారు. ఆరుద్రను స్మరిస్తూ మంచి కార్యక్రమాన్ని రైటర్స్ అకాడమీతో కలిసి ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. యువతకు సామాజిక అవగాహన అవసరం-రైటర్స్ అకాడమీ అధ్యక్షులు రమణమూర్తి సదస్సుకు అధ్యక్షత వహించిన రైటర్స్ అకాడమీ అధ్యక్షులు వివి రమణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అందులోని కార్పొరేట్ యుగంలో యువత బయట ప్రపంచం ఎలా ఉంది, ఎలా స్పందించాలి అనే సామాజిక అవగాహన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో యువతకు సామాజిక అవగాహన అవసరమని స్పష్టం చేశారు. కనీసం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు రచనలు, నాటకాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. దేశ విదేశాల్లో నాటక రంగాలపై అనేక ప్రయోగాలు జరుగుతున్నాయని, అదే మన దేశంలో లేకపోవడం బాధాకరంగా ఉందన్నారు. భావితరాలకు ఆరుద్ర రచనలు, కవితలు, పాటలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరుద్రకు ప్రాంతీయ భేదాలు లేవని, అందరికోసం ఆయన రచనలు చేశారని తెలిపారు. ఆరుద్ర కోసం, అతని రచనల కోసం మాట్లాడుకోవాలంటే రోజంతా సరిపోదని కొనియాడారు. కర్ణాటకలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆ ప్రోత్సాహం ఉంటుందని, ఇక్కడ కూడా అలా ఉండాలని రైటర్స్ అకాడమీ కోరుకుంటుందన్నారు. మేడా మస్తాన్ రెడ్డి వ్యాఖ్యాతగా వ్యవహరించిన సదస్సులో రచయితలు, కవులు, సాహిత్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# డైట్ కళాశాలలో కళా ఉత్సవ్ వేడుకలు




గార, సెప్టెంబర్ 13, **మేజర్ న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ప్రభుత్వ విద్యా శిక్షణ సంస్థ డైట్ వమరవల్లి నందు గౌరీ శంకర్ ప్రధానాచార్యుల ఆధ్వర్యంలో కళా ఉత్సవ్ వేడుకలు యొక్క చివరి రోజు ఉ త్సా హ పూ రి తం గా ప్రారంభమైనవి, అనేక పాఠశాలలు లో చదువుతున్న విద్యార్థులందరూ ఈ వేడుకలలో పాలుపంచుకొని పలు కార్యక్రమా లలో పోటీ చేసి వారి వారి సత్తాను చాటారు. దీని యందు ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ స్థాయి వరకు ఉన్న విద్యార్థులందరూ పోటీ చేసి జయప్రదంగా కార్యక్రమాన్ని అమలు చేయుటకు కృషి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం చివరిలో డైట్ కళాశాలకు చెందిన సీనియర్ ఉపన్యాసకులు సనపల మురళీగారు యమ ధర్మరాజు యొక్క ఏకపాత్రాభినయాన్ని ప్రదర్శించి వచ్చిన కళాకారులను మరియు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులను అలరించారు. వమరవల్లి డైట్ కళాశాల ప్రధానాచార్యులు మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు. ఈ కళా ఉత్సవ్ వేడుకల ద్వారా విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత, కృషి అద్భుతంగా ప్రతిఫలించాయి. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి పాల్గొన్న విద్యార్థులు ఒకే వేదికపై తమ కళను ప్రదర్శించడం గర్వకారణమని నిర్వాహకులు పేర్కొన్నారు. చివరగా, ఈ వేడుకలను విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది అందరికీ డైట్ వమరవల్లి తరపున ధన్యవాదాలు తెలుపబడినవి. ఈ విధంగా కళా ఉత్సవ్ వేడుకలు స్ఫూర్తిదాయకంగా, ఉత్సాహభరితంగా ముగిసినవి.

# సిపిఇ జూనియర్ కళాశాలలో మార్కెట్ క్షేత్ర



**విశాఖపట్నం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** నగరంలోని రామ్ నగర్ లో గల సెంటర్ ఫర్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ (సిపిఇ) జూనియర్ కళాశాలలో శనివారం మార్కెట్ క్షేత్ర పేరుతో ప్రదర్శనను నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాపారంరంగం పట్ల అవగాహన, ప్రోత్సాహాన్ని అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసింది. కళాశాలలో 800 మంది కి పైగా చదువుతున్న వారిలో 450 మంది విద్యార్థినీ, విద్యార్థులు పలు గ్రూపులుగా ఏర్పడి 55 స్టాల్స్ ను ఈ ప్రదర్శన లో ఏర్పాటు చేశారు. గేమ్స్, బుక్ స్టోర్స్,,ఫుడ్ స్టాల్స్ జనరల్ స్టోర్స్ తదితర స్టాల్స్ ను ఇ క్కడ ఏర్పాటు చేసి ప్రదర్శనకు పెట్టారు. విద్యార్థినీ, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, యాజమాన్యం,సిబ్బంది ఈ కార్యక్రమంలో సందర్శకులుగా పాల్గొని వస్తువులను కొనుగోలు చేశారు. హర్రర్ హౌస్ పేరుతో ఏర్పాటు చేసిన గేమ్ షో సందర్శకులను ఎంతగానో కట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల కోఫౌడర్స్ అండ్ డైరెక్టర్స్ మంగిపూడి రామచంద్రం, సుధీర్ ,సీతవో బి. ఆదినారాయణ, ప్రిన్సిపల్ బి.శ్యామల, సీఏ,సీఎంఏ అకాడమీ ప్రిన్సిపల్ పి.ఎన్. వి.ప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్స్ వి.నవ్య, శ్రీధర్ తదితరులు ప్రదర్శనను సందర్శించి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. కామర్స్ విద్యకు ఎంతో ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో సిపిఇ కళాశాల కామర్స్ కోర్సులతోపాటు సి ఏ, సిఎంఏ కోర్సుల్లో అత్యుత్తమ శిక్షణను అందిస్తున్నారు.

# 5,500 మంది వసతి గృహాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లాలో నివాసముంటున్న వసతిగృహ విద్యార్థులందరికి సంపూర్ణ ఆరోగ్య రక్షణకు, ఆరోగ్యవంతమైన భావి భారత పౌరులుగా తయారు కావడానికి జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ అవసరమైన చర్యలు తీసుకున్నారు. వసతి గృహాలలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులపై దృష్టి పెట్టి రాణించగలరని సంక్షేమ , వైద్య అధికారులకు సూచించి అవసరమైన చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. తదనుగుణంగా విశాఖ జిల్లాలో గల అన్ని సంక్షేమ వసతి గృహాలలో నివాసం ఉంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర కులాల కి చెందిన సుమారు 5,500 మంది విద్యార్థులకు ప్రతీ నెల లో ఒకసారి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లాలోని అందరూ పీహెచ్ సి, యూపీహెచ్ సి వైద్యాధికారులకు డిఎంహెచ్ఓ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా తేదీ 13 సెప్టెంబర్ రెండవ శనివార నాడు జిల్లాలో గల 28 బీసీ, 23 సాంఘిక సంక్షేమ వసతి గృహాలలోని సుమారు 5,500 మంది 3వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు చదువుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేయడమైనది. కళాశాల వసతి గృహాలలోని యువతులకు మహిళా వైద్యాధికారులు తగు ఆరోగ్య సూత్రాలు సూచించారు. దినితో పాటు అందరు వసతిగృహ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల సుభ్రతా, పోషకాహారంతీసుకోవడం , పరిశుభ్రమైన త్రాగునీరు తీసుకోవడం, కలుషితమైన బయట తినుబండారాలు తీసుకోరాదని తెలియజేయడమైనది.

# పశువైద్యశాల ఉన్నా లేనట్లే

### కార్పొరేటర్ రౌత్ శ్రీనివాస్



**పరవాడ, సెప్టెంబర్ 13 , మేజర్‌న్యూస్:** జివీఎంసీ పరిధిలో గల లంకెలపాలెంలో పశు వైద్యశాల ఉన్న లేనట్లే అని ప్రజలకు ఉపయోగపడని పశు వైద్యశాల ఎందుకు అంటూ 79 వ వార్డు కార్పొరేటర్ రౌత్ శ్రీనివాస్ అన్నారు. కంకిలపాలెం లో స్థానిక రైతు ఉగ్గిన అప్పారావు సంబంధించిన సుమారు లక్ష రూపాయలు విలువచేసే పాడిగేదె సకాలంలో వైద్యం అందక మృతి చెందింది. తెలిసిన వెంటనే స్థానిక కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పరామర్శించారు. ఇది ఎలా జరిగింది అడిగి తెలుసుకున్నారు. ఇది కేవలం వెటర్నరీ డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే జరిగిందని, ఊర్లో పశువుల ఆసుపత్రి ఉన్న సమయానికి అందుబాటులో ఉండకపోవడం మందులు సమయానికి ఇవ్వకపోవడం ఇది పూర్తిగా సిబ్బంది నిర్లక్ష్యం అని ఆయన అన్నారు. దీనిని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. ఉపాధి కోల్పోయిన గేదె రైతుకు స్థానికులు అందరూ సానుభూతి తెలిపారు. సరైన వైద్యం అందకపోవడం వలన చనిపోవడం చాలా బాధాకరమని ఇటుపై ఇటువంటివి జరగకుండా చూస్తానని. కార్పొరేటర్ శ్రీరౌతు శ్రీనివాస్ తెలిపారు.

## తేటకాల నూక రత్నంకు నివాళులు అర్పించిన కర్ణం ధర్మ శ్రీ



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** మండలంలో ఆవురాజ్యం పంచాయతీలో గల వైయస్సార్ పార్టీ గ్రామ అధ్యక్షులు తేటకాల శ్రీనివాసులు తల్లి అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే శనివారం నూకరత్నమ్మకు వైఎస్ఆర్ పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కర్ణ ధామ్ శ్రీ మాజీ ఎమ్మెల్యే అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు మండల ఎంపీపీ కోన సంధ్య బుజ్జి జడ్పిటిసిలు లాలం రాంబాబు నార్మల్ కుమార్ మండల యువజన అధ్యక్షులు కారుకొండ గంగోలి శ్రీను రావి శోభన్ బాబు రవీంద్ర రాజు ఎస్ ఎన్ నాయుడు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హైడ్రో పవర్ ప్రాజెక్టు ఒప్పందాలను రద్దు చేయాలి



**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** ఆదివాసి గిరిజనులకు నష్టం కలిగించే హైడ్రో పవర్ ప్రాజెక్టు ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని వైసిపి మండల అధ్యక్షుడు పి,పరశురాం డిమాండ్ చేశారు శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీలో చేపట్టనున్న హైడ్రో పవర్ ప్రాజెక్టుపై గిరిజన మంత్రి ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందని విమర్శించారు. ఈ ప్రాజెక్టు వల్ల గిరిజనులకు ఒరిగిందేమీ లేదని బడా కార్పొరేట్లకే లబ్ధి చేకూర్చడానికే ప్రభుత్వం ఒప్పందం చేసుకుని ప్రయత్నిస్తుందని విమర్శించారు. తక్షణమే ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నార్త్ జోన్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఫైనల్స్‌కు దూసుకెళ్లిన విశాఖ దివ్యాంగుల క్రికెట్ జట్టు.

**మధురవాడ, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** కాకినాడ రంగ రాయ మెడికల్ కళాశాల క్రికెట్ మైదానంలో నార్త్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మరియు ఆంధ్ర దివ్యాంగుల క్రికెట్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర దివ్యాంగుల క్రికెట్ అసోసియేషన్ 2025 సెప్టెంబర్ 12 నుండి 14 వరకు కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల క్రికెట్ మైదానంలో స్వర్ణ ఆంధ్ర ఇంటర్ డిస్ట్రిక్ట్ నార్త్ జోన్ ఇంక్లూసివ్ క్రికెట్ కప్ - 2025 ఘనముగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్స్టిట్యూట్ అఫ్ బ్యూటీ మరియు హెయిర్ సైన్సస్ - కాకినాడ మేనేజింగ్ డైరెక్టర్ డా. మెట్ట రాధా సరస్వతి విచ్చేసి టాస్ వేసి టోర్నమెంట్ ప్రారంభించారని తూర్పు గోదావరి జిల్లా దివ్యాంగుల క్రికెట్ సంఘ అధ్యక్షులు చిత్తులూరి వీర్రాజు తెలిపారు. ముఖ్య అతిధి మెట్ట రాధా సరస్వతి మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో సకాలంగులతో పోటీపడటం గర్వించతగ్గ విషయమని వీరిని ప్రోత్సాహించడంలో ఎల్లప్పుడూ తాను ముందుంటానని తెలిపారు. మరో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్ర క్రికెట్



అసోసియేషన్ దివ్యాంగుల విభాగ క్రికెట్ కమిటీ చైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్ కార్యదర్శి సాన సతీష్ బాబు మరియు అపెక్స్ సభ్యుల సహకారముతో గ్రామీణ స్థాయిలో దివ్యాంగ క్రికెట్ క్రీడాకారులను అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు రూపొందుతున్నాయని దానిలో భాగం గానే జిల్లా స్థాయి టోర్నమెంట్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయిలో జరిగే టోర్నమెంట్ కు ఎంపిక చేస్తామని తెలిపారు.

## బాబు చేసిన మోసాలకు ప్రజలే బుద్ధి చెప్తారు

### - సమన్వయకర్త మొల్లి అప్పారావు



**ఆరిలోవ, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10వ వార్డు ఎస్ ఐ జి నగర్ లో బాబు చేసిన మోసాలను గడపగడపకు వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు పాల్గొన్నారు. అనంతరం వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు తో కలసి గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ పరిపాలనా మోసాలను మహిళలకు గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే పరిస్థితులను ప్రజలు గమనించి వచ్చే అన్ని ఎన్నికల్లో కూటమికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## అభివృద్ధి పనులకు జడ్పిటిసి దొండా రాంబాబు శంకుస్థాపన



**బుచ్చయ్యపేట, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** మండలంలోని తురకలపూడి గ్రామ పంచాయతీలో రూ.40 లక్షలతో అభివృద్ధి పనులకు శనివారం ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పిటిసిల పోరం అధ్యక్షుడు దొండా రాంబాబు శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షలుతో స్మశానం చుట్టూ కాంపౌండ్ వాల్, రూ.20 లక్షలతో రెల్లి కాలనీ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ బ్యాక్ సైడ్ వరకు సిసి డ్రైన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు అధిక నిధులు వెచ్చిస్తున్నామని జెడ్పిటిసి తెలిపారు. ఇప్పటికే తన జడ్పిటిసి గ్రాంట్ నుండి మండలంలో సుమారు 300 వరకు త్రాగినీటి బోర్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రాధాన్యతా పరంగా అన్ని గ్రామాలకు నిధులు మంజూరు చేయిస్తామన్నారు. సర్పంచ్ వై.గోవింద, ఉపసర్పంచ్ అప్పల నాయుడు, మాజీ సర్పంచ్ కోరుకొండ అప్పలనాయుడు, ఉల్లింగుల రాజారావు, నర్సింగ, అర్జున, వివిధ గ్రామాల సర్పంచులు అమ్ము నాయుడు, ముచ్చకర్ల శ్రీను, గోపిశెట్టి శ్రీను, కోటేశ్వరరావు, జి.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలుగా కోరుకొండ పద్మ నియామకం



**గాజువాక, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గ టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు గా కోరుకొండ పద్మ నియామకమయ్యారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు. గాజువాక నియోజవర్గం తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు గా కోరుకొండ పద్మ ను నియమించారు . ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ తనను మహిళా ఉపాధ్యక్షురాలుగా నియమించిన ఎమ్మెల్యే పల్లా, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గాజువాకలో తెలుగు మహిళ విభాగం పటిష్టతకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకు వెళ్ళేందుకు తన శాయశక్తుల పనిచేస్తానని ఆమె అన్నారు.

## సాఫ్ట్ వేర్ ఉద్యోగాలకు ఐతం విద్యార్థులు ఎంపిక



**టెక్కలి, సెప్టెంబర్ 13, మేజర్‌న్యూస్:** సమీపంలోని ఐతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల జరిగిన ప్రాంగణ నియామకాలలో,హైదరాబాద్‌కు చెందిన ట్రైసోల్ గ్లోబల్ సర్వీస్ సాఫ్ట్‌వేర్ సంస్థకు పదిమంది విద్యార్థులు ఎంపికయ్యారు, వీరు ప్రస్తుతం నాల్గవ సంవత్సరం చదువుతున్న కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డేటా సైన్స్ విభాగాల కు చెందిన వారై ఉన్నట్లు, ఎంపికైన వారికి సంస్థ వార్షిక వేతనం రూ.5 లక్షలు ఆఫర్ చేసినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఐతం కళాశాల విద్యార్థులు ప్రతిభతో సాఫ్ట్‌వేర్ రంగంలో అవకాశాలు పొందడం గర్వకారణంగాభావిస్తూ,భవిష్యత్తులో మిగతా విద్యార్థులుకూడా ఇలాంటి మంచి అవకాశాలు దక్కించు కోగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో డైరెక్టర్ తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాస్ రావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డాక్టర్ ఎం.సంతోష్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.